RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 81 | మంగళవారం , జులై 08 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-



## ప్రతి ఒక్కరూ రెండు
# మొక్కలు నాటాలి

- వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం
- వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చి దిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితో పాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం మిగతా 2లో...



## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో
# తూకం వేయలేం



- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ తెలంగాణ పత్రిక :** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడినిప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించి ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగతా 2లో...

## ఖేల్ ఇండియా పోటీలను
## తెలంగాణలో
# నిర్వహించండి

- క్రీడా వసతులకు నిధులు కేటాయించండి
- కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు సిఎం వినతి



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశ రాజధాని దిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో...

## పేదల సంక్షేమం లక్ష్యంగా
# పథకాలు



- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి

**నిజామాబాద్,తెలంగాణ పత్రిక :** తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు మిగతా 2లో...

## ఆస్పత్రుల ఆధునీకరణకు
# నిర్ణయం

- అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ- హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ మిగతా 2లో...



2 లో

## గ్రూప్-1 పై
# వాదనలు పూర్తి

## పాశమైలారంలో
# కొనసాగుతున్న రెస్క్యూ

- మరో 8మంది ఆచూకీ లేక బంధువుల ఆందోళన
- అవశేషాలను జల్లెడపట్టి డిఎన్ఎ టెస్టుకు పంపిని అధికారులు
- నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన



**సంగారెడ్డి,తెలంగాణ పత్రిక :** పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు దుర్ఘటన జరిగి ఎనిమిది రోజులు దాటినా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృత్యువాత పడ్డారు. ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఐలా భవన్ వద్ద ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో 18 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఉండగా 61 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మొత్తం 14 మంది కార్మికులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికే 70కి పైగా మానవ అవశేషాలను మిగతా 2లో...

## కెసిఆర్ తెలంగాణ
# జాగీరా

- ఎందుకీ అహంకారం అంటే బండి ప్రశ్న
- మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక



**జగిత్యాల,తెలంగాణ పత్రిక :** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. మిగతా 2లో...

## ఢిల్లీ పర్యటనలో బిజీగా
# సిఎం రేవంత్

- కేంద్రమంత్రి మన్సూఖ్‌తో భేటీ
- క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించినట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్నట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా మిగతా 2లో...

## తెలంగాణలో బిఆర్ఎస్‌కు
# దిక్కులేదు



- అందుకే సెంటిమెంట్ రెచ్చగొట్టే యత్నం
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్

2 లో

## అబద్దాలతో సిఎం
# కాలక్షేపం

- ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం
- ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. వివరాలు 2లో

## ఉమ్మడి జిల్లాలకుపార్టీ
# ఇన్‌చార్జీల నియామకం

వివరాలు 2లో

RNI No. APTEL/2008/23088
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

(మొదటి పేజీ తరువాయి)

## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం

మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

**పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..** బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ) హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

## పేదల సంక్షేమం లక్ష్యంగా....

ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ది చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్‌లను తెలుసుకోవచ్చు. తెలంగాణ ఐసెట్ పరీక్షకు మొత్తంగా 71,746 మంది దరఖాస్తు చేయగా.. 64,938మంది హాజరయ్యారు. వీరిలో 58,985మంది (90.83శాతం) అర్హత సాధించినట్లు- అధికారులు వెల్లడించారు. క్వాలిఫై అయిన వారిలో 30,989 మంది అమ్మాయిలు ఉండగా.. 27,998 మంది అబ్బాయిలు ఉన్నారు.

## గ్రూప్-1 పై వాదనలు పూర్తి

**హైదరాబాద్,జూలై7:** తెలంగాణ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. సుదీర్ఘ వాదనల అనంతరం న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మెయిన్స్ పత్రాలు పునఃమూల్యాంకనం చేయాలని పిటిషనర్లు కోరారు. లేదంటే మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు గతంలో గ్రూప్-1 నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరరావు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపి-కై-న కొందరు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు.

## కెసిఆర్ తెలంగాణ జాగీరా



వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

## ఖేల్ ఇండియా పోటీలను

(మొదటి పేజీ తరువాయి)

ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సిం థటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడి యం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూ బ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ-లో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఈవెంట్లు- తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఇకపోతే మంగళవారం కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలోనే ఉండనున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ- కానున్నారు. రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు. అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలపై చర్చించనున్నారు.

## ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

కొనుగోలుకు సంబం ధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజన రసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమ వారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికా రులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు-గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలుతీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.



ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ- స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు- చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పాశమైలారంలో కొనసాగుతున్న

(మొదటి పేజీ తరువాయి)

డీఎన్ఏ రిపోర్టు కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. కాగా.. సిగాచి పరిశ్రమను సందర్శించిన హైలెవల్ కమిటీ- ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది. ఈ కమిటీ సభ్యులు గత శుక్రవారం ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయం, కార్మికులు ఎంత మంది ఉన్నారు, పేలుడు జరగడానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై కంపెనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరకు సేఫ్టీ రూల్స్ పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు- ప్రాథమికంగా నిర్ధారించిన కమిటీ సభ్యులు ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేసింది.పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఆచూకీ లభించని కార్మికులు ఏమయ్యారో తెలియని పరిస్థితి. రెస్క్యూ బృందాలు కర్మాగారంలో భవనాల శిథిలాల తొలగింపు వేగవంతం చేసినా ఫలితం దక్కడం లేదు. దీంతో తమ వారి కోసం కార్మికుల కుటుంబసభ్యుల రోదనలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రమాదం జరిగి 8 రోజులవుతున్నా.. రాహుల్, రవి, వెంకటేశ్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ఐలా సెంటర్ వద్ద తమ వారి కోసం కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. చివరి చూపైనా దక్కుతుందేమోనని ఆశతో వారు రోజు ఇక్కడికి వస్తున్నారు. గల్లంతైన ఎనిమిది మంది విషయంలో డీఎన్ఏ రిపోర్టులు కీలకంగా మారనున్నాయి. 70కి పైగా నమూనాలను డీఎన్ఏ రిపోర్టుల కోసం అధికారులు పంపారు. మరోవైపు మంగళవారం పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని ఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎన్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

### ఉమ్మడి జిల్లాలకుపార్టీ

## ఇన్‌చార్జీల నియామకం

### పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,జూలై7:** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్,పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు- సమాచారం.

## తెలంగాణలో బిఆర్ఎస్‌కు దిక్కులేదు

### కెటిఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్,జూలై7:** తెలంగాణలో ఇక పుట్టగతులు లేవని గ్రహించిన బిఆర్ఎస్ మరోమారు సెంటిమెట్ అస్త్రంతో ప్రజలను రెచ్చగొట్టే పనిలో పడిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ విలవిల్లాడుతోందని అన్నారు. దీంతో దిక్కుతోచక సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు.

# అబద్ధాలతో సిఎం కాలక్షేపం

- ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం
- ఇటువంటి సిఎంను గతంలో ఎప్పడూ చూడలే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,జూలై7:**

సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు.

సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో అరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్



రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు.

## శాయంపేట జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ,పింగిలి శ్రీపాల్ రెడ్డి



**పరకాల నియోజకవర్గం జులై 07 తెలంగాణ పత్రిక :**ఎమ్మెల్సీ, శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రార్థన సమయంలో జడ్పిహెచ్ఎస్ శాయంపేట పాఠశాలను సందర్శించడం జరిగింది. ఉపాధ్యాయుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి, ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ తల్లిదండ్రుల బందుబాటులో ఉంటూ విద్యార్థుల నమోదును హాజరు శాతాన్ని పెంచాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ రావు పాఠశాలకు సంబంధించిన మౌలిక వసతుల కోసం పలు సమస్యలను ఎమ్మెల్సీ , శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తప్పకుండా ఎమ్మెల్సీ నిధుల నుండి పాఠశాల మౌలిక వసతులు కల్పించుటకు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డీఏలు, బకాయిలు గవర్నమెంట్ తో విడుదల చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు ఎంఎల్సి పింగిలి శ్రీపాల్ రెడ్డి ని ఘనంగా సత్కరించడం జరిగింది.

## రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి



**వేములవాడ జులై 7 తెలంగాణ దినపత్రిక :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ దర్శించుకున్నారుఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడెమొక్కులు చెల్లించిన అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించారులిఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారుఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎన్ .రాజేందర్, గొట్టం గిరి ఆలయ సిబ్బంది ఉన్నారు

## జల్దలో పీరీలను దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

- నూతనంగా నిర్మించిన శవారి షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



**జులై 7 తెలంగాణ దినపత్రిక బోథ్ :**ఇచ్చొడ మండలంలోని జల్ద గ్రామంలో గల పీరీలను సోమవారం రోజునా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన సవారీ షెడ్డును ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రాజన్న ఆలయంలో భక్తుల సందడి



**వేములవాడ జులై 7 తెలంగాణ దినపత్రిక :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు తీర్చుకున్నారు. పరివార దేవత లను సైతం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలనీలాలు సమర్పించుకొని సేవలో తరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఇంచార్జి ఆలయ ఈవో రాధాబాయ్ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది పర్యవేక్షణ చేశారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 7:** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

## తహసిల్దార్ కు వినతిపత్రం



**ఇల్లంతకుంట జూలై 7 తెలంగాణ పత్రిక :**మద్య మానేరు రైట్ కెనాల్(తోటపెల్లి)కు నీటిని విడుదల చేయాలని ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల, వంతడుపుల కిష్టారావుపల్లి, గాలి పెల్లి ,రంగపేట గ్రామాల రైతులు సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ నార్లు ముదిరిపోతున్నాయని వెంటనే నీళ్లు విడుదల చేయాలని, నీళ్ళు విడుదల చేయని పక్షంలో వంతడుపుల వంతెనపై పెద్దఎత్తున ధర్నా చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవియన్ రెడ్డి,రవిందర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,పండుగ బాస్కర్,పెంటల నరేష్,శ్రీనివాస్ తదితరులు రైతులు పాల్గొన్నారు

## బంజారాలు ప్రకృతి ని ఆరాధించే సాంప్రదాయ పండుగ సీత్లా పండుగ

- నేడు జరుపుకునే సీత్లా పండుగపై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం

**సత్తుపల్లి, జులై 07 ఆర్ సి (తెలంగాణ పత్రిక) :**బంజారాల సీత్లా పండుగ ప్రకృతి ని ఆరాధించే సాంప్రదాయ పండుగ. సీత్లా బంజారా లంబాడీ గిరిజనుల దేవత. పశు సంపద అభివృద్ధి, ఆరోగ్యం, తాండ సౌభాగ్యం కోసం సీత్లా యాడి పూజ చేయడం గిరిజనుల ఆనవాయితీ. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా కాపాడుతుందని గిరిజనుల నమ్మకం. చరిత్ర... పూర్వం కాలంలో బంజారా లంబాడీ ప్రజలు అటవీ ప్రాంతంలో పశువులను మేపుతు అటవీ భూమిని సాగుచేస్తు కుటుంబాలను పోషించు కుంటూ కాలం గడిపేవారు. వీరి వద్ద పెద్ద సంఖ్యలో గోవులు, బర్రెలు, మేకలు,గొర్రెలు ఉండేవి.ఆవుల పాలతో నెయ్యి తయారు చేసి వారం వారం జరిగే సంతలో అమ్మి వారు పశువుల పేడను పంట భూములకు ఎరువులుగా ఉపయోగించేవారు.కాల క్రమేణా వీరి పశువులు తరుచు పలు రకాల వ్యాధులు సోకి రోగాల బారిన పడుతు వందల సంఖ్యలో మరణిస్తూ ఉండేవి. ఇలా తాండల్లో ఉన్న పశువులు రోగాలతో రోజు మృత్యువాత పడడంతో తాండలోని పశువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో తాండ నాయక్ తో పాటు తాండ వాసులు తల్లడిల్లిపోతూ దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.ఒక రోజు తాండ పెద్దాయనకు రాత్రి కలలో సాక్షాతు ఏడుగురు దేవతలు (సాతి భవాని) ప్రత్యక్షమై అందులో చిన్న దేవత సీత్లా భవాని ప్రత్యేకించి ఆ పెద్దాయనతో మాట్లాడి తనను తాండ సమీప ప్రాంతంలో చెరువు ఒడ్డున ఒక చెట్టు క్రింద ఏడు దేవతలను ప్రతిష్టించి పూజించి జంతుబలి ఇచ్చి మొక్కులు తీర్చినచో పశువులను రక్షిస్తానని,మీరు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని చెప్పడంతో ఆ తాండ పెద్దాయన సీత్లా తల్లి కలలో చెప్పిన విషయాలను తాండ నాయక్ కు చెప్పడంతో నాయక్ ఆధ్వర్యంలో తాండ ప్రజలందరిని కూర్చుండ బెట్టి జరిగిన సంఘటనను అందరికి వివరించడంతో సీత్లా తల్లి చెప్పిన విధంగా సీత్లా పండుగను చేయడం మొదలు పెట్టారు.ఆ



నాటి నుండి నేటి వరకు లంబాడీ గిరిజనులు ఈ పండుగను సాంప్రదాయ బద్దంగా ఆషాఢమాసము జూలైలో పెద్ద పూసాలా కార్థీలో మంగళవారం రోజున ఎంతో ఘనంగా నిర్వహిస్తు వస్తున్నారు. ఎప్పుడు జరుపుకుంటారు.సీత్లా పండుగను ప్రతి సంవత్సరం ఆషాఢ (జూలై) మాసంలో బంజారా తాండ వాసులు పెద్ద పూసాల కార్తీ లో మంగళవారం రోజున జరుపుకుంటారు. కాని ఈ పండుగను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందరు కలిసి ఒకే రోజు జరపాలని ప్రజలు డిమాండ్ కూడా ఉంది. ఏడుగురు దేవతలు బంజారాల ఏడుగురు దేవతలలో సీత్లా ఒకటి. తాండ లో ఏ కార్యం జరిగినా పెళ్ళి, పుట్టుకలు, చావులు, పండుగలు అయినా సామూహికంగా తాండ పెద్ద నాయక్ ఆధ్వర్యంలో జరుపుకుంటారు .వారి సంస్కృతి సాంప్రదాయం ప్రకారం వారు ఏడుగురు దేవతలను పూజిస్తారు.అందులో సీత్లా భవాని పండుగ ఊరి పొలిమేరలో పశువులతో జరుపుకుంటారు. లంబాడీలు తరతరాలుగా ఏడుగురు దేవతలను కొలుస్తారు. అవి 1. మేరమ్మ, 2. త్వళ్జ, 3. సీత్లా, 4.అంబా భవానీ, 5. హింగ్లా, 6.ధ్వాళాంగర్, 7.కంకాళీ. ఏడుగురు దేవతలతో పాటు ముందు భాగంలో లుకడ్యా దేవుని ప్రతిష్టించి పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. తాండ లో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పశుసంపద పెరగాలని, దూళ్ళకు పాలు సరిపోను ఉండాలని, గడ్డి బాగా దొరకాలని, క్రూర మృగాల బారిన పడకుండా ఉండాలని అటవీ సంపద తరగకూడదని, సీత్లా తల్లికి మొక్కులు తీర్చుకుంటారు. జరిపే విధానం...సీత్లా భవాని పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఇటువంటి పండుగ తెలుగు పండుగల్లో లేదు. ఈ పండుగ బంజారా ఔన్నత్యాన్ని చాటుతుంది. ఈ పండుగ పంటపొలాలు సాగుచేసే ప్రారంభంలో ప్రారంభమవుతుంది. దీనిని ఆషాఢమాసము లో ఒక మంగళవారం జరుపుతారు. ఇది ప్రతీ సంవత్సర మంగళవారం నాడే జరపడం ఆనవాయితే. ఇది లంబాడీల పండగ లలో మొదటిది. ఈ పండగలో భాగంగా తాండల సరిహద్దుల్లోని పొలిమేర, కూడలి వద్ద సీత్లా భవానిని ప్రతిష్టిస్తారు. పురుషులంతా డప్పు వాయిద్యాలు వాయిస్తూ కోళు,, మేకలతో, మహిళలు, యువతులు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు. ఈ క్రమంలో అందరు కలిసి పాటలు పాడుతారు. సీత్లా భవానీ దగ్గరకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్లు (ఘుగ్రీ), పాయసం (లాప్సీ) సమర్పిస్తారు. కోళ్లు, మేకలు బలి ఇచ్చి వాటి పైనుంచి పశువులను దాటిస్తారు. అలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండుతాయని బంజారా నమ్మకం. దేవతను పూజించే క్రమంలో పెద్ద మనిషిని పూజారిగా ఉంచి అతనోతుల మీదగా కార్యక్రమం నిర్వహిస్తారు. పండుగ ఉద్దేశ్యం.. ఈ పండుగ ఉద్దేశ్యం పశు సంపదకు గాలికుంటు వ్యాది రాకుండ పశు సంపద బాగా వృద్ధి చెందాలని, వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రకృతి కరుణించాలని,తాండ ప్రజలందరినీ దేవత సల్లగా ఉండేలా దీవించాలనీ, పశువులకు ఎటువంటి రోగాలు రాకూడదనీ, ఎలాంటి దుష్టశక్తులు రాకుండా ఉండాలని తాండ వాసులు వారి పశువులను ఒకేచోట చేర్చి అందరూ కలిసి సీత్లా భవాని దేవతను పూజిస్తారు. తాండ లో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పశుసంపద పెరగాలనీ, దూడలకు పాలు సరిపోను ఉండాలనీ, గడ్డి బాగా దొరకాలనీ, క్రూర మృగాల బారిన పడకుండా ఉండాలనీ, అటవీ సంపద తరగకూడదని మొక్కులు తీర్చుకుంటారు.

## పని గంటలు పెంచుతూ తెచ్చిన 282 జీవోను రద్దు చేయాకుంటె సచివాలయాన్ని ముట్టడిస్తాంలి

- జీవో నెంబర్ 282 ప్రతుల దగ్ధం

**తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):**ఏఐటియుసి, సిఐటియు, ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కుమురం భీం జిల్లా కలెక్టరేట్ వద్ద జీవో నెంబర్ 282 ప్రతులను సోమవారం దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వ కార్మిక శాఖ కార్యదర్శి తెలంగాణ రాష్ట్రంలో వ్యాపార సముదాయాల్లో పనిగంటలను ఎనిమిది గంటలనుండి 10 గంటలకు పెంచుతూ జీవో 282 తీసుకొచ్చినందుకు నిరసనగా జీవో ప్రతులను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది



సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తుంటే బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ఆందోళనకు వెనక్కి తగ్గి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి భయపడుతున్న సందర్భంలో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పనిగంటలను రోజుకు10 గంటలకు పెంచడం అంటే ఈ ప్రభుత్వం కూడా బిజెపి బాటలో నడుస్తుంది అనడానికి నిదర్శనం అన్నారు. కార్మిక సంఘాలుగా జేఏసీ ని ఏర్పాటు చేసి పోరాడుతున్న జేఏసీలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సంఘం ఉండి కూడా పని గంటలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజల పక్షాన పనిచేస్తున్నామని ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రగల్బాలు పలుకుతూ ఆచరణలో యాజమాన్యాలకి అనుకూలంగా చట్టాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. నిన్న దొడ్డిదారిన తెచ్చిన ఈ జీవోను రద్దు చేయకుంటే రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం అవసరమైతే సచివాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, నాయకులు సురేష్, శ్రీనివాస్, తోపాటు తదితరులు పాల్గొన్నారులి

## కొమురయ్య జీవితం కార్మిక వర్గానికి ఆదర్శం

- కార్మిక హక్కుల కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి
- ఆయన స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకై ఉద్యమించాలి.
- సంస్మరణ సభలో పిలుపునిచ్చిన వక్తలు
- బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు





**నర్సంపేట జులై 07 తెలంగాణ పత్రిక :**కార్మిక ఉద్యమ నాయకుడు గుండెబోయిన కొమరయ్య సంతాప సభ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అధ్యక్షతన వాసవి కళ్యాణ మండపం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, మాట్లాడుతూ అనేక సమ్మెలు పోరాటాలు నిర్వహించిన దాంట్లో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేసిన వ్యక్తి కొమరయ్య అని ఆయన జీవితం ఈ తరం కార్మిక నాయకులకు ఆదర్శమని వారి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే ఇప్పుడు కార్మిక వర్గ హక్కుల పై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టడం నిజమైన నివాళులని జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటల పని విధానం తీసుకురావడానికి జీవో నెంబర్ రెండును తీసుకోవచ్చిందని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏ ఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అమాలి శ్రీనివాస్ తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరు లక్ష్మీనారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ గుంపల్లి మునీశ్వర్ ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ సిఐటియు జిల్లా నాయకులు హనుమకొండ శ్రీధర్ లు మాట్లాడుతు కార్మిక సంఘాలు ఐక్యం చేయటం లో కొమరన్న పాత్ర కీలకంగా ఉండేదని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్క పెల్లి రమేష్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ రిక్షా యూనియన్ గౌరవాధ్యక్షులు మేడిద శ్రీనివాస్ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర సభ్యులు గడ్డం సమ్మయ్య బానిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచెర్ల శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ గాండ్ల రాములు మంద మల్లయ్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందించకపోవడం సిగ్గుచేటు

- స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు పంట రుణాలు ఇవ్వాలి
- ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన హామీలను బేశరత్తుగా అమలు చేయాలి
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




**నర్సంపేట జులై 07 తెలంగాణ పత్రిక :**రైతులు వేసిన పంటలకు సరిపడా యూరియాను అందించకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా రైతుల ఆందోళనలను గుర్తించి తక్షణమే ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని అలాగే ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతాంగానికి కావాల్సిన పంట రుణాలు ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎక్కడ ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. లేకపోతే రైతాంగ పోరాటాలు ఉధృతం అవుతాయని హెచ్చరించారు.

సోమవారం రోజు అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు వర్ధన్నపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏఐకేఎఫ్ రైతు సంఘాల కార్యకర్తలు ఆందోళన నిర్వహించి స్థానిక తహసిల్దార్ విజయ్ చందర్ కి సమస్యలతో కూడిన మెమోరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించి రైతులకు కావాల్సిన విత్తనాలు ఎరువులు పురుగు మందులు వ్యవసాయ పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రాకపోవడం ఆందోళనకరమన్నారు. గతంలో వలె రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి విత్తనాలు నాటి వర్షాలకు మొలుకెత్తిన యూరియా లేకపోవడంతో పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఎన్నో ఆశాజనకమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక కుంటి సాకులతో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని చెప్పిన హామీలన్నీ నీటి మూటలు అయ్యాయన్నారు. రెండు లక్షల పంట రుణాల మాఫీ పూర్తి కాకపోగా ప్రస్తుత వ్యవసాయ సీజన్ పంట రుణాలు సైతం బ్యాంకర్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే పంట వేసిన ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా పంట రుణాలు అందించి రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని భేశరత్తుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే రైతాంగ పోరాటాలు ఉధృతం అవుతాయని అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే రైతుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో అన్ని విస్మరించిందని రైతుల భూ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని మార్కెట్ దోపిడీ పెరిగిందని, నకిలీ విత్తనాల దందా, ఎరువుల లోటు పెరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వివరించి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) డివిజన్ కార్యదర్శి మంద రవి ఏఐకేఎఫ్ రైతు సంఘాల జిల్లా నాయకులు ఓదెల రాజన్న కత్తి సుధాకర్ సోమిడి సాంబయ్య గణేష్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలి సిఐటియు



సంగారెడ్డి జూలై 7 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన 10 గంటల జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జనరల్ ఆసుపత్రిలో కార్మికుల సమావేశం సోమవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. పని గంటలు పెంచుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యాపార సముదాయంలో పనిగంటలు ఎనిమిది గంటల నుండి 10 గంటలకు పెంచుతూ జీవోను తీసుకొచ్చినందుకు నిరసనగా. మనందరం 9వ తారీఖున జరిగే సమావేశాలకు హాజరు కావాలని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని కార్మికుల వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తుంటే బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ఆందోళనకు వెనక్కి తగ్గి, 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి భయపడుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పనిగంటలను రోజుకు 10 గంటలకు పెంచుతూ అంటే ఈ ప్రభుత్వం కూడా బిజెపి బాటలో నడుస్తుంది అనడానికి నిదర్శనం అన్నారు.కార్మిక సంఘాలుగా జేఏసీ ని ఏర్పాటు చేసి పోరాడుతున్న జేఏసీలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సంఘం ఉండి కూడా పని గంటలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజల పక్షాన పని చేస్తున్నామని ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రగల్భాలు పలుకుతూ ఆచరణలో యజమాన్యానికి అనుకూలంగా చట్టాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలని కోరుతూ

- శివ్వంపేట మండల తహసీల్దార్ కమలాద్రి కి వినతి పత్రం అందజేత
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి



శివంపేట/తెలంగాణ పత్రిక 07 :ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పని గంటల పెంపు జీవో నెంబర్ 282 రద్దు చేయాలని శివ్వంపేట తహశీల్దార్ కమలాద్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ దుకాణములు మరియు స్థాపనాల చట్టం 1988లో సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జులై 5న జీవో నెంబర్ 282ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దీని ద్వారా 10 దినాన్ని చట్టబద్ధం చేసిందని అన్నారు. ఈ జీవో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు లాభాల కోసమే ఉద్దేశించబడిందని అన్నారు. ఈ జీవో అమలు అయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారని అయిన మండిపడ్డారు. జీవోలో 10 గంటల పని దినం అని చెబుతూ వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొన్నది. అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలకు మించకుండా ఉండాలని తెలిపిందనీ అన్నారు. ఈ జీవో ద్వారా సులభతర వ్యాపారులకు దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంది. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్న తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలకు చేకూర్చదని అన్నారు. కార్మిక రంగంలో సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను అమలు చేయడానికి అమలు చేస్తున్న సందర్భంలో లేబర్ కోడ్ లో ప్రతిపాదించిన పది గంటల పని దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 రూపంలో ముందుకు తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని లేకపోతే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సైదమ్మ ఆగమయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్







యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 07 (తెలంగాణ పత్రిక) :ప్రజావాణి లో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యమిస్తూ సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 48 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు.సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 34,జిల్లా పంచాయతీ శాఖ 5, జిల్లా వ్యవసాయ శాఖ 2,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2, హౌసింగ్,డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్,మున్సిపాలిటీ,జిల్లా సంక్షేమ శాఖ, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు,బడిబాట, వనమహోత్సవం, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల పై జిల్లా అధికారులతో సమీక్షించారు.జిల్లాలో మొదటి విడతలో గ్రామాల్లో మంజూరీ అయినా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.ఇంకా పునాది తీసుకొనని వారిని త్వరగా తీసుకునేలా మండలం తహసీల్దార్లు,యం పి డి ఓ లు,మండల ప్రత్యేక అధికారులు చొరవ చూపాలన్నారు. బేస్మెంట్ తీసుకున్న వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల పై నమ్మకం పెరిగిందని చాలా మంది ప్రైవేట్ స్కూల్లో చదివిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ తీసుకుంటున్నారన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు మొక్కల సిద్ధంగా ఉన్నాయన్నారు.మొక్కలు నాటిన తర్వాత,నాటిన మొక్కలు సంరక్షించే బాధ్యత కూడా మొక్కను నాటిన వారిపై ఉందన్నారు.ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు.మహిళలకు సోలార్ ప్లాంట్ ,పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.జిల్లా అధికారులందరూ ఈ కార్యక్రమల పై శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళలలు చాలా శక్తి వంతులు

– జిల్లా కలెక్టర్ కె. హైమావతి









సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 07 (తెలంగాణ పత్రిక): మహిళలలు చాలా శక్తి వంతులు, వారి పని వెలకట్టలేనిదని... వర్తక వ్యాపార రంగంలో సైతం ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి గ్రామ శివారులో జిల్లా మహిళా సమాఖ్య భవనంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సమాఖ్య భవనం ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా బాదం మొక్కను అధికారులతో కలిసి నాటారు.డిఆర్డీఓ జయదేవ్ ఆర్య ఇందిరా మహిళా శక్తిలో సాధించిన పలు విజయాలను వివరించారు. ఈ సంవత్సరంలో ఎస్ఎచ్ జి కొత్త సంఘాల ఏర్పాటైనవి 1530, ఎస్ఎచ్ జి నుండి జిల్లా సమాఖ్య వరకు కొత్త వారికి అధికారం. ఈ నెల 10 నుండి 16 వరకు నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధుల సమక్షంలో వివిధ కార్యక్రమాలు చేసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ప్రభుత్వం ఏర్పడిన తరవాత వివిధ పథకాలు గుర్చి తెలపడం, సకాలం లో బ్యాంక్ రుణాలు కట్టిన సంఘాలకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం మంజూరు చేయనుందని
లోన్ బీమా ప్రమాద మీద అందిస్తుందనీ, సంఘాల ద్వారా ఈ సంవత్సరం లో స్కూల్ యూనిఫామ్ 78643 జతలు లకు అందజేశారు. సోలార్ విద్యుత్ హుస్నాబాద్ మండలం మడత గ్రామంలో 2 మెగావాట్ల విద్యుత్ కి ల్యాండ్ గుర్తించామని, కోళ్ల ఫామ్ సెక్టార్ , 18లక్షల 60 వేల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళాలు చాలా శక్తి వంతులు మనోధైర్యం చాలా పెద్దదని... మహిళా సంపాదించింది అంటే ఒక కుటుంబం డెవలప్ కావడానికి ముందు వరసలో ఉందని అర్థం అన్నారు. బిజినెస్ వైపు మహిళలు ఆలోచనలు చెయ్యాలని, మండలానికి ఒకటి పెద్ద గోడౌన్ కట్టుకుని అందులో అన్ని సదుపాయాలు కల్పించి మండల సమాఖ్యకి ఆదాయం వచ్చేలా చూద్దామని అన్నారు. ఆసక్తి ఉన్న వాళ్ళకు శిక్షణ ఇప్పించి తప్పకుండా వారికి ఉపాధి పెంచేలా పనిచేస్తామని, అందరి సహకారంతో ఇంకా మంచి కార్యక్రమాలు చెయ్యాలని ఉపాధి రంగంలో ఉన్నత స్థాయిలో వెళ్ళాలని తెలిపారు.
దేశ జిడిపిలో కూడా మహిళలు చాలా ముందు వరసలో ఉన్నారని మహిళలో ఇంట్లో చేస్తూన్న పనికి కూడా లెక్క చేస్తే వారి శ్రమకు వెలకట్టలేం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షులు రేణుక, అదనపు డిఆర్డీఓ సుదీర్ కుమార్, సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా,వంద శాతం హక్కులతో ప్రభుత్వం ఫార్మా రైతులకు ప్లాట్లను అందజేస్తుంది

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి




రంగారెడ్డి జులై 07 ( తెలంగాణ పత్రిక):-పారదర్శకంగా,వంద శాతం హక్కులతో ప్రభుత్వం ఫార్మా రైతులకు ప్లాట్లు అందజేస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.కందుకూరు మండలం మీరా?న్ పేట్ రెవెన్యూలో ఏర్పాటు చేసిన లేఅవుట్లో యాచారం,కందుకూరు మండలాల పరిధిలోని 7 గ్రామాలకు చెందిన భూనిర్వాసితులకు సోమవారం లబ్దిదారుల చేతుల మీదుగా లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సదుపాయాలతో లేఅవుట్ను రూపొందించి ప్రభుత్వం రైతులకు విలువైన స్థలాలను అందిస్తుందని,అదే విధంగా రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరిస్తూ రిజిస్ట్రేషన్ సైతం చేసి ఇస్తుందని తెలిపారు.ఇదే లేఅవుట్ నుంచి భవిష్యత్తులో రేడియల్ రోడ్డు వస్తోందని,రైతులు ఎవరూ ప్లాట్లను అమ్ముకోవద్దని కలెక్టర్ సూచించారు.అనంతరం కలెక్టర్ అక్కడే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు.మొదటి రోజు 670
మంది రైతులకు లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించారు.ఈ యొక్క కార్యక్రమంలో టీజీఐఐసీ (తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ) యం.డీ.¬ శ. శశాంక్,ఇబ్రహీంపట్నం,మహేశ్వరం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,సబితా ఇంద్రారెడ్డి,జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓలు జగదీశ్వరరెడ్డి,అనంతరెడ్డి,డీపీఓ
సురేష్ మోహన్,డీసీపీ సునీత రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో యువకునికి తీవ్ర గాయాలు



వాంకిడి జూలై 7 (తెలంగాణ పత్రిక):- వాంకిడి టోల్ గేట్ వద్ద నిన్న రాత్రి జాతీయ రహదారిపై యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వాంకిడి నుంచి ఆసిఫాబాద్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడం తో ఖిరిడి గ్రామానికి చెందిన నానివేణి గణేష్ కు తీవ్ర గాయాలు కావడంతో క్షతగాత్రున్ని 108 లో కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.స్థానికులు వాంకిడి పోలీసులకు సమాచారం ఇవ్వడం తో,వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ప్రశాంత్ గారు ఘటన స్థలాన్ని పరిశీలించి , ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గారు తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 7 :పట్టణంలోని టౌన్ హాల్లో మంగళవారం నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ జి రామ్ హెల్త్ కేర్ సోసైటీ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ అపోలో రిచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో ప్రముఖ డాక్టర్లు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రేపు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్న ఒంటిగంట వరకు నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ముఖ్యమంత్రితో గడ్డం శేఖర్ యాదవ్



రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 07తెలంగాణ పత్రికట :రాజేంద్రనగర్ నియోజక వర్గం లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రిక ల్చర్ యూనివర్సిటీలో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖ ర్ యాదవ్ కలిసి శాలువాతో సన్మానించి బొకే అందించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి నరేందర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు డప్పు నవీన్, సంజయ్ యాదవ్, ధనుంజయ్,కాలేజ్ బాయ్, ఇస్మాయిల్, గణేష్ నాయక్, రమేష్,అశోక్,అంజన్న, రాముల నాయక్, రవి నాయక్, రఘు, కృష్ణ, నరసింహ ముదిరాజ్,దేవేందర్, కుమార్, సంజు,జగదీష్, శ్రీనాథ్, ప్రభు, శంషాబాద్ మండల కాంగ్రెస్ పా ర్టీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,మండల కమిటీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కుక్కలు కోతుల బెడదతో బెంబేలెత్తుతున్న మండల ప్రజలు పట్టించుకోండి మహాప్రభు అంటూ ఆవేదన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 7 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యాప్తంగా గ్రామాలల్లో ఏ వీధి తిరిగిన కుక్కలు,కోతుల బెడదలతో ప్రజలు బెంబలెత్తి పోతున్నారు. వాహనారులకు, పాదాచా రులకు కుక్కలు కోతులు వెంట పడడంతో ప్రమాదాలు జరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి ఏ చిన్న పని కోసం బయటకు వెళ్లలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లవలసి వస్తుంది చిన్న పిల్లలు వృద్దులకు రక్షణ లేకుండా పోతుందని కుక్కల కోతుల బెడద నుండి కాపాడాలంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమస్యలు వచ్చినప్పుడే స్పందించే అధికారులు సమస్యలను నివారించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



ఇల్లంతకుంట జూలై 7 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంట మహారాజు కాలనీ చౌరస్తాలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు కాసుపాక శంకర్ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు కాసుపాక సురేష్, కొమురయ్య, అంతగిరి,దుర్గయ్య, మైసయ్య, ఎర్ర మైసయ్య, దుర్గయ్య,ఎల్లయ్య, రాములు, రాములు, కిషన్, మధు, శ్రీకాంత్, శ్రీనివాస్, బాబు, మనోజ్, ప్రశాంత్, సాగర్, శంకర్, దయల స్వామి, బాబు, పోచమల్లు, జేరిపోతుల ప్రభాకర్, అశోక్, బోయిని చందు, బొడ్డు ఆనంద్, కత్తెరపాక అనిల్, తడకపల్లి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నిర్మాణ పనులను పరిశీలించిన మట్టా దయానంద్





సత్తుపల్లి, జులై 07 (తెలంగాణ పత్రిక) :సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ దశ జరుగుతున్న క్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులను సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కలుసుకొని వారితో మాట్లాడి పనులు పరిశీలించారు. ఈ సందర్బంగా దయానంద్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తో ప్రజలు సంతోషం గా వున్నారు అని నేరుగా వారి మాటల్లో వింటుంటే ఎంతో సంతోషం గా వుంది అని తెలిపారు. కల్లూరులో నాన్ వెజ్ మార్కెట్ పరిశీలన.... కల్లూరు పట్టణం లో నాన్ వెజ్ మార్కెట్ లో ఫిష్, చికెన్, మటన్ వ్యాపారస్తులను డాక్టర్ మట్టా దయానంద్ కలుసుకొని వారితో కాసేపు ముచ్చడించారు. త్వరలో కల్లూరు పట్టణం లో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపడతాము అని చిరు వ్యాపారస్తులకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్న క్రమం లో వారితో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు.

# రోజు ప్రత్యేక మెనూ





**తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూలై 7 :** తల్లాడ మండల కేంద్రం నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మధ్యాహ్న భోజన కార్యక్రమంలో ప్రతిరోజు ప్రత్యేకమైన భోజన ఏర్పాటు చేస్తున్నారు విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ఏర్పాటు చేసి పిల్లలతో కలిసి పాఠశాల యాజమాన్యం కూడా భోజనం చేయడం విశేషం..పిల్లలతో పాటు పాఠశాల హెచ్ ఎం ఉంగరాల వెంకటేశ్వరరావు. పాపారావు. స్పెషల్ ఎడ్యుకేషనల్ మహేష్ బాబు అటెండర్ లాలు భోజనం చేయడం జరిగింది. ముందుగా హెచ్ఎం భోజనం పరిశీలించిన తర్వాత పిల్లలకు అందించడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెంచడం. పిల్లల సామాజిక సమబావన పెంపొందించడం.
పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం మధ్యాహ్న భోజనం యొక్క ముఖ్య లక్షణం అని తెలిపారు. ఇందులో ఉపాధ్యాయులు కూడా తినడం వల్ల పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతుందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కొడిమ్యాలలో ఎం.ఆర్.పి.ఎస్. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా





**కొడిమ్యాల జూలై 07.తెలంగాణ పత్రిక :** కొడిమ్యాల మండల కేంద్రంలో ఎం.ఆర్.పి.ఎస్.(మాదిగ రిజర్వేషన్స్ పోరాట సమితి)ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షుడు బండారి నరేష్,ప్రధాన కార్యదర్శి దుబ్బాక వరుణ్ మాదిగ,ఉపాధ్యక్షుడు చిర్ర సుధాకర్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా,మాదిగ జాతి కోసం ఎన్నో ఒడిదోడుగులు ఎదుర్కొని సబ్బండ వర్గాల కోసం సేవలు చేసే జీవితాంతం కృషి చేసిన మహనీయుడు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మ దినోత్సవాన్ని ఘనంగా ఆచరించారు.కార్యక్రమానికి వివిధ కులాల ప్రముఖులు హాజరై సంఘీభావం ప్రకటించారు.ముఖ్యంగా కొత్తూరి స్వామి,సురుగు శ్రీనివాస్, పర్లపెల్లి ప్రసాద్, కట్ల చిరంజీవి, కొత్తూరి సతీష్, కొలపురం రమేష్, తిరుపతి రెడ్డి, చిలివేరి నారాయణ, పులి వెంకటేష్, బోగా రాకేష్, కల్లెపెల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జ్ గా ఎంపికైన సంకేపెల్లి జాహ్నవికి సన్మానం



**వేములవాడ, జూలై,07, తెలంగాణ పత్రిక :** వేములవాడ పట్టణం నుండి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సంకేపల్లి జాహ్నవికి వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ అనిల్ జాదవ్ మాట్లాడుతూ వేములవాడ బార్ అసోసియేషన్ నుండి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వేములవాడ బార్ అసోసియేషన్ నుండి ఎన్నికైనందుకు మీ అందరి ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని అన్నారు. ఇలాగే ఆసక్తి ఉన్న జూనియర్, సీనియర్ న్యాయవాదులకు మీ బార్ అసోసియేషన్ నుండి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. న్యాయవాదులకు ఎలాంటి సందేహాలు సలహాలు కావాలన్నా భయపడకుండా సంప్రదిస్తే తగిన సలహాలు సూచనలు ఇస్తానన్నారు. జాహ్నవిని ఆదర్శంగా తీసుకొని బాగా ప్రిపేర్ అయి జడ్జిలుగా, పీపీలుగా ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు జనార్ధన్, కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంలి



**తెలంగాణ పత్రిక జూలై 07 :** రాయికోడ్ మండలం సింగీతం గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం జరింగింది,ఈ సందర్భంగా రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ గారు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పం తో ఉందన్నారు,ఈ కార్యక్రమంలో సింగీతం గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్,యువ నాయకులు రాజు కురుమ మొహమ్మద్ రఫిక్ మియా,రాయికోడ్ వీరబద్రేశ్వర టెంపుల్ డైరెక్టర్ కృష్ణవేణి – వీరేశం,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలి
# కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

■ **151 దరఖాస్తులు రాక**





**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 07 :** ప్రజావాణిలో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 151 దరఖాస్తులు కలెక్టర్ స్వీకరి ంచి.. వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 48, హౌసింగ్ కు 36, డీ ఆర్ డి ఓ కు 23, డీ పీ ఓ కు 10, జిల్లా విద్యాధికారికి 8, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 5, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారికి మూడు చొప్పున, ఎస్ డీ సీ కి 2, ఎస్పీ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, ఈ ఈ ఇరిగేషన్, ఎండి సెస్, ఎల్ డి ఎం, ఈ ఈ పి ఆర్, ఈఓ ఎస్ ఆర్ ఆర్ టెంపుల్ వేములవాడ, జిల్లా పౌరసరఫరాల అధికారి, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా వైద్యాధికారి, ఈ డీ ఎస్సీ కార్పొరేషన్, ఈ డీ ఎం కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్లకు మోక్షం

- సీట్లు, కాలేజీలు, బ్రాంచీల వివరాలు విడుదలలి
- ఆదివారం రాత్రి వెబ్సైట్లో అప్లోడ్ చేసిన ఎప్ సెట్ క్యాంప్ కార్యాలయం
- కన్వీనర్ కోటా సీట్లు 76,795
- కొత్త సీట్లకు అనుమతించని ప్రభుత్వం
- కౌన్సెలింగ్ పరిధిలోకి 171 కాలేజీలు

**నంగునూరు, జులై 07 (తెలంగాణ పత్రిక):** ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్లకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. విద్యార్థులు ఆప్షన్లు ఇవ్వడానికి వీలుగా కాలేజీలు, సీట్లు, బ్రాంచీల వివరాలను ఎప్ సెట్ క్యాంప్ ఆఫీసు ఆన్లైన్లో అప్లోడ్ చేసింది. ఈ ప్రక్రియ ఈ ఆదివారం ఉదయం నుంచే ప్రారంభం కావాల్సి ఉంది. కాలేజీల వివరాలను అప్లోడ్ చేసే ప్రక్రియ పూర్తి కాకపోవడంతో ఆదివారం ప్రారంభం కాలేదు. ఆదివారం రాత్రి ఏడు గంటలకు ఈ ప్రక్రియ పూర్తయింది. దీంతో సోమవారం నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రారంభమైంది. రాష్ట్రంలోని 171 ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలు ఇంజనీరింగ్ కౌన్సెలింగ్లో పాల్గొంటున్నాయి. మొత్తం 1,07,218 ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 70 శాతం అంటే 76,795 సీట్లు కన్వీనర్ కోటా కిందకు వస్తాయి. మిగతావి యాజమాన్య కోటా కింద భర్తీ చేస్తారు. దాదాపు 68. శాతం వరకూ కంప్యూటర్, దాని అనుబంధ ఎమర్జింగ్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయి. కోర్ గ్రూప్లో గత ఏడాది కొన్ని కాలేజీలు సీట్లు తగ్గించుకు న్నాయి. ఇవి ఏడు వేల వరకూ ఉంటాయి. వీటి స్థానంలో కంప్యూటర్ బ్రాంచీల్లో సీట్లు పెంచాలని కోరాయి. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి అనుమతి లభించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సీట్ల పెంపునకు అనుమతించలేదు. జేఎన్టీయూహెచ్ పరిధిలో రెండు కాలేజీలు డీమ్డ్ హోదా పొందగా, ఒక కాలేజీ మూసివేతకు వెళ్లింది. అయితే, పాలమూరు, శాతవాహన, కొత్తగూడెంలోని ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పరిదిలో మూడు కొత్త కాలేజీలు పెరిగాయి. యూనివర్సిటీల అనుబంధ గుర్తింపు పొందిన కాలేజీలు.. యూనివర్సిటీ కాలేజీలు,
ప్రైవేటు వర్సిటీల్లో సీట్ల (రెండు ప్రైవేటు వర్సిటీల్లో 1,800 సీట్లు ఉంటాయి. ఇందులో 1,260 సీట్లు కన్వీనర్ కోటా కిందకు వస్తాయి)వివరాలు...
ఇంజనీరింగ్ కాలేజీలు, సీట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో 14 ఇంజనీరింగ్ కాలేజీలలో 10,230 సీట్లు వీటిలో కన్వీనర్ కోటా కింద 7,101 సీట్లు ఉంటాయి.జేఎన్టీయూహెచ్ పరిధిలో 130 ఇంజనీరింగ్ కాలేజీలలో 87,804 సీట్లకు గాను కన్వీనర్ ర్ కోటా కింద 61,463 సీట్లను భర్తీ చేస్తారు. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో నాలుగు ఇంజనీరింగ్ కళాశాలలో 1,576 సీట్లకు 1,103 సీట్లను కన్వీనర్ కోటా కింద కేటాయిస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు వర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు 23 ఉండగా వీటిలో 7,608 సీట్లు ఉన్నాయి. ఈ సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తారు. మొత్తం మీద171 ఇంజనీరింగ్ కాలేజీ లలో 1,07,218 సీట్లు ఉండగా వీటిలో 76,795 సీట్లను కన్వీనర్ కోటా కింద కేటాయిస్తారు.
ప్రధాన బ్రాంచీల్లో సీట్లు..ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటాసైన్స్ లో 1,235 సీట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ లో 858, సీఎస్ఈ (సైబర్ సెక్యూరిటీ)లో 1,439 సీట్లు, సీఎస్ఈ(డేటా సైన్స్)లో 6,996 సీట్లు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ)లో
26,150 సీట్లు, ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ లో 12,495 సీట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ)లో 3,681 సీట్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ)లో 10,125 సీట్లు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) లో 4,301 సీట్లు, మెకానికల్ ఇంజనీరింగ్ లో 2,994 సీట్లు, సివిల్ ఇంజనీరింగ్ లో 3,129 ఉన్నాయి.

# ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

■ **గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 07 (తెలంగాణ పత్రిక) :** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో గుర్తింపు లేని అనేక ప్రైవేట్ ఆసుపత్రులు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ప్రైవేట్ ఆస్పత్రులు చేస్తున్న వైద్య వ్యాపారాన్ని జిల్లా అధికారులు అందించ కపోవడంతో యదేచ్ఛగా ఇష్టానుసారంగా టెస్టుల పేరుతో, ఆపరేషన్ల పేరుతో విపరీతంగా డబ్బులు వసూలు చేస్తూ పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్నారని వారు అన్నారు.ఇప్పటికే జిల్లా కేంద్రంలో గుర్తింపు లేని ఆసుపత్రులు అనేకం వెలిశాయని వారి పట్ల జిల్లా వైద్యాధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో సంబంధం లేకుండా ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే కొన్ని పేరుమోసిన ఆసుపత్రులు లింగనిర్ధారణ పరీక్షలు చేస్తూ వేల రూపాయలు బాధితుల వద్ద నుండి వసూలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని వారు అన్నారు.కనీసం వైద్యుడిగా గుర్తింపు లేని ఆర్.ఎం.పి జిఎంపి సర్టిఫికెట్ తో ఆస్పత్రులు నెలకొల్పి బయట నుండి డాక్టర్లను పిలిపించుకొని వైద్య వ్యాపారాన్ని నడుపుతున్నారని వారు అన్నారు.ఇప్పటికే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గుర్తింపు లేని ఆసుపత్రుల సమాచారాన్ని సేకరించడం జరిగింది.వీటిపై కనీసం జిల్లా వైద్యాధికారులు దృష్టి లేకుండా వారికి యదేచ్ఛగా స్వేచ్ఛనిస్తూ నిర్వహించుకునేల చూస్తున్నారని వారన్నారు.జిల్లా కేంద్రంలో ఉన్న అనేక ల్యాబ్ లు ప్రభుత్వం నిబంధనలను పక్కకు పెట్టి వారికి ఇష్టానుసారంగా అవసరం లేకపోయినా టెస్టులు చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు వెంటనే జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి గుర్తింపు లేని ఆసుపత్రులను గుర్తించి,చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్,జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్,ఎండి సోహెల్,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

■ **జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 07తెలంగాణ పత్రిక :** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజావాణిలో ప్రజలు అందచేసిన వచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లోపాల్గొని ప్రజావాణి వచ్చిన ప్రజల నుంచి అదనపు కలెక్టర్లు ముకుంద రెడ్డి,కదిరవన్ పలనితో కలసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ప్రజావాణిలో హౌసింగ్ (43), రెవెన్యూ(10), పెన్షన్ల కోసం(25),ఇతర శాఖలకు సంబంబధించిన( 22) మొత్తం (100) దరఖాస్తులను స్వీకరించి వాటిపై ఎండార్స్మెంట్ చేసిసంబంధిత శాఖల అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని,సమస్యల పరిష్కారానికి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.ప్రజాభవన్ ప్రజావాణి దరఖాస్తులు,అలాగే కలెక్టరేట్ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పురోగతి పై శాఖలా వారీగా సమీక్షించి, సమస్యల ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రజావాణి నిర్వహణ ప్రధాన ఉద్దేశం ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే అని కలెక్టర్ గుర్తుచేశారు.ఈ ప్రజావాణిలో ఇంచార్జి డిఆర్ఓ డి.శ్రీధర్,ఆర్డిఓలు రామకృష్ణ,సాయిరాం,జిల్లాలోని అన్ని శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు..

# పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

■ **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 7 తెలంగాణ పత్రిక :** ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్క రించాలని సూచించారు. భూభారతి చట్ట అమలుపై తహసీల్దార్లు కచ్చితంగా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుల అధ్యక్షతన నిర్వహించనున్న దిశా కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు.
జూలై 9న జిల్లా కేంద్రంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, న్యాయనిపుణులు పాల్గొని చట్ట విశ్లేషణ చేస్తారని పేర్కొన్నారు. అంతేకాక, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ దినోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 7 :** కోటగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సమితిని స్థాపించి 31వ సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ బస్టాండ్ ప్రాంతంలో మండల అధ్యక్షుడు హస్గుల శ్రీకాంత్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఈదుముడి అనే చిన్న గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జులై 7న 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించారని పేర్కొన్నారు.నేటికీ 31వ సంవత్సరం పూర్తి కావడంతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి మండలాలలో నూతనంగా ఎమ్మార్పీఎస్ గద్దెలను ఏర్పాటు చేసుకుని ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరిస్తూ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. పోతంగల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ గద్దె వద్ద జెండాను మండల అధ్యక్షులు నేరోళ్ల వీరయ్య జండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... సాధించాం సాధించాం ఎస్సీ వర్గీకరణ సాధించాం హంసబ్ ఏక్ హై మందకృష్ణ కే సాత్ హై అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్,మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్,తెల్ల రవికుమార్, అభయహస్తం ఫౌండేషన్ అధ్యక్షులు బర్ల మధుకర్, బిజెపి మండల అధ్యక్షులు ఏముల నవీన్, కోటగిరి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కూచి సిద్దు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనిల్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దావూలయ్య జిల్లా సహాయ కార్యదర్శి పొంచిరాం మైనార్టీ నాయకులు నజీర్, కోటగిరి మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కన్నం శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జెండా దినేష్, నితిన్, లాలయ్య నవీన్, లాలయ్య, పోశెట్టి, చింటూ, విట్టల్ ,రాజయ్య ,కార్తీక్, సాయి శ్రీకాంత్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల శాఖ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు సభ్యత్వాన్ని ప్రారంభించిన

■ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

వరంగల్ జిల్లా జులై 07 తెలంగాణ పత్రిక :వరంగల్ జిల్లా గీసుగొండ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజు పి ఆర్ టి యు టి ఎస్ 2025 సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రియతమ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు. మొదటి సభ్యత్వాన్ని సంపత్ రావు, పీజీహెచ్ఎం శ్యాంపేట హవేలీ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని త్వరలో తీరుస్తామని అన్నారు. త్వరలోనే బదిలీలు ప్రమోషన్స్ ఉంటాయని తెలియజేశారు. సభ్యత్వ నమోదును అత్యధికంగా చేయడానికి అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి , నకిరెడ్డి మహేందర్ రెడ్డి , హనంకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి , మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కల్లూరి వెంకటేశ్వర్లు, మార్త శ్రీనివాస్ , సంగెం మండల అధ్యక్షులు విజయకుమార్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జేతురామ్ నాయక్ , సురేష్ ఇరు పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# చందానగర్ సర్కిల్ ప్రజావాణిలో వెల్లువెత్తిన ఫిర్యాదుల వెల్లువ



శేరిలింగంపల్లి: చందానగర్ సర్కిల్ పరిధిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఈ సోమవారం భారీ ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదులను డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఫిర్యాదులను స్వీకరించారు. వాటిపై తదుపరి చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ ప్రజావాణిలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తమ కాలనీ సమస్యలపై చందానగర్ డిసి కి వినతి పత్రం అందించారు. ప్రజావాణిలో మొత్తం ఫిర్యాదులు ఇంజనీరింగ్ విభాగం – 4, టౌన్ ప్లానింగ్ విభాగం– 3, శానిటేషన్– 1, ఏంటమ్మాలాజీ– 1 మొత్తం తొమ్మిది ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా డి సి వినతి పత్రాలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి, అధికారులు రమేష్, రాహుల్ ఠాగూర్ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



వరంగల్ జిల్లా జులై 07 తెలంగాణ పత్రిక :వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొనై మాకుల మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించరు. అలాగే పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకల లో పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. కొమ్మాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాము నూరి స్వామి ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగారపు స్వామి వచ్చి ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయడం జరిగింది అదేవిధంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు గాదె సుదర్శన్ కొంగర సమ్మయ్య బొస్కె పెద్ద కుమార్ తగరపు వంశీ మాము నూరి సుమంత్ బొస్కె భరత్ నాగారపు విష్ణు బస్కే సంతోష్ మాము నూరి ఓంకార్ బస్కే వర్షిత్ బస్కే తేజు బస్కే శైలజ బస్కే హారిక మామ నూరి సుశాంత్ బరుపట్ల శ్రావణ్ వీరందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

■ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం
■ కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగ ఉన్నారు
■ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలి
■ స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది
■ కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ : జూలై 07(తెలంగాణ పత్రిక) :రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని పార్టీ నుండి కార్యకర్తలకు స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని కోదాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ భరోసానిచ్చారు. సోమవారం కోదాడ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేకాట క్లబ్బులు, ఇసుక, గంజాయి, లిక్కర్ మాఫియాలకు కేంద్రంగా కోదాడ నియోజకవర్గంను మార్చిన ఘనత ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులది ఆయన విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు.భారత దేశ చరిత్రలో అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని వాళ్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది అని ఆయన తెలిపారు.రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నారు. ఇప్పటి వరకు కోదాడ నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో పూర్తిగా రుణమాఫీ జరుగలేదు.. కేవలం 48 శాతం మందికి రుణమాఫీ చేసి రుణమాఫీ పూర్తి అయిందని కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తుంది.అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.కానీ ఇవాళ డిల్లీకి పోయి రుణమాఫీ చేసినం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు.కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడుతుండే ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి.కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేసిండు వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు రైతుభరోసా ఇవ్వాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.వానాకాలం రైతుబందును ఎగ్గొట్టింది కాంగ్రెస్ పార్టీ.కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగ ఉన్నారని అన్నారు. ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్ధం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఆయన సూచించారు.కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ లో మెజారిటీ సీట్లు గెలిచేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన పార్టీ నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు నయుం, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, నర్సిరెడ్డి, జానకి రామాచారి, భూపాల్ రెడ్డి, నాయకులు సురేష్ నాయుడు, మద్ది మధుసూదన్ రెడ్డి, ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్ బాబు, కౌన్సిలర్లు లలిత, రామారావు, వెంకట్, చంద్రశేఖర్ నియోజకవర్గ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 07 (తెలంగాణ పత్రిక) :ఆలేరు పట్టణము 11 వార్డు లో ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి సోమవారం 20 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు పోసి వేసి పనులు ప్రారంభించారు.అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సేవలు చేస్తూ నిరుపేదలకు ఇల్లు కట్టుకునే కలను నిజం చేస్తూ వారి యొక్క కలలను సహకారం చేస్తూ ఉన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఆలేరు మున్సిపల్ ఎలక్షన్లలో కౌన్సిలర్లను,చైర్మన్ గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏంఏ ఏజాస్,జూకంటి సంపత్,మల్లెల శ్రీకాంత్,బండారి వెంకటేష్,గరికపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

■ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 07 ( తెలంగాణ పత్రిక ) :అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం, కొదురుపాక గ్రామానికి చెందిన మచ్చ రాములు సర్వే నెంబర్ 803 ఏ లో 11 గుంటల భూమి, సర్వే నెంబర్ 815 ఏదో 3 గుంటలో భూమి గల్లంతు అయిందని, భూ భారతిలో సర్వే చేయించి న్యాయపరంగా కొత్త పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగాతహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కోండా రాజమ్మ సింగరేణి భూసేకరణ క్రింద తీసుకున్న నాలుగు గుంటల భూమి లో 2 గుంటల కు మాత్రమే పరిహారం అందించారని, మరో 2 గుంటల భూమికి పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

■ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్

తెలంగాణ పత్రిక జూలై 07 :రాయికోడ్ మండలం సింగీతం గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు సోమ వారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం జరింగింది,ఈ సందర్భంగా రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ పెదవారి సొంతింటి కలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పం తో ఉందన్నారు,ఈ కార్యక్రమంలో సింగీతం గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్,యువ నాయకులు రాజు కురుమ మొహమ్మద్ రఫీక్ మియా,రాయికోడ్ వీరబద్రేశ్వర టెంపుల్ డైరెక్టర్ కృష్ణవేణి – వీరేశం,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు



# జూలై 15 లోపు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

■ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 7 ( తెలంగాణ పత్రిక ) :జూలై 15 లోపు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ, మానిటరింగ్ కమిటీ ఎస్సి ఎస్టీ పిసిఆర్/పిఓఎ యాక్ట్ 1989 పెద్దపెల్లి జిల్లా నందు క్యాటగిరి ఎఫ్ నందు 5 అనధికార సభ్యుల ఎస్సీ ఎస్టీ చెందిన వారు సభ్యత్వం కొరకు, క్యాటగిరి జి నందు ముగ్గురు నాన్ అఫీషియల్ సభ్యులు స్వచ్ఛంద సేవ సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్సీ ఎస్టీలు కాకుండా ఉన్న జిల్లా పెద్దపెల్లి జిల్లాకు చెందిన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు.
ఆసక్తిగల ఎస్సీ ఎస్టీ చెందిన అభ్యర్థులు సేవా కార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపర్ క్లిప్పింగ్ లు, ఫోటోలు స్వచ్ఛంద సేవ సంస్థలకు చేసిన సేవలతో కూడిన ఆధారాలతో
జులై 15 సాయంత్రం 5 గంటలకు జిల్లా షెడ్యూల్ కులంలో అభివృద్ధి అధికారి కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని, ఈ కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి పారితోషకాలు ఉండవని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు



# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ చట్టాలను వెంటనేరద్దు చేయాలి

■ శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే



తెలంగాణ పత్రిక జులై 7 : శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే సోమవారం రోజున పత్రిక ద్వారా తెలియజేస్తూ కేంద్రం మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి చేస్తున్నారు కార్మికుల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్న ప్రస్తుతం ఉన్న బిజెపి మోడీ నాయకత్వంలో ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అయినా అంబానీ ఆదానిలా కోసం కార్మిక చట్టాలు మారుస్తూ కార్మికులకు హక్కు లేకుండా చేస్తున్నారు ఎనిమిది గంటల పని విధానం రద్దు చేసి 10 గంటలు పని చేయాలని కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారు ప్రభుత్వ రంగంలోని రైల్వే,పోస్టల్,బ్యాంకింగ్, నవరత్నానీలో కంపెనీలైన 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా తక్కువ వేతనాలతో కాంట్రాక్ట్ పద్ధతిలో పనులు చేపడుతూ ఎస్సీ ఎస్టీ బీసీల హక్కులను కాల రాస్తున్నారు ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతా ఉంటే మన దగ్గర పెట్రోలు,డీజిల్, గ్యాస్,రేట్లు పెరుగుతున్నాయి. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం మూసి పరివాహక ప్రాంత ప్రజల ఇండ్లను కూల్చడం రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే భూములు గుంజుకునీ ప్రయత్నంలో భాగంగా ఈ సుందరీ కరణ అని అన్నారు

# సింగపూర్‌లో ఆషాఢ మాసం పోచమ్మ బోనాల పండుగ ఘనంగా

కొడిమ్యాల జులై 07. తెలంగాణ పత్రిక :కొడిమ్యాల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల సభ్యులు బతుకుదెరువు కోసం సింగపూర్ వెళ్లిన తెలుగు ప్రజల సమాజం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో బోనాల నిర్వహణ. 500 మందికి పైగా పాల్గొన్న తెలుగు ప్రజలు.సింగపూర్,లో జూలై 6 రోజున సింగపూర్ నగరంలోని శ్రీ హర్షకేశవ ఆలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి ఆషాఢ మాసం సందర్భంగా పోచమ్మ తల్లి బోనాల పండుగను తెలుగు సమాజం అంగరంగ వైభవంగా నిర్వహించింది. కోడిమ్యాల మండలంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి జీవనోపాధి కోసం సింగపూర్‌లో నివసిస్తున్న తెలుగు యువకులు, కుటుంబ సభ్యులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోతురాజు,పులి వేషధారణలతో సంప్రదాయ నృత్యాలు,భక్తి గీతాల ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.భక్తులు తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.బోనాలు సమర్పించినవారిలో బోయిని సమ్మయ్య,సరూప పెద్ది,కవిత, శేఖర్ రెడ్డి,దీపా రెడ్డి,చర్ల అభినయ్, కిరణ్,చెట్ల ఉష,విక్రమ్ తదితరులు ఉన్నారు.సుమారు 500 మంది తెలుగు భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి తెలుగు సొసైటీ వారు ప్రత్యేక బస్సు సదుపాయం కల్పించడంతో పాటు తీర్థప్రసాదం, అన్న ప్రసాద వితరణ సేవలను ఏర్పాటు చేశారు.ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించిన వారు ం తెలుగు సొసైటీ అధ్యక్షుడు బొమ్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నగేష్,కమిటీ సభ్యులు జనార్ధన్,అనిల్ ప్రసాద్,బైరి రవి,జిత్తు,విజయ్,స్వామి,మహేష్.శ్రీధర్.అంతేగాక, కొడిమ్యాల్ మండలానికి చెందిన గుడిపల్లి శ్రీనివాస్,గుడిపల్లి వెంకటేశం, దయ్యాల మనోజ్, కొండ నవీన్,తిప్పాయపల్లె శ్రీనివాస్ రెడ్డి,పిట్టల మురళి,గుడిపల్లి మహేష్, రాకేష్,బైరి వినీత్,నిఖిల్ తదితరులు కూడా ముఖ్యంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను సింగపూర్‌లో సజీవంగా ఉంచే దిశగా విశేషంగా నిలిచింది.





# బస్ షెల్టర్ లేక ఇబ్బందులు

ఏన్కూర్ ( తెలంగాణ పత్రిక) జూలై 07 :మండల పరిధిలో ట్రాఫిక్ ఇబ్బందులు బస్ షెల్డర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు వానొచ్చిన ఎండ వచ్చిన రోడ్డు పక్కన నిలబడి ప్రయాణం చేయడం ఇబ్బందిగా మారింది బస్ షెల్డర్ లేకపోవడంతో రోడ్డుపై ఆర్టీసీ బస్సులు ఎక్కడపడితే అక్కడ రోడ్డుపైన నిలిపివేస్తున్నారు దీని వలన ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయి ప్రజలు త్వరగా బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.



# ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూలై 7 తెలంగాణ పత్రిక :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాం కేంద్రాన్ని నెలవారీ సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని అన్ని రిజిస్టర్లు, భద్రతా ప్రమాణాలను ఆమె సమీక్షించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో గోదాం భద్రత నిరంతరంగా కొనసాగించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం గోదాం ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు గజానంద్, సిబ్బంది రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ రవీందర్ రావుకు పితృవియోగం

### తక్కళ్ళపెల్లి ఆగరావు పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట జులై 07 తెలంగాణ పత్రిక :** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,ఖానాపురం మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు తండ్రి తక్కళ్లపెల్లి ఆగరావు వయస్సు 87 తేది 07.07. సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో పరమపదించగా,నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి హజరై ఆగారావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ రవీందర్ రావు కు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిబాబు, నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ పుర ప్రముఖులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, విద్యార్థి నాయకులు, నర్సంపేట నియోజకవర్గం వ్యాపార వాణిజ్య పుర ప్రముఖులు ప్రభుత్వ అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, పత్రికా సోదరులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీణవంక లో ఎమ్మార్పీఎస్ దినోత్సవం



**వీణవంక ప్రతినిధి, జులై 7( తెలంగాణ పత్రిక) :** ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణతో పాటుగా, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి,ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభివృద్ధికి పోరాడిన ఏకైక యోధుడు మందకృష్ణ మాదిగ అని, మాదిగ హక్కుల పోరాటాల ఫలితంగానే భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి సత్కరించిందని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మాదిగల సంక్షేమానికి మరింత పోరాటం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వీణవంక మండల ఇంచార్జ్ దేవుని రవీందర్ , కరీంనగర్ జిల్లా నాయకులు అంబాల మదునయ్య , జిల్లా నాయకులు ఖండే మహేందర్ , మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్, దాసరపు రాధాకృష్ణ,మారముల్ల కొమరయ్య, మాజీ సర్పంచ్ పులి ప్రకాష్, మండల నాయకులు ప్రభువు,పర్లపల్లి తిరుపతి, మిట్టపల్లి రాజేష్, వీణవంక గ్రామ శాఖ అధ్యక్షులు దాసరపు అశోక్, వేల్పుల కుమార్,జనసేన రాజు,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సిబ్బంది కొరత ఉందని కలెక్టర్ కు వినతిపత్రం

**ఇల్లంతకుంట జూలై 7 తెలంగాణ పత్రిక :** ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సిబ్బంది కొరత ఉందని సోమవారం ప్రజావాణిలోకలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వంతడుపుల గ్రామానికి చెందిన బిజెపి మండల ఉపాధ్యక్షుడు చిమ్మిన గొట్టు శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్య సంవత్సరానికి గాను 50 మంది పిల్లలు ఉన్నారని పాఠశాలలో ప్రస్తుతము ఇద్దరు టీచర్ల మాత్రమే ఉన్నారని. అందువల్ల పిల్లల చదువులకు ఇబ్బంది అవుతున్నది. కావున మరో ఒక్కరు లేదా ఇద్దరు టీచర్లను నియామకం చేయాలని కలెక్టర్ ను కోరామని తెలిపారు.

## ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్
- ప్రజావాణికి (62) ఫిర్యాదులు





**ఇబ్రహీంపట్నం జులై 07 ( తెలంగాణ పత్రిక):-** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ%-% 29,ఇతర శాఖలకు%-% 33,మొత్తం 62 దరఖాస్తులు అందాయి. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 31 వ, ఆవిర్భవ దినోత్సవం



**గొల్లపల్లి జూలై 07 తెలంగాణ పత్రిక :** గొల్లపల్లి మండలం రాపల్లి లోఎమ్మార్పీస్ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొనిఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కానుక నవీన్ .అంబేద్కర్ అధ్యక్షులు కళ్లపెల్లి హరీష్ అధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో నక్క గంగరాజు మారంపల్లి అర్జున్ మారంపెల్లి మల్లయ్య హరీష్ చిర్ర దుబ్బయ్య మారంపెల్లి రఘు జెరుపోతుల మహేష్ కనుక రమేష్ మారంపెల్లి మదు తదితరులు పాల్గొన్నారు

## నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, జూలై 7 ( తెలంగాణ పత్రిక ) :** జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులనుఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్లు భవనాల శాఖ, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో డిఎంఎఫ్టి, ఇతర నిధుల నుంచి రోడ్లు భవనాలు ,శాఖ ద్వారా చేపట్టిన బ్రిడ్జి, రోడ్లు, ఆసుపత్రి , పాఠశాల భవనాలు , ఇతర అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్దిష్ట గడువు లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన 102 అభివృద్ధి పనులను సమీక్షించిన కలెక్టర్ వీటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు ఈ సమావేశంలో ఈఈ ఆర్బీ భావ్ సింగ్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం




- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి జూలై 7 ( తెలంగాణ పత్రిక ) :** రానున్న 3 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా పెద్దపల్లి జిల్లాలో జూలై 7 నుంచి జూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లో ఎండిఆర్ టి అవార్డు తీసుకున్న గ్యార మల్లేష్



**అబ్దుల్లాపూర్ మెట్ జులై 07 ( తెలంగాణ పత్రిక):-** టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఉప్పల్ లోని ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్ లో కందికంటి విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సౌత్ హెడ్ యాదాల భరణి,దిల్ సుఖ్ నగర్ బ్రాంచ్ అధికారుల మధ్యలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లో చేరిన మూడు నెలల్లోనే ఎండి ఆర్ టి అనే అవార్డును గ్యార మల్లేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డును అందుకున్న గ్యార మల్లేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో ఎవరికి ఎప్పుడూ ఏమవుతుందో తెలియని పరిస్థితి అని మనం ప్రతిరోజు పేపర్ లల్లో న్యూస్ లల్లో చూస్తూనే ఉన్నాం చిన్న వయస్సు వాళ్ళు కూడా హార్ట్ ఎటాక్ లాంటి ప్రమాదాలు జరిగి ఇంటిని పోషించే వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం రోడ్డుపై పడాల్సిన పరిస్థితి కాబట్టి మనం 12 సంవత్సరాలు మనం గనక పాలసీ తీసుకుంటే దాదాపు 30 కోట్ల నుంచి 100 కోట్ల వరకు మనం బ్రతికున్నప్పుడే తీసుకోవచ్చు అన్నారు. ఒకవేళ అకస్మాత్తుగా మరణించిన లేదా యాక్సిడెంట్ అయ్యి బెడ్ కే పరిమితమైన మొదటగా 90 లక్షలు టాటా కంపెనీ నుంచి ఇచ్చి మళ్లీ తర్వాత 85 సంవత్సరాలు లోపు ఎప్పుడు చనిపోయినా మళ్లీ కోటి రూపాయలు వస్తాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ టాటా లైఫ్ ఇన్సూరెన్స్ నీ తీసుకుని మనం మరణిస్తేనే కాదు మనం బ్రతికున్నప్పుడు కూడా కొన్ని కోట్ల రూపాయలు తీసుకునే విధంగా,మనం లేనప్పుడు మన కుటుంబాలు రోడ్డు మీద పడకుండా ఉండాలంటే టాటా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ లు,లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి భీమారం , మండలాల్లో పలు అభివృద్ధి పనులను లో ఆదర్శంగా తీర్చిదిద్దుతం

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారు





**జగిత్యాల జిల్లా జూలై 7(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లాలో పలు అభివృధి నిర్మాణాల సీసీ రోడ్స్ డబుల్ రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కలిసి జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి భీమారం మండలం లో ,ఈజీఎస్, ఎంపీ ల్యాడ్స్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కల్వకోట గ్రామంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం లో భాగంగా దమ్మన్నపేట నుండి కాచారం వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. వెంకట్రావు పేట గ్రామంలోని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మొక్కలు నాటారు. అంతకుముందు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి బండి సంజయ్ కుమార్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి పట్టుకొమ్మలని దానిలో భాగంగా ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా ఎంపీ నిధుల ద్వారా సీసీ రోడ్స్ లకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జీ వాకర్ రెడ్డి, ఈ పి ఆర్ ఇంజనీరింగ్ అధికారి లక్ష్మణరావు, తహసిల్దారులు , ఎంపిడిఓలు సంబంధిత, అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

# స్తంభంపెల్లి హై లెవెల్ వంతెన పూర్తి చేయండి

- ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చినము- అక్కెనపల్లి కరుణాకర్





**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 07) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిననిపల్లి మండలం స్తంభంపెల్లి గ్రామంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న హై లెవెల్ వంతెన పనులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కెనపెల్లి కరుణాకర్ మాట్లాడుతూ ప్రజావాణిలో చాలాసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్తంభంపల్లి గ్రామానికి సంబంధించిన హై లెవెల్ వంతెన యొక్క పనులు పూర్తి కాకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని. అదేవిధంగా వర్షాకాలం మొదలవుతే ప్రయాణికులకు, రైతులకు, నిత్యం స్కూలుకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులకు, కూలీ నాలి పని చేసుకునేటువంటి ప్రజలకు చిన్నపాటి వర్షం పడడంతోనే ప్రవాహం ఉధృతమై కల్వర్టు దాటడానికి తీవ్ర ఇబ్బంది అవుతుందని చాలాసార్లు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చామని, చివరికి గ్రామ ప్రజలు పాదయాత్ర, బైక్ ర్యాలీలు చేస్తూ నిరసన తెలిపినప్పటికీ. అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ చర్య తీసుకుని హై లెవెల్ వంతెన పనులు పూర్తి చేసే విధంగా సహకరించగలరని కలెక్టర్ కు వినతి పత్రం రూపకంగా వీలైనంత తొందరగా ఈ సమస్యకు పరిష్కారం చూపెట్టాలని స్థంభంపల్లి గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు కోరుకోవడంతో కలెక్టర్ వెంటనే సంబంధిత పిఆర్ ఈఈ డిపార్ట్మెంట్ ను పిలిపించి పనులు పూర్తి అయ్యేలా ఆదేశించారు.

## ఎమ్మార్పీఎస్31వ ఆవిర్భావ దినోత్సవం మరియు మందకృష్ణ మాదిగ 60 వ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి: జులై 7, ( తెలంగాణ పత్రిక) :** భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూరు అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెండా ఎగుర వేయడం జరిగింది మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60 వ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది భీమదేవరపల్లి మండల్ లోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయడం జరిగింది వంగర లో ఎమ్మార్పీఎస్ నాయకులు 30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ కు సహకరించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఓల్లాల రమేష్ మరియు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెనుక రాములు గారికి కండే రమేష్ మాజీ సర్పంచ్ వంగర గ్రామ కార్యదర్శి వినయ్ కుమార్ సన్మానం చేయడం జరిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ రేణుకుంట్ల బిక్షపతి ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాడుగుల ప్రభుదాస్ కడారి శ్రీనివాస్ మాడుగుల జయకర్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్ కడారి బాబు భీమదేవరుపల్లి మండల కో ఇన్చార్జి నాగిళ్ల చందర్ నాగిళ్ల సారయ్య న నాగిళ్ల శ్రీకాంత్ గంగారపు రాజయ్య గిన్నారపు కుమార్ స్వామి మాట్ల శ్రీనివాస్ దొడ్డి ప్రభాకర్ కండే సంజీవ్ సుంచు రమేష్ సిక సురేష్ ఐలపాక స్వామి పాపక్క రాధ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి 59వ పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు



**సదాశివపేట, జూలై 7, ( తెలంగాణ పత్రిక ) :** ఈరోజు మా ప్రియతమ నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి జయప్రకాష్ రెడ్డి మరియు వారి కూతురు గారల పట్టి గారి జన్మదిన సందర్భంగా తిరుమల తిరుపతి దేవసా ్థనం ప్రత్యేక పూజ లు జరిపించి వారు ముందు ఆయు రారోగా ్యలతో ఉండాలని మరి ంత ఉన్నత పదవుల ం సాధించాలని ఆ ఏడుకొండలవాడిని దర్శన ం చేసుకోవడం జరిగింది. ఈ కాం ్యక్రమంలో సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్య క్షుడు మునిపల్లి సత్యానారాయణ,తాజా మాజీ కౌన్సిలర్లు శంకర్ గౌ డ్ , నా గ రా జ్ గౌడ్,గుండు రవి,20వ ఇంచార్జ్ సారా ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ కార్య కర్తలు విజయ్,అంజి ,తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
Epaper.Telanganapatrika.in



## చల్లూరు లో బొలెరో వాహనం ఢీకొని పాదాచారుని మృతి



వీణవంక ప్రతినిధి,జులై 7,( తెలంగాణ పత్రిక) :వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామం లో జులై 7,2025 సోమవారం ఉదయం 5:30 గంటల కు కరీంనగర్– జమ్మికుంట ప్రధాన రహదారి వెంట వాకింగ్ చేస్తున్నటువంటి కొలిపాక రాజయ్య తండ్రి రాములు( 60) మామిడాలపల్లి నుండి చల్లూరు వైపు వస్తున్న బుల్లెరో వాహనం రాజయ్యను వెనుక నుండి ఢీ కొట్టడం వల్ల అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న ఎస్సై వెంటనే ఘటన స్థలాన్ని చేరుకొని, బొలెరో వాహనం నడిపిన మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రాజిరెడ్డి ని అదుపులోకీ తీసుకొని, బులెరో తో పాటుగా రాజిరెడ్డి ని పోలీస్ స్టేషన్ కీ తరలించి కేసు నమోదు చేసారని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పి



తెలంగాణ పత్రిక ( ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ):కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజు జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్. గారు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయానికి తాళం వేసిన యజమాని




అబ్దుల్లాపూర్ మెట్ జులై 07 (తెలంగాణ పత్రిక ):–అబ్దుల్లాపూర్‌మెట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి యజమని తాళం వేశాడు.2022 మార్చి నుంచి అద్దె చెల్లించడం లేదని చేసేది లేక తాళం వేసినట్లు ఆయన తెలిపారు.అద్దె చెల్లింపుల విషయమై డిస్ట్రిక్ట్ రిజిస్టార్ కు పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికి స్పందన లేదని ఓనర్ తెలిపాడు.తాళం వేస్తే అయినా తన అద్దె చెల్లిస్తారని చెప్పుకొచ్చాడు.

## ధర్మారంలో రోడ్డు ప్రమాదం





తెలంగాణ పత్రిక జూలై 7 ధర్మారం :ధర్మారం మండల కేంద్రంలో కరీంనగర్ – రాయపట్నం రహదారిపై పెట్రోల్ బంకు వద్ద ఈరోజు సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన మేడ వేణి చిన్నయ్య (68)అనే వ్యక్తి మృతి. చిన్నయ్య టీవీఎస్ ఎక్సెల్ పై పెట్రోల్ పోయించడానికి వెళ్తున్నాడు. ఎడమ వైపు నుంచి కుడి వైపు పెట్రోల్ బంక్ వైపుకు వెళుతున్న క్రమంలో కరీంనగర్ నుంచి మంచిర్యాల వైపు వెళుతున్న బొలెరో వాహనం అతివేగంగా ఎక్సెల్ ను ఢీ కొట్టి కొంత దూరం ఈడ్చి కెళ్ళింది. దీంతో తీవ్ర గాయాలపాలై తలకు బలమైన దెబ్బ తగిలి చిన్నయ్య అక్కడికక్కడే మరణించాడు. స్థానిక ఎస్సై లక్ష్మణ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కరీంనగర్ లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడు చిన్నయ్య మాజీ వైస్ ఎంపీపీ మేడవేణి తిరుపతి తండ్రి.

## రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు స్వీకారం






తెలంగాణ పత్రిక–భోత్ ఆర్సీ షేక్ షాకీర్ – జూలై 07 :– వరంగల్ నందు తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం నూతన కమిటీలో తెలంగాణ రాష్ట్ర సహాయ ప్రచార కార్యదర్శిగా రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాస్ చేతులమీదుగా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. రాష్ట్ర సంఘంలో నన్ను గుర్తించి బాధ్యతలు అప్ప చెప్పినటువంటి రాష్ట్ర అధ్యక్షులు జోరీ గల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గాజుల శేఖర్ రాష్ట్ర కోశాధికారి పాత కోటి ఉమా ప్రచార కార్యదర్శి పారసాని రమాకాంత్ కి అలాగే ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఊరే దినేష్ కి, కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు నాపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన పెద్దలకు నమస్కారాలు తెలియజేస్తూ మునుముందు కార్యక్రమాలలో పాలుపంచుకుంటానని తెలియజేస్తున్నాను.

### బండారు రమణ దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య



తెలంగాణ పత్రిక జూలై 7 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :నేడు ఖమ్మం మంచికంటి భవనం నందు ఏర్పాటు చేసిన నమస్తే తెలంగాణ ఫోటోగ్రాఫర్ మహేష్ తల్లి బండారు రమణ దశదిన కార్యక్రమానికి హాజరై, చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ %ఽ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్, మహమ్మద్ రఫీ, లింగనబోయిన సతీష్ మరియు తదితర నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ప్రాథమిక విద్యాలయాలను సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ కటారి రేవతి రావు

పెద్దపల్లి ప్రతినిధి జులై 7 ( తెలంగాణ పత్రిక ) : పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక విద్యాసంస్థలను రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ కటారి రేవతి రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో గల వంటశాలను వంటలు తరగతి గదులను క్షుణంగా పరిశీలించారు. తదుపరి వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను అత్యధికముగా చేర్పించావాలని తల్లిదండ్రులకు సూచించారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల లలో విద్యా కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి సబ్బు రాజ కుమారి సతీష్ అధ్యక్షతన పలు అభివృద్ధి పనులు జరగడం సంతోషకరమన్నారు. రాజకుమారి సతీష్ ల ప్రోద్బలం తోనే ఈరోజు ఈ కొత్త పల్లి ప్రాథమిక విద్యాసంస్థల సందర్శనకు రావడం జరిగిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారి విధి నిర్వహణలో చక్కటి ప్రతిభను కనబరుస్తూ విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణతో పాటు విద్యను బోధించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ గురువులను ప్రశంసించారు. చైర్ పర్సన్ రాజకుమారి సతీష్ అభ్యర్థన మేరకు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులతో మాట్లాడి సహకారం అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు.రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ కటారి రేవతి రావుకి వినతిపత్రం సమర్పించిన విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కానీ గ్రామ పరిధిలోని తెనుగువాడ ఎస్సీ కాలనీకి చెందిన విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం లేదన్నారు. ఉదాహరణ గతంలో దక్షిణ మధ్య రైల్వే గేటు మూసివేయకముందు పాత రహదారి ద్వారా విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలకు చేరుకునేవారు. కానీ ఇటీవలే దక్షిణ మధ్య రైల్వే వారి ఉత్తర్వులు మేరకు ఆ గేటు మూసివేయడం





ద్వారా రైల్వే వారి అండర్ బ్రిడ్జి కిందుగా వచ్చి పాఠశాలకు చేరుకునేసరికి సుమారుగా మూడు నాలుగు కిలోమీటర్ల దూరాన్ని భరించవలసి వస్తున్నదని దాని వలన తమ పిల్లలను పాఠశాలలో చేర్చడానికి పాఠశాల వదిలిపెట్టిన తర్వాత ఇంటికి తీసుకొని వచ్చు దానికి చాలా కష్టంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రవాణా సౌకర్యం ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో చేర్పించాలనుకుంటున్నారని తెలిపారు. దానివల్ల పాఠశాలలో సగానికి పైగా విద్యార్థిని విద్యార్థులు





తగ్గుతున్నారని చైర్ పర్సన్ రాజకుమారి సతీష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆవేదన వెలుబుచ్చారు. సంబంధిత జిల్లా కలెక్టర్ కి మీ ద్వారా ఈ సమస్యనుతెలియజేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ కటారి రేవతి రావు కు పేరెంట్ కమిటీ వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయినియులు యువ నాయకులు బాలసాని క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరతపై రైతుల ఆందోళన

★ సరిపడా ఎరువులు అందివ్వడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

★ రైతు సంఘం ఐక్యత కన్వీనర్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్

హుస్నాబాద్, జులై 7 (తెలంగాణ పత్రిక) :వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వ్యవసాయానికి వాడడానికి సరిపడా ఎరువులను అందివ్వడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని రైతు సంఘం ఐక్యత కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు సోమవారం స్థానిక రైతులతో కలిసి మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం డిఎపి, యూరియా సరఫరా ఆపడం రైతులను వంచించడమే అని దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం రైతులకు ఎటువంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టకుండా డి ఏ పి, యూరియా ఉత్పత్తి తగ్గించడం, సగానికి పైగా వివిధ రాష్ట్రాలకు కోత విధించడం తో రైతులు తీవ్ర



ఆందోళన గురి కావడం జరుగుతుందని ఆయన ఆరోపించారు . ఫర్టిలైజర్ షాపులలో రైతులు ఎక్కడ అడిగిన డి ఏ పి, యూరియా స్టాక్ లేదని, నానో డి ఏ పి యూరియా ఉన్నాయని చెప్పడం జరుగుతుందని, భూములు సారవంతమైన లక్షణాలు కోల్పోతున్నాయని, యూరియా ఎక్కువ వాడటం వల్ల క్షార భూములు అవుతున్నాయని , రైతులు యూరియ వినియోగం తగ్గించాలని, ఆ కారణంగానే ఉత్పత్తి తగ్గించమని చెప్పడం

జరుగుతుందని. ఈ విషయంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కి ముందే వ్యవసాయ అధికారులతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తే బాగుండేదని, సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 4, లక్షల ఎకరాలలో పత్తి, మొక్కజొన్నలు, వరి నాట్లు ఊపందుకున్న సందర్భంలో జిల్లా వ్యాప్తంగా 50 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు డిమాండ్ ఉన్న సందర్భంలో మోదీ ప్రభుత్వం ఈ రకంగా చేయడం రైతు ఐక్యత సంఘం పక్షాన సరైన పద్ధతి కాదని, కనీసం 75% ఎరువులు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వచ్చే విధంగా కేంద్ర మంత్రి బండి సంజయ్, స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యత సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, రైతులు దొంతర బోయిన ఐలయ్య, కాశ బోయిన ఓదయ్య, దొంతర బోయిన రాములు, కోయడ బాలయ్య, కాశ బోయిన మల్లయ్య, నరసింహాలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

★ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు కదం తొక్కాలి

★ సార్వత్రిక సమ్మెకు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు

★ భీమా సాహెబ్ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

హుస్నాబాద్, జూలై 07 (తెలంగాణ పత్రిక) :కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక,రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జులై 9 న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ గిరిజన హక్కులను కాపాడుకుందాం అనే డిమాండ్ తో గిరిజనులు పాల్గొనాలని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమా సాహెబ్,జిల్లా అధ్యక్షులు బోడ మోహన్ నాయక్ లు పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.కేంద్రం ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను కాలరాస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక హక్కులను సమాధి చేస్తూ మరోవైపు దేశ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా నూతన రైతు చట్టాలను ప్రవేశ పెడుతూ అంబానీ అదానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరుస్తోందని



ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానంగా చట్టాల్లో మార్పులు చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని

ప్రవేశపెట్టాలని నూతన పాలసీని రూపొందించిందని అన్నారు. బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కార్మికులు,శ్రామికులను బానిసలుగా మార్చే విధంగా పాలన కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది గిరిజనులు, దళితులు, బలహీనవర్గాలు, పేదలు ఆధారపడి జీవిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే కుట్రతో 2025 బడ్జెట్లో గతంలో ఎన్నడు లేని విధంగా కోత పెట్టిందని విమర్శించారు. తరతరాలుగా అటవీ, పోడు భూములు పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ గిరిజనులను అడవుల నుండి బలవంతంగా గెంటి వేసే విధంగా అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 పేరుతో తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో జీవో నెంబర్ 49 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వేలాది మంది ఆదివాసి గిరిజనులను అడవుల నుండి బలవంతంగా గెంటివేసేందుకు పూనుకుందని అన్నారు. భారత రాజ్యాంగంలో ఆదివాసి గిరిజనులకు ఉన్న హక్కులతో పాటు 5, 6 వ షెడ్యూల్ ప్రాంత హక్కులు, చట్టాలపై దాడిని తీవ్రతరం చేసిందని అన్నారు. శతాబ్దాలుగా ఆదివాసీ గిరిజనుల ఆచరిస్తూ వస్తున్న సంస్కృతి, ఆహార అలవాట్లు, ఆచారాలపై మూక దాడులు చేస్తూ న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక రైతు ప్రజా సంఘాలు జులై 9 న చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామాలు,మండలాలు, పట్టణాలు,జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రదర్శనలో గిరిజన హక్కుల సాధన కోసం గిరిజనులు, గిరిజన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.వో నెం.282 నువెంటనే రద్దు చేయాలి

పెద్దపల్లి ప్రతినిధి జులై 7 ( తెలంగాణ పత్రిక ) :పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.వో నెం.282 ను వెన్కక్కి తీసుకొని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాలు మరియు స్థాపనల చట్టం, 1988 లోని సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంల పని దినాన్ని 10 గంటకు పెంచుతూ జులై 5న జీ.వో. 282 విడుదల చేసి,10 గల పని దినాన్ని చట్టబద్ధం చేసింది. ఈ జీ.వో పెట్టుబడిదారులు, కార్పొరేట్ల సంస్థల ప్రయోజనాలు, లాభాల కోసమే ఉద్దేశించబడింది. ఈ జీ.వో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారని తెలిపారు.ఈ జీ.వోలో కార్మికుల రోజువారి పని గంటలను 8 గంల నుండి 10గంలకు పెంచింది. వారంలో 48 గంల పని దినం మించరాదని పేర్కొన్నది.అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలు మించకుండా ఉండాలని తెలిపింది. ఈ జీ.వో వల్ల సులభతర వ్యాపారంకు దోహదపడుతున్నది ప్రభుత్వం చెబుతున్నది.ఇది పెట్టుబడిదారులకు,కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్నదే తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చదన్నారు.కార్మిక రంగంలో సంస్కరణలు అమలు పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లు అమలు చేసేందుకు ఉవ్విళ్ళూరుతున్న సందర్భంలో ఆ లేబర్ కోడ్లో ప్రతిపాదించిన 10 గంల పని దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జీ.వో.282 రూపంలో



ముందుకుతీసుకరావడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు.జులై 9 దేశ వ్యాపిత సమ్మెకు సన్నద్ధం అవుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను మరింత రెచ్చగొట్టె విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జీ.వో నెం.282 తీసుకువచ్చి 8 గంటల పని 10 గంటలకు పెంచడం సరైంది కాదని వెంటనే జీ.వో నెం.282 ను వెనక్కి తీసుకుని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని

డిమాండ్ చేశారు..లేని పక్షంలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఐన్టియుసి జిల్లా అధ్యక్షులు భూమాల చందర్,ఐ ఐఫ్టియు జిల్లా అధ్యక్షులు ఇ నరేష్,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్,ఐ ఎఫ్ టి యు నాయకులు ఐ రాజేశం,ప్రసాద్,చింతల శేఖర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబం నుంచి గోల్డ్ మెడల్ వరకూ రత్నగిరి యువకుని ప్రతిభకు దక్కిన గౌరవం

**భీమదేవరపల్లి మండల ప్రతినిధి జూలై 7 (తెలంగాణ పత్రిక) :** గవర్నర్ జిష్ణు దేవ్ చేతుల మీదుగా పట్టా అందుకున్న రంజిత్ 387 మందికి పిహెచ్డి పట్టాల ప్రధానం, 373 మంది గోల్డ్ మెడల్స్ అందజేతకాకతీయ యూనివర్సిటీలో జరిగిన 23 వ స్నాతకోత్సవంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామానికి చెందిన చిట్టెంపల్లి రంజిత్ కుమార్ ఎం.ఏ పొలిటికల్ సైన్స్ విభాగంలో గోల్డ్ మెడల్ అందుకొని గ్రామానికే కాకుండా కాకుండా రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచాడు. రాష్ట్ర గవర్నర్ గారి చేతులమీదుగా ఈ గౌరవాన్ని అందుకోవడం విశేషం.పేద దళిత కుటుంబంలో పెరిగిన రంజిత్ చిన్నప్పటి నుంచే చదువుపట్ల ఆసక్తితో ముందడుగు వేశాడు. ఆయన




తండ్రి వంగర గురుకుల పాఠశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తుండగా, అనారోగ్య కారణంగా విధులకు దూరమయ్యారు. అప్పటి నుంచి తల్లి,
అన్న సహకారంతో రంజిత్ తన విద్యను కొనసాగించాడు.ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న రంజిత్, ప్రతికూల పరిస్థితుల్లో కూడా కృషి చేస్తే ఎలా ముందుకు రావచ్చో తన జీవితంతో నిరూపించాడు. ఆయనకు
గోల్డ్ మెడల్ లభించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, అభినందనలు వెల్లువెత్తించారు.
“కష్టపడితే సాధ్యం కానిది ఏదీ లేదు” అనే మాటకు సజీవ సాక్ష్యంగా నిలిచాడు రంజిత్.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 282 జీవోను, వెంటనే రద్దు చేయాలి

- ★ సిఐటియు జమ్మికుంట మండల కమిటీ
- ★ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో జీవో ప్రతులను దగ్ధం
- ★ నిరసన తెలిపిన, సిఐటియు మండల కమిటీ

**జమ్మికుంట జూలై 07 (తెలంగాణ పత్రిక) :** జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిరసన అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తున్న సందర్భంలో మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం, తెలంగాణ దుకాణాల మరియు స్థాపన లా చట్టం 1988, సెక్షన్ 16 ,17 లను 8 గంటల పని విధానాన్ని సవరిస్తూ 10 గంటలకు పెంచుతూ జీవో జారీచేయడాన్ని రాష్ట్ర కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఈ




జీవోను రద్దు చేయాలని లేనట్లయితే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని, ఇంతో ,అంతో కార్మికులకు లాభం చేసే చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక మార్లు కోట్లు తీర్పించినప్పటికీ కనీస వేతనాలు అమలు చేయకుండా పర్మినెంట్ పనిలో పర్మనెంట్ కార్మికుని నియమించకుండా పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సదుపాయాలు కార్మిక వర్గానికి అందించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతూ, కొత్తగా కార్మికులను కట్టు బానిసలు చేసేందుకు వ్యాపారవేత్తలకు పెట్టుబడుదారులకు వత్తాసు పలుకుతూ, ఉన్న చట్టాలను ఉంచకుండా సవరణల పేరుతోటి పెట్టుబడుదారులకు అనుకూలంగా సవరించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి కనీస పెన్షన్ ప్రతి కార్మికుడికి 60 సంవత్సరాలు నిండిన తర్వాత తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని. అలాగే అన్ని రంగాల కార్మికులకు పిఎఫ్ ఎస్ఐ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని రానున్న కాలంలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలన్నీ కలుపుకొని ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కన్నం సదానందం, పుల్లూరి రాములు, గడ్డం శోభన్, బండ సురేష్, ఎర్రం రాజు నవీన్, నాగరాజు ,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## 10న వాంకిడిలో ఏ”బుద్ధునితో నాప్రయాణం”

★ డా అంబేద్కర్ఏ నాటకం

**తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని వాంకిడి మండల కేంద్రంలో ముండే ప్రహ్లద్ ఫంక్షన్ హాల్ యందు ఈనెల 10న “ బుద్ధునితో నా ప్రయాణం “బిబి అంబేద్కర్ బినాటకం ప్రారంభించబడుతుందని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు మామూలు కార్ అశోక్ తెలిపారు. కావున బౌద్ధ ఉపాసిక ఉపాసక / అంబేద్కరియులు / బహుజన వాదులు /భావసారుప్యంగల బౌద్ధ అభిమానులు , మనందరి బాధ్యతగా గుర్తెరిగి బోధిసత్వ డా!! అంబేద్కర్ భారతదేశంలో బౌద్ధాన్ని తిరిగి పునరుద్ధరించంలోనే




నా శేషజీవితం అంకితం చేయదలుచూకున్నాను, అంటూ కార్యకర్తలకు తమ తమ బాధ్యతలను గుర్తుచేశారు.టైమ్స్ అఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో !“ విద్యకు బోధన ఎంత అవసరమో ,మతానికి ప్రసారం అంతే అవసరం”ఆప్రచారంలో భాగమే ,“ బుద్ధునితో నాప్రయాణం” లో “ 569 “ పేజీలు చదవలేకపోవచ్చు?పై నాటకం చూస్తే పై పుస్తకములులో ఉన్న సారాంశం,కళాకారులు,కళ్లకు అద్దినట్టుగా,నటనకు జీవం పోసి నృత్యాలతో ఆద్యంతం ఆహుతులను అలరిస్తూ నిజజీవిత ఇతి వృత్తాన్ని “ గ్రాఫిక్స్, గాసిప్స్ లేని గ్రేట్ నటాకాన్ని మనం తప్పనిసరిగా కుటుంబ సభ్యులతో కలిసి చూడాలని మనవి !
వారందరినీ ఆదరించాలి !!
అందుకు అందరు రావాలనీ అన్నారు

## “బుద్ధునితో నా ప్రయాణం” నాటకం మరియు వర్షవాస్ కార్యక్రమానికి మండల అధికారులకు ఆహ్వానం

**వాంకిడి జూలై 7 (తెలంగాణ పత్రిక):-** వాంకిడి మండల కేంద్రంలో ఈ నెల 10 న నిర్వహించే బుద్ధునితో నా ప్రయాణం అనే తెలుగు నాటకానికి హాజరు కావాలని వాంకిడి తహశీల్దార్ కవిత ,సి ఐ సత్యనారాయణ, ఎస్ ఐ ప్రశాంత్ గారిని సోమవారం బౌద్ధ మహాసభ సభ్యులు గౌరవంగా ఆహ్వానించారు. బుద్ధిని శాంతి మార్గాన్ని
ఈ ప్రపంచానికి కళ్ళ కు కట్టినట్టుగా “బుద్ధుని తో నా ప్రయాణ” అనే తెలుగు నాటకంను వాంకిడి లోని ముండే ప్రహ్లద్ ఫంక్షన్ హాల్ లో ఉచితంగా ప్రదర్శించబడుతుందని, భారతీయ బౌద్ధమహా సభ, అంబేద్కర్ యువజన మరియు





సిద్ధార్థ యువజన సంఘం వాంకిడి ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని ,బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమత సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి ,ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే తెలిపారు.
ఈ కార్యక్రమంలో బౌద్ధ సంఘం అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, వర్షవాస్ కమిటీ అధ్యక్షులు పాండుజి జాడే ,సంఘం నాయకులు రోషన్ ఉప్రే, ప్రతాప్, మనోజ్, జయరాం,దుర్గం దీపక్, స్వాగత్ ,మారుతి,ఇంద్రజిత్, సుదర్శన్ మరియు మహాత్మ గులాబ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి నేత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి

**తెలంగాణ పత్రిక జులై 7( ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** ఖమ్మం నగరం: ఖమ్మం రూరల్ మండలం తెలుగుదేశంపార్టీ కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ గౌడ్ అన్న కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి, సానబోయిన శ్రీనివాస్ గౌడ్, టీడీపీ కార్యకర్తలతో పాటు ఖమ్మం రూరల్ మండలం మొత్తం గడప గడపకు తిరిగి టిడిపి మద్దతుతో కాంగ్రెస్ ను గెలిపించాలని శ్రీనివాస్ గౌడ్ చేసిన శ్రమ వృధా కాలేదు మా గెలుపు కోసం తన కష్టం ఉందని మేము మరిచిపోలేనిదని అన్న కుటుంబాన్ని తప్పకుండా ఆదుకుంటామని రేపటి దశ దిన



కార్యక్రమాలు అన్ని నిర్వహించుకొని కలవండీ అంటూ కొంత ఆర్థిక సహాయం చేసినమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మృతుడు శ్రీనివాస్ గౌడ్ కు తన మండలంలో గడపగడప తెలుసని ప్రజలతో నిత్యం ఉండేవాడని, అటువంటి సీనియర్ నాయకుడిని టిడిపి పార్టీ కోల్పోయిందని బాధ తృప్త హృదయాలతో మంత్రి కి పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి కి సానబోయిన శ్రీనివాస్ గౌడ్ అన్న కుటుంబ ఆర్థిక పరిస్థితి నీ వివరించిన టిడిపి నేతలు కూరపాటి వెంకటేశ్వర్లు, కొండబాల కరుణాకర్, కేతినేని హరీష్, సుందరరామిరెడ్డి, కొప్పుల నాగేశ్వరరావు, మందపల్లి కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# ఉదారవాద రాజకీయాల అభివృద్ధి

- ★ శాస్త్రీయతను, లౌకిక తత్వాన్ని సోషలిస్టు భావాలను నష్టపరిచే వే... సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు
- ★ మార్క్సిస్టు పని విధానమే మానవాళికి పీడనానికి విముక్తి సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

**కూసుమంచి, జూలై 7 ( తెలంగాణ పత్రిక న్యూస్ ) :** ప్రపంచ వ్యాప్తం ఉధరవాద రాజకీయాలు అభివృద్ధి చెందితే శాస్త్రీయతను, లౌకిక తత్వాన్ని సోషలిస్టు భావాలను నష్టపరిచే వే అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో (పద్మా రెడ్డి భవన్) లో రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. భాగంగా మొదటి రోజు నున్న నాగేశ్వర రావు మాట్లాడుతూ.... ప్రపంచవ్యాప్తంగా మితవాద ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని ఇవి మానవాళికి నష్టం జరిగే విధంగా ఉన్నాయని ప్రస్తుత మానవాళికి ప్రస్తుతం మానవాళికి ఏది అవసరము అది కాకుండా గత చరిత్ర ఆధారంగా అధికారాలు నిర్వహించాలని చూస్తున్నాయని దానికి ఉదాహరణగా బిజెపి భారతదేశంలో పాత పద్ధతులు పాత సాంప్రదాయాన్ని ముందుకు తీసుకురాటానికి ప్రయత్నం చేస్తున్న ఆవేళలో భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి లౌకిక తత్వాన్ని సోషలిజం పదాన్ని తొలగించాలని పట్టు పట్టడం అందుకు ఉదాహరణ అని, ఇటువంటి ఉదారవాద రాజకీయ పార్టీలకు ఆలోచనలకు వ్యతిరేకంగా సిపిఎం కార్యకర్తలుగా, మార్క్సిస్ట్ అభిమానులుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమెరికా లాంటి దేశాలు ఈ సాంప్రదాయ ప్రభుత్వాలు కావాలని కోరుకుంటున్నయి. ఇజ్రాయిల్ కానీ, భారత కానీ, ఉక్రెయిన్ కానీ, సపోర్ట్ చేయడం వెనక తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఆ దేశాలలో సాంప్రదాయం పేరుతోటి మతాన్ని రెచ్చగొట్టే విధంగా యుద్ధానికి సహకరిస్తుందని తనకి నష్టం వచ్చేసరికి



పలుకుతుందని ఈ లోపు ఆయుధాలను అమ్ముకుంటూ సమూ చేసుకుంటున్నాను తన దేశంలో ఆర్థికంగా నష్టం జరుగుతున్నప్పుడు తన దేశంలో కూడా అమెరికా తర్వాతనే వేరే దేశం అని చెప్పే అమెరికా వివిధ దేశాలలో తన వ్యాపారం కొనసాగించడం కోసం తన దేశం ఎగుమతి చేస్తున్న వస్తువులపై తక్కువ పనులు చెల్లించే వరకు ఒత్తిడి చేస్తుందని అమెరికా దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై తక్కువ పనులు విధిస్తుందని దేశాల దీనికి భారతదేశం పూర్తిగా సహకరిస్తుందని, దీనిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.మార్క్సిస్టు పని విధానమే మానవాళికి పీడనానికి విముక్తి..సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,.ఈ దేశంలో మార్క్సిస్ట్ పార్టీ పని విధానం అమలు మూలంగానే ఈ దేశాలు పీడిత తాడిత ప్రజలకు విముక్తి చెందుతారని మార్క్సిస్టు వెలుగులోనే ఈ దేశంలో ఉన్న పెట్టుబడిదారులు మతోన్మాదులు ఎదుర్కోవటానికి సాధ్యమవుతుందని ని కాబట్టి కార్యకర్తలు అందరూ మార్చిస పార్టీ ఆలోచన విధానాన్ని పని విధానాన్ని అత్యంత ఉక్కు క్రమశిక్షణతో అమలు చేయాలని చెప్పేసి దాన్ని గ్రామస్థాయి నుంచి మొదలుపెట్టాలని అలా గ్రామస్థాయి నుంచి వచ్చింది బలమైనటువంటి రాజకీయ శక్తిగా ఎదుగుతుందని అలా కార్యకర్తలందరూ గట్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాజకియ శిక్షణ తరగతులను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, ఎడవల్లి రమణారెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు గన్య నాయక్, తాళ్లూరు వెంకటేశ్వరరావు, కర్ణ బాబు, గంగాధర్, రాధాకృష్ణ, చిట్టూరి వెంకటేశ్వర్లు, ఉపేందర్,హాళవత్ నరసింహ, ఎస్ కే బాబు, పడిశాల.శేషయ్య , గోపి వెంకన్న, జవ్వాజి శ్రీను, మండల పార్టీ కార్యదర్శులు, ఐద్వా సభ్యులు,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వట్టెంలా గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలులి



**వేములవాడ రూరల్, జూలై,07, తెలంగాణ పత్రిక :** వట్టెల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడిసె అరుణ్ కుమార్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి ఈ రోజుకి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మరియు ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించడం జరిగింది మందకృష్ణ 59 వసంతాలు పూర్తి చేసుకొని 60 వసంతంలో అడుగు పెట్టిన సందర్భంగా బర్త్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా మాజీ సర్పంచ్ గుడిసె విష్ణువర్ధన్, గుడిసె ఎల్లయ్య, గుడిసె సునీల్, మొగిలి కరుణాకర్ ,అశీల శేఖర్, ఏం రెడ్డి కనుక రెడ్డి, రమణారెడ్డి గుడిసె శ్రీకాంత్ ఎడెల్లి అంజయ్య, రావి, కంటి ప్రవీణ్, మంద కాశీరాం, దేవయ్య, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూనివర్సిటీ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్

**యాదాద్రి భువన ప్రతినిధి జులై 7 (తెలంగాణ పత్రిక) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 సంవత్సరానికి డిగ్రీ కోర్సుల ప్రవేశానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.ఆగస్టు 13 లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.అలాగే డిగ్రీ సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క ట్యూషన్ ఫీజు చెల్లించడానికి ఆగస్టు 13 వరకు చివరి అవకాశం ఉందని ఆయన తెలిపారు.మరింత సమాచారం కొరకు స్టడీ సెంటర్ ఇంచార్జీ బొజ్జ బాలయ్య సెల్ నంబర్ 9000 590545 ను సంప్రదించాలని ఆయన అన్నారు.



## బోర్లు వేసి నీరు ను అందించిన ప్రజా సేవకుడు బండి సంజయ్ కుమార్



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి : జులై 7 (తెలంగాణ పత్రిక) :** కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కొత్తపల్లి గ్రామం లో ముల్కనూర్ గ్రామం లో బోర్లు ఓపెన్ చెయ్యడం జరిగింది. భీమదేవరపల్లి మండలం మెట్ట ప్రాంతం కావడం వలన నీరు కొరత తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ సంక్షన్ చెయ్యడం జరిగింది వీటినీ ఓపెన్ చేసిన తదనంతరం మోదీ 11 సంవత్సరాల పాలనలో భాగంగా 11 మొక్కలు నాటినారు. ముల్కనూరులో గల బోరుబావిని గ్రామపంచాయతీ నల్ల కనెక్షన్స్ కి అటాచ్మెంట్ చేసి నీరు అందించడం జరిగింది. దీనికి సహకరించిన మల్కుమార్ గ్రామపంచాయతీకి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్, చిదురాల రమేష్,జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్, దొంగల వేణు, పోడేటి బిక్షపతి,మ్యకల రాజు, సిద్ధమల్ల రమేష్, దొంగల రాణా ప్రతాప్,మహిళా మోర్చా నాయకురాళు అంబిర్ కవిత, గిరబోయిన అరుణ, లక్కిరెడ్డి మల్లారెడ్డి, బొజ్జపురి పృథ్వీరాజ్, బైరి సదానందం,అలుగు భాస్కర్, గుంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని శేషుకి నగర్ గ్రామ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన

- ★ స్థానిక ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు
- ★ కోణంనేని సాంబశివరావుకు ధన్యవాదాలు తెలిపిన. కోఆప్షన్ సభ్యులు,కరిసే రత్నకుమారి

**కొత్తగూడెం ఆర్ సి జూలై 7 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన యం.యల్.ఎ. కూనం నేని సాంబ శివరావు కి, ధన్యవాదాలు తెలిపిన.మాజీ కో ఆప్షన్ కరిష ం ̷ త ̷ ు s ̷ ు వ ా రి . నిరుపేదలకు దేవుడు యం.యల్.ఎ కూనంనేని, మాకు ,గతం లో ఇళ్ల జాగలు ఇచ్చింది సారె ,ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి పేదల పెన్నిధి యం.యల్. ఎ కి కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే పేదలకు ఇళ్లు ఇవ్వాలి అని మంచి ఆలోచన చేసిన గౌరవనియుల్కైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. మంత్రులకు,ప్రభుత్వ అధికారులకు, కృతజ్ఞతలు తెలియ చేస్తున్న లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరినగర్ గ్రామ పంచాయితీ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులంధరు తెలియ చేస్తున్నారు , అలాగే వారందరి కళ్ళల్లో ఆనందం నింపిన వారందరి తరుపున కో ఆప్షన్ సభ్యురాలిగా అందరికీ ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను , మాజీ కో ఆప్షన్ కరిష రత్నకుమారి సి.పి.ఐ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## కప్పర్ల పీరీలను దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే

### గ్రామస్తులతో అలై బలై అంటూ దూల ఆడిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 07 :-** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని తాంసి మండలంలో 600 సంవత్సరాల చరిత్ర గల కప్పర్ల పీరీలను గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. గ్రామమంతా పండుగ వాతావరణంలో ఒకేచోట చేరి మొహారం పండుగను ఘనంగా నిర్వహించారు. పీరీల దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. స్థానికులతో కలిసి పీర్ల ఊరేగింపులో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు స్టెప్పులేశారు.

## పాల్వంచ లో పలు శుభకార్యాల్లో పాల్గొన్న

★ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**కొత్తగూడెం ఆర్సి జూలై 7 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో సోమవారం జరిగిన పలు శుభకార్యాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పాల్వంచ పట్టణం పరిధిలోని సీతారాంపట్నం, నివాసి,నామ వెంకటేశ్వర్లు,కౌసల్య, ల మనుమరాలు,నామ నవీన్,స్వప్న, దంపతుల,పుత్రిక,పుష్పాలంకరణ వేడుకల్లో,కొత్వాల, పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. కేతుపిఎస్. 5 శాలువ తో సత్కరించారు.
ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, నామ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నెపు ప్రభుకు భవన కార్మిక సంఘం జిల్లా పగ్గాలు

★ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో సమావేశం
★ రాష్ట్ర నాయకుల సమక్షంలో ఏకగ్రీవ ఎన్నిక



**రంగా రెడ్డి జిల్లా బ్యూరో, జూలై 7 (తెలంగాణ పత్రిక):**రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ–) అధ్యక్షుడిగా శంషాబాద్‌కు చెందిన అన్నెపు ప్రభు ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని ఏఆర్ దేవరాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రస్థాయి నాయకుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పళ్ల దేవేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పనుగంటి పర్వతాలు, ఇతర జిల్లా నేతలు,హాజరయ్యారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం అన్నెపు ప్రభు మాట్లాడుతూ"భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా చూస్తాను. కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పని చేస్తాను. ఈ బాధ్యత నా మీద పెట్టినందుకు నాయకత్వానికి కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.

## కుల మతాలకతీతంగా త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ మొహర్రం

★ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**కొత్తగూడెం ఆర్ సి జూలై 7 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కులమ తాలకతీతంగా త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ,మొహర్రం,అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాత పాల్వంచలోని,పీర్ల కొట్టం, వద్దజరిగిన, మొహర్రం,వేడుకల్లో,కొత్వాల,పాల్గొని ముస్లిం సోదరులకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం అమరవీరులను పెద్దలను స్మరించుకొనే పండుగ,పీర్ల పండుగ, అన్నారు. ఇస్లాంకు మూలమైన మానవతావాదానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్.కె. ఇమామ్, ఎస్.కె,ఉబేద్, ఎస్ డి కరీముల్లా,
ఎస్.కె నిజాముద్దీన్, ఎస్ కె అజ్మత్ అలీ, ఎస్.కె యాకూబ్ అలీ, ఎస్ కె గుమ్ము, ఎస్.కె నజీర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ వీఆర్వో ,వీఆర్ఏలకు మరొక అవకాశం ఇవ్వండి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 07 (తెలంగాణ పత్రిక) :**పూర్వ వీఆర్వోలు మరియు పూర్వ వీఆర్ఏలకు ఎలాంటి షరతులు లేకుండా గ్రామ పరిపాలన అధికారులుగా మరొక అవకాశం ఇవ్వండి అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ,నల్లగొండ జిల్లా నాయకులు మహమ్మద్ నజీర్ కలిసి విన్నవించడం జరిగింది. దానికి గాను మంత్రిసానుకూలంగా స్పందించి,ఇప్పటికే క్వాలిఫై అయిన 3500 మందికి గ్రామ పరిపాలన అధికారులుగా అవకాశం కల్పిస్తూ,పూర్వ గ్రామం రెవెన్యూ అధికారులు మరియు పూర్వ గ్రామ రెవెన్యూ సహాయకులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇందుకు గాను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో హరితహారం వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**తెలంగాణ పత్రిక జులై 7 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**
అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరితహారం వనమహోత్సవ కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలో జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు అటవీశాఖ పోలీస్ శాఖలతో పాటు పలు శాఖల అధికారులు కార్యక్రమంలో భాగమయ్యారు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో స్థానిక ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి మొక్కల పెంపకం ప్రాముఖ్యతను తెలియజేశారు విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రీన్ ఇండియా కలను నెరవేర్చే దిశగా ముందడుగు వేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించారు అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన హరితహారం పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి





ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి దానికి సంరక్షణ బాధ్యత తీసుకుంటే భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించగలమని పేర్కొన్నారు ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మక ప్లకార్డులు బాటిల్ గార్డెనింగ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎఫ్ఓ కే.దామోదర్ రెడ్డి ,
అశ్వారావుపేట,దమ్మపేట ఎఫ్ఆర్ఓ లు మురళీ ,శ్రీనివాసరావు ,రెండు మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది తహశీల్దార్ సీహెచ్వీ రామకృష్ణ ,మండల పరిషత్ ప్రత్యేక అధికారి పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ప్రదీప్ ,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ నాగరాజు ,
ఎంఈఓ పొన్నగంటి ప్రసాదరావు ,ప్రధానోపాధ్యాయులు పి.హరిత ,ఎన్.కొండలరావు ,భావ్ సింగ్ ,టి.సంగీత ,సీఐ నాగరాజు రెడ్డి ,అదనపు ఎస్ఐ వీ.రామ్మూర్తి ,
ప్రభుత్వ జూనియర్ కళాశాల ముస్లిం మైనార్టీ గురుకులం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు అల్లు అనిత ,తూము సంగీత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అభివృద్ధికి రాష్ట్ర సర్కార్ మొదటి ప్రాధాన్యం : జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 07 (తెలంగాణ పత్రిక) :**రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తుందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజు భువనగిరి జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ,కోటి మంది మహిళలు కోటీశ్వరులలుగా చేయాలన్న సంకల్పంతో స్వయం సహాయక సంఘాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జిల్లాలో కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళల బలోపేతానికి నూతన మహిళ సమాఖ్య భవనం కూడా నిర్మిస్తునామన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఈ సంబురాలను గ్రామలలో మహిళలకు వివరంగా వివరించాలన్నారు. గత సంవత్సరం మన మహిళా సంఘాల రుణాలు తీసుకోవడం మన జిల్లా టాప్ లో ఉందన్నారు. మీ గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చి కట్టుకోలేని పరిస్థితి ఉన్న





పేదలకి మహిళా సంఘాల తరుపున రుణాలు ఇప్పించి ఇళ్లు కట్టుకునే చిరకాల కోరికను నెరవేర్చాలన్నారు. త్వరలో మహిళా శక్తి కింద పెట్రోల్ బంకులు ఇస్తామన్నారు. బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను వృధా చేయకుండా వినూత్నంగా



ఆలోచించి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని మంచి లాభాలు పొందాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవంలో బాగంగా మండలం జిల్లా సమాఖ్య కార్యాలయంలో
జిల్లా కలెక్టర్ హనుమంతరావు మొక్క నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా వృక్షసంపద పెరుగుతుందని,మానవ మనుగడకు మొక్కలు ప్రాణాధారం అని జిల్లా కలెక్టర్ సందేశాన్నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధి కారి నాగిరెడ్డి,జిల్లా విజిలెన్స్ అధికారి ఉపేందర్ రెడ్డి, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్ , యం.పి.డి.ఓ ,యం.పి.ఓ,ఏ.పి.ఓ , జిల్లా సమాఖ్య కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**ధర్మసాగర్ జులై 7 (తెలంగాణ పత్రిక):** ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం సమీపంలో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎం ఆర్ పి ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమనికి ముఖ్యతిదిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి మండల ఇన్చార్జ్ విచ్చేసి మందకృష్ణ మాదిగ 60 వ జన్మదిన కేకును కట్ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగలలో ఎస్ సి వర్గీకరణ లేకపోవడం వలన తరతరాలుగా నష్టపోతున్నారని 1994 జులై 7 న ఎం ఆర్ పి ఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ స్థాపించారని 2000 సంవత్సరంలో వర్గీకరణ ను సాదించుకోవడం జరిగిందని 2000 నుండి 2004 నాలుగు సంవత్సరం వరకు ఎస్సీ వర్గీకరణ వల్ల 6000 వేల ఉద్యోగాలు సాధించుకోవడం జరిగిందని అన్ని ఉద్యోగాలు మాదిగలకు రావడన్ని జిర్ణించుకోలేని మాలలు సుప్రీం కోర్టులో స్టే వేయించి ఎస్సీ వర్గీకరణను నిలిపి వేయడం జరిగిందని మరల కృష్ణ మాదిగ



ఉద్యమాన్ని ముందుకు నడిపి 2025 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ ను సాదించుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ ఉద్యమం ప్రారంభం నుండి వర్గీకరణ అమలు అయినప్పటి వరకు ఎం ఆర్ పి ఎస్ ఉంద్యమంకు సహాయ సహకారాలు అందించిన అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను పత్రిక విలేకరులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు కొట్టె శంకర్ గొల్లపల్లి అనిల్ ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు వివిధ పార్టీలకు చెందిన నాయకులుబొడ్డు శోభ సోమయ్య బొడ్డు కుమార్ బొడ్డు లెనిన్ గుర్రపు ప్రసాద్ మంద ఆరోగ్యం నిమ్మ సుదర్శన్ రెడ్డి రొండిరాజు మాచర్ల రవి మీడియా మిత్రులు బొడ్డు కరియప్ప కొట్టె లెనిన్ పోలుమారి గోపాల్ గజ్జెల సుమన్ ఇమ్మడి కమలాకర్ ఇసంపల్లి రమేష్ కొట్టె శ్రీధర్ పోలుమారి ప్రఫుల్ చిట్యాల రమేష్ కర్ర రాజేశ్వర్ రెడ్డి మోరపల్లి సంజీవరెడ్డి బక్కెర మహేందర్ నక్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ల అధిక ఫీజు దోపిడిపై ఉక్కు పాదం మోపండి

★ పేద కుటుంబాలను పీల్చి పిప్పి చేస్తున్న ప్రైవేట్
★ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
★ అడ్డగోలు ఫీజు వసూళ్లను నియంత్రించాలి
★ సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన
★ కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్

**కొత్తగూడెం ఆర్సి జూలై 7 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ప్రైవేట్ స్కూల్స్ అధిక ఫీజు దోపిడీని అరికట్టాలని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్ అన్నారు. సోమవారం భద్రాద్రి కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు వినతిపత్రం ఇచ్చారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రతి సంవత్సరం లాగానే జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, కొత్తగూడెం మండలాల్లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయని చెప్పారు. పాఠ్యపుస్తకాలు, ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను అడ్డంగా దోపిడీ చేస్తూ.. వేలాది రూపాయలను అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్నట్లు మాకు సమాచారం




ఉందన్నారు. ఎల్కేజీ.నుంచి 5వ తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.35 వేలు వసూలు చేస్తున్నారని చెప్పారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి పుస్తకాల కోసం రూ.3వేల నుంచి రూ.6500 వరకు, యూనిఫాంకు రూ.5 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారని వెల్లడించారు. తల్లిదండ్రులు బిల్ అడిగితే బిల్లులు ఇవ్వకుండా ఆడిటింగ్ కు దొరకకుండా, తమవద్ద వున్న తాత్కాలిక బుక్కుల్లో వ్రాసుకుంటూ.. ఏజెన్సీ ప్రజలను నిలువునా దోచుకుంటున్నారని విమర్శించారు. జీఎస్టీ. బిల్లును మాత్రం ఇవ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయడం విచారకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు మండలాల్లోని ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని, ధన దాహార్తికి తమరు స్పందించి అడ్డుకట్ట వేయాలని కోరారు. విద్యార్థుల తల్లి తండ్రుల బలహీనతను ఆసరాగా తీసుకోని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. వీరిపై జిల్లా విద్యాశాఖ అధికారి, కమర్షియల్ టాక్స్ ఉన్నత అధికారులకు, ఆదాయ పన్ను శాఖ అధికారులకు తక్షణమే చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ను కోరారు. ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు న్యాయం చేయాలని అభ్యర్థించారు.
శ్రీ చైతన్య స్కూల్ లక్ష్మీదేవిపల్లి మండలం (ప్రశాంతి నగర్ గ్రామపంచాయితీ) నందు నిర్వహిస్తున్న సదరు బిల్డింగ్ ( జిం4) కు ఏజెన్సీ 1/70 ఏరియాలో ఇలాంటి అనుమతులు లేదన్నారు. ఏజెన్సీలో చట్టాలను ముల్లంగిస్తూ యధేచ్ఛగా విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని అన్నారు. కొన్ని విద్యా సంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా కనీసం షిఫ్టింగ్ పర్మిషన్ కూడా లేకుండా విద్యాసంస్థలను నడుపుతున్నారని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, భారతీయ గోర్ బంజారా జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నాయక్, ప్రసాద్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలోని స్మశాన వాటిక భూమిని కాపాడండి

★ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం
★ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వద్లూరి కిషోర్

**జమ్మికుంట జూలై 07 (తెలంగాణ పత్రిక) :**జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండే హిందూ స్మశాన వాటిక దారిని కబ్జా చేసిన ఎం ప్రకాష్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వద్లూరి కిషోర్ సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి అవినీతి పత్రం ఇవ్వడం జరిగింది.



ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 793/ఎ/2,793/బి గల భూమిలోని ప్రభుత్వం హిందూ స్మశాన వాటిక ను నిర్మించడం జరిగినది. ఇట్టి భూమికి దారి మెయిన్ రోడ్ నుంచి లోపలికి వెళ్లే విధంగా ఉండేదానీ ఆ యొక్క దారిని ప్రకాష్ రెడ్డి తన
రాజకీయ పలుకుబడిన ఉపయోగించి కబ్జా చేశారని దీనివలన ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ దారి లేకపోవడం వల్ల మళ్లీ వేరే దారి నుండి రావడం పట్టణ ప్రజలకు చాలా దూరం అవుతుందని అన్నారు. గతంలో ఈ ప్రకాష్ రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని కబ్జా చేసి అక్కడ ఇల్లు నిర్మించారని ఈయన రాజకీయ డబ్బు పలుకుబడితో ప్రభుత్వ భూమిలను కబ్జాలు చేస్తున్నారని కావున ఆయనకు సంబంధించిన భూములపై విచారణ చేసి ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- ★ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ★ జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి





**సదాశివపేట, జులై 7, (తెలంగాణ పత్రిక ) :**కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను నిర్వీర్యం చేస్తుందని, ప్రైవేట్ మోటర్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కష్టజీవులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారుఈరోజు సమ్మె జయప్రదం కోసం సదాశివపేట పారిశ్రామిక ప్రాంతం గుండా అన్ని కంపెనీలు తిరుగుతూ ఆటో ప్రచార జాత నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఈ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు కార్పోరేట్ సంస్థలకు లాభాలు వచ్చే విధంగా విధానాలను రూపొందిస్తుంది అన్నారు ఎనిమిది గంటల పని స్థానంలో పన్నెండు గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చి మార్చింది అన్నారు, అంబానీ, ఆదాని, బడా కార్పొరేట్ కంపెనీల లాభాల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు దేశంలో పేదరికం అత్యంత ధమనియా పరిస్థితుల్లో ఉంది అన్నారు ఇప్పటికీ ఇంకా 67% మందికి పౌష్టికాహారం అందడం లేదు అన్నారు రాజ్యాంగంలో కల్పించిన ప్రాథమిక హక్కులను ఈ ప్రభుత్వం రాజ్యాంగ యంత్రంతో ప్రజలను భయపెట్టి హక్కులను కాలరాస్తుంది అన్నారు ప్రశ్నించే వారిని దేశద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులకు కేరళ తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా ఈ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంపద సృష్టించే కార్మికులు వారి హక్కులను నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వం తీవ్రమైన ప్రయత్నం చేస్తుంది అన్నారు కార్మిక హక్కుల కోసం శ్రమజీవుల రక్షణ కోసం ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటి యూనియన్ నాయ కులు నీల మల్లేశం ఎండి హాజీ

శ్రీనివాస్ ఇబ్రహీం నజీర్ ము నీర్ స్వామి ప్రవీణ్ నర్సింలు ఖదీర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములను కాపాడే దిశగా తాసిల్దార్

- ★ దమ్మపేట మండలంలోని ముష్టిబండ రెవెన్యూ పై నిఘా?
- ★ మంత్రి అనుచరులు ఉన్న తగ్గేది లేదంటున్న యంత్రాంగం
- ★ గ్రామంలోని 114 సర్వేనెంబర్ పై నిఘా పెంచిన శాఖ
- ★ ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం !.... తాసిల్దార్ భగవాన్ రెడ్డి
- ★ ఆక్రమణ భూముల స్వాధీనం వ్యాఖ్యలపై హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు









**అశ్వారావుపేట జులై 7 (తెలంగాణ పత్రిక) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండల లోని ముష్టిబండ ప్రభుత్వ భూములపై స్థానిక రెవెన్యూ శాఖ కాపాడే దిశగా అడుగులు వేస్తుంది. మంత్రి అనుచరులు ఉన్న తగ్గేది లేదంటూ యంత్రాంగం పనులు చూస్తుంటే 114 సర్వే నెంబర్లు ఉన్న సర్కారు భూములన్నీ స్వాధీనం చేసుకునే ఆక్రమ దారులను ఖాళీ చేయించే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదంటూ సాక్షాత్తు తాసిల్దార్ భగవాన్ రెడ్డి గ్రామస్తులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముష్టిబండ రెవెన్యూ పరిధిలోని 114 సర్వే నెంబర్లు సుమారు 2000 ఎకరాల భూమిలో కేవలం 600 ఎకరాల మాత్రమే అసైన్మెంట్ భూమిని గతంలో ఉన్న కొందరు అధికారులు గుర్తించడం జరిగిందని ఇటువంటి భూమిలో కబ్జా చేసిన ఖత్తర్ చొక్కాల దారులకు (బడా బాబులు) కేసులు ఇవ్వటం జరిగిందని వారిపై కేసులు సైతం నమోదు చేయటం జరిగిందని ఇటువంటి భూములను త్వరలో కబ్జాకోరుల చెరసాల నుండి విముక్తి కలిగిస్తామని తాసిల్దార్ చెప్పటం మండలంలోని గ్రామస్తులు వర్షం వ్యక్తం చేస్తున్నారుమంత్రి అనుచరులు ఉన్న తగ్గేది లేదు..... తాసిల్దార్ భగవాన్ రెడ్డి !దమ్మపేట మండలంలోని ముష్టిబండ రెవెన్యూ పరిధిలో 114 సర్వే నెంబర్లు 2000 ఎకరాల భూమి కలిగి ఉందని కేవలం 600 ఎకరాల భూమి మాత్రమే రెవెన్యూకు సంబంధించిన భూమిని ముష్టిబండ గ్రామం ఏజెన్సీ పరిధిలోకి వస్తుందని ఇట్టి ప్రాంతంలో అట్టి భూములపై ఎస్టి కమ్యూనిటీ కలిగిన వారు వ్యవసాయం కొనసాగించుకుంటే వారిపై ఎలాంటి చర్యలు ఉండవని గిరిజనేతరులు అట్ట భూములను స్వాధీనం చేసుకొని వాటిని వ్యవసాయ భూములుగా మార్చేందుకు ప్రయత్నం చేశారని మా దృష్టికి కూడా వచ్చిందని వాటిని స్వాధీనం చేసుకొనుటకు పార్టీ సమయం కావాలని ఇప్పటికే అట్టి భూములపై నిఘా పెట్టడం జరిగిందని వాటిలో కొందరు మంత్రిగారి అనుచరులు ఉన్నారని తెలిసిందని అట్టే భూములను ఎవరైనా సరే ఆక్రమించుకున్నట్లయితే ఉపేక్షించేది లేదంటూ తేల్చి చెప్పటంపై గిరిజన సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నాయి.సర్కార్ భూముల స్వాధీనంపై గ్రామస్తులు హర్షం!మండలంలోని ప్రభుత్వం భూములు మరియు చెరువుల సైతం కబ్జాకోరుల లో చిక్కుకొని కనుమరుగయ్యే దిశలో ఉన్నాయని వీటిని కాపాడేందుకు రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోవడం దమ్మపేట మండల ప్రజలు చేసుకున్న అదృష్టమని ఎంతోమంది అధికారులు ఇప్పటివరకు తాసిల్దార్ విధులు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం భూములను కాపాడే దిశగా ప్రయత్నం చేయలేదని తెలంగాణ పత్రికలో కథనాలకు అధికార యంత్రాంగంలో కదిలికలు వచ్చినట్లు తెలుస్తుందని అలాగే ప్రస్తుతం ముష్టిబండ రెవెన్యూ పరిధిలోని ఉన్న 114 సర్వే నెంబర్ పై దృష్టి పెట్టడం అలాగే మండలంలోని మరికొన్ని సర్వే నెంబర్ల పై కూడా దృష్టి పెడితే ప్రభుత్వం భూమి సెంటు భూమి కూడా కబ్జా గురి కాకుండా ఉంటుందని ఇటువంటి అధికారులు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా పై స్థాయి అధికారులు సైతం వీరికి సహకారాలు అందిస్తే మంత్రి అనుచరులని తేడా లేకుండా సర్కార్ భూములను కాపాడతారని దమ్మపేట మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వార్షికోత్సవం సంబరాలు

- ★ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు..
- ★ సామాజిక న్యాయం వెనుకబడిన వర్గాల అభివృద్ధికి
- ★ఎమ్మార్పీఎస్ సేవలు ప్రశంసనీయం..
- ★ఎమ్మార్పీఎస్ నాయకులు మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య..





**హుజురాబాద్ జూలై 07 (తెలంగాణ పత్రిక) :**హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31 వ వార్షికోత్సవం సందర్భంగా, బోయిని సమ్మయ్య మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో, ఎమ్మార్పీఎస్ నాయకులు బోయిని సమ్మయ్య జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మరియు మహా కల ప్రదర్శన నిర్వాహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ హాజరయ్యారు. తదనంతరం పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలు చాలా ఘనంగా జరుపుకున్నారు. కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి యం.ఆర్.పి.ఎస్. చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు అంబాల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ కోరపల్లి గిరవేన ఓదెలు, వెంకటేశ్వర్ల పల్లి ఉపసర్పంచ్ పోల్సాని శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ బండారి రాజకుమార్, బుడగ జంగం జిల్లా నాయకులు రేపెల్లి వెంకటేష్, నేతకాని సంఘం నాయకులు కొండు బిక్షపతి, హమాలి సంఘం నాయకులు బండారి శ్రీధర్ , బిజెపి నాయకులు రెంటాల మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘం కొత్తగట్టు సంపత్ , మైనారిటీ నాయకుడు ఎండి రహీం, యాదవ సంఘం అధ్యక్షులు గిరవేన సతీష్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని అంకుస్ మాట్ల సంజీవ్ కుమార్, నాగిళ్ల ఓంకార్, గాజుల అర్జున్, పుల్లూరి రాజు, అన్ని సంఘాల నాయకులు మరియు అన్ని పార్టీ లా నాయకులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో ఎంఆర్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్



**జహీరాబాద్ ప్రతినిధి జూలై 7 (తెలంగాణ పత్రిక) :**జహీరాబాద్ పట్టణ కేంద్రంగా అబ్రహం మాదిగ సమన్వయంతో ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో స్థానిక రాభసా గృహం నందు మరియు కోహీర్ మండలంలో వెంకటాపుర్ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు రవికుమార్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జ్యోతి పండాల్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో జ్యోతి పండాల్ మాట్లాడుతూ భారతీయ సామాజిక ఉద్యమాల చరిత్రలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం చారిత్రాత్మకమైనదనీ సామాజిక విప్లవాల సూర్యుడుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ యుగ పురుషుడుగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు సామాజిక న్యాయం పునాదిగా ముప్పై ఏళ్ల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని అన్నారు మాదిగ జాతికి ఆత్మ గౌరవ ప్రతీకగా

భారతీయ సమాజంలో నిలిచిపోయారని కొనియాడారు వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు మందకృష్ణ పోరాటాన్ని గుర్తించి ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత బిజెపికె దక్కుతుందని అలాగే వారి పోరాటానికి గుర్తుగా పద్మశ్రీ అవార్డుతో వారిని సత్కరించిన ఘనత కూడా బిజెపికె దక్కుతుందని జ్యోతి పండాల్ అన్నారు అలాగే అక్కడికి వచ్చిన పెద్దలు ఎమ్మెల్యే మాణిక్ రావు మరియు మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నరోతం వివిధ పార్టీ నాయకులను మరియు జ్యోతి పండాల్ నీ సన్మానించడం జరిగింది

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం ఒకే రోజు కావడంతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు ఎమ్మార్పీఎస్ టీం మరియు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**సంగారెడ్డి జూలై 7 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గంగారం గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సత్తయ్య సోమవారం పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గంగారం గ్రామంలో 44 మంది కూలీలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. వన మహోత్సవం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీఓ వీరప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, కార్యదర్శి మంజుల పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 7 ( తెలంగాణ పత్రిక ) :**కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవాలకి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు వాకిడి శ్రీహరి పొన్నం ప్రభాకర్ ని స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించారుఈ కార్యక్రమంలో సహచర శాసనసభ్యులు రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రుణాల రికవరీలో ఉత్తునూరు సొసైటీ ప్రథమ స్థానం



**ఎల్లారెడ్డి, జులై7(తెలంగాణ పత్రిక):**రుణాల రికవరీలో సదాశివనగర్ మండలం ఉత్తునూరు ప్రాథమిక సహకార సంఘం ప్రథమ స్థానంలో నిలిచిందని సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రావు తెలిపారు. మార్టిగేజ్(ఎల్టీ) లోన్ల రికవరీలో 5వ స్థానంలో ఉందని వెల్లడించారు.లోన్ల రికవరీలో ప్రథమ స్థానం సాధించిన సహకర చైర్మన్ ప్రభాకర్ రావును,సిఈఓ నైమోద్దీన్,సిబ్బంది శివాజీరావును కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంతోష్ పాటిల్,నరేందర్,వీరన్న,నరేష్ గౌడ్, ముత్తయ్య,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## “ వనమహోత్సవ స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**ఎల్లారెడ్డి, జులై7(తెలంగాణ పత్రిక) :**సదాశివనగర్ గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రదేశాన్ని సదాశివనగర్ ఎంపీడీఓ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వనమహో త్సవంలో భాగంగా ప్రతి ఇంటికీ ఆరు మొక్కలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.ప్రభుత్వ భవనాలు,కమ్యూనిటీ స్థలాలు,రైతుల పొలాలు,చెరువుల గట్లపై మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో మండల ప్రణాళిక అధికారి సురేందర్ రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోదాడ : జూలై 07 (తెలంగాణ పత్రిక) :**ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఏర్పాటు చేసినటు వంటి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి,గుడిబండ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సోమపంగు గాంధీ లు మాదిగ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమాటి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ జీవితం పోరాటాల జీవితం తాను 30 సంవత్సరాల ఉద్యమం చేసి అనుకున్న లక్ష్యం చేరుకున్నారని నమ్ముకున్న ఆశయం కోసం పదవులకు బెదిరింపులకు లొంగలేదని కొనియాడారు. భారతదేశంలో మొట్టమొదట ఎస్సీ వర్గీకరణ చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రఫీ, మాజీ సర్పంచ్ ఎరగాని లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు పులి రాజారావు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు వంశి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ సెక్రెటరీ పులి తిరుపతి బాబు, పులి గామయ్య, ఎండి హసన్అలి, గుడిబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పీర్ల పండుగ సంబరాలు



**తుర్కపల్లి జులై 7 (తెలంగాణ పత్రిక ) :**తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున ఘనంగా పీరిల పండగ సంబరాలు జరుపుకున్నారు. కుల మాతాలకతీతంగా జరిగే పీర్ల (మొహరం) పండుగను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముజ్జవర్ గౌస్ మాట్లాడుతూ శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మొహరం పండుగను జరుపుకుంటరని, పది రోజులపాటు నిర్వహించే ఈ పండుగలో ప్రతిరోజు ఊదుపోగలు దప్పుమోతలతో అసైదులా అసైదులా అంటూ ఆల్వ ఆడుతూ పీరిలను ఊరేగింపు చేస్తారన్నారు. అగ్నిగుండంలో పీరీలను ఎత్తుకొని దప్పుల మోతల నడుమ గుండం లోనికి దూకుతాతన్నారు .ఈ కార్యక్రమంలో పీర్ల కొట్టం సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలో విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

★ ఎంఐఎం మండల అధ్యక్షులు షైక్ రబ్బానీ



జహీరాబాద్ ప్రతినిధి జులై 7(తెలంగాణ పత్రిక) :ప్రైవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టం అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఝరాసంగం ఎంఐఎం మండల అధ్యక్షులు షైక్ రబ్బానీ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు తమ ప్రారంభ స్థాయిలో 25% సీట్లను బలహీన వర్గాల పిల్లల కోసం ఉచితంగా కేటాయించాలని ఇది 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరికీ ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించా లని అన్నారు

విద్యా హక్కు చట్టం (ఆర్టీఇ) 2009 ప్రైవేట్ పాఠశాలలు

ఆర్టీఇ చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు తమ ప్రారంభ స్థాయి తరగతుల్లో 25% సీట్లను బలహీన వర్గాల పిల్లలకు కేటాయించాలని అన్నారు ఈ సీట్లలో పిల్లలకు ఉచితంగా విద్యను అందించి పాఠశాలలు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాంలను కూడా అందించాలని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుండి ఎలాంటి ప్రవేశ రుసుములు లేదా వార్షిక రుసుములు వసూలు చేయకూడదని అన్నారు చట్టం పొరుగు పాఠశాలలను కూడా ఏర్పాటు చేయాలని నిర్దేశిస్తుంది ప్రతి పిల్లవాడు తమ ఇంటికి దగ్గరగా ఉన్న పాఠశాలలో చదువుకునే అవకాశం కల్పించాలని అన్నారు ప్రైవేట్ పాఠశాలలు ప్రవేశాల కోసం పిల్లలను స్క్రీనింగ్ చేయడం లేదా క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయడం చట్టవిరుద్ధమని ప్రైవేట్ పాఠశాలలు ఈ చట్టాన్ని అమలు చేయడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వాలు ప్రైవేట్ పాఠశాలలకు నిధులు సమకూర్చాలి తద్వారా వారు ఉచిత విద్యను అందించగలరని ప్రభుత్వాలు విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయాలని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కోరుతున్నాయి, తద్వారా వారు తమ పిల్లల విద్య కోసం ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ఆర్టీఇ చట్టం ప్రైవేట్ పాఠశాలలు పిల్లలను వివక్షత లేకుండా చేర్చుకోవడానికి వారి విద్యకు హామీ ఇవ్వడానికి ఉద్దేశించబడిందని ఈ చట్టం అమలులో ప్రభుత్వాలు ప్రైవేట్ పాఠశాలలు రెండు బాధ్యత వహించాలని అన్నారు.ప్రభుత్వాలు నిధులు అందించడం ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు సహాయం చేయాలని తద్వారా విద్యార్థుల హక్కులను కాపాడడానికి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయవచ్చని అన్నారు

# ఈనెల 13, 14న గద్వాలలో జరిగే ఆవాజ్ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

★ ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు




యాదాద్రి జిల్లా భువనగిరి జులై 7( తెలంగాణ పత్రిక) :సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో ఆవాజ్ జిల్లా కమిటీ సమావేశం ఎండి పాషా గారి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆవాస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ అవాజ్ సంఘం మైనార్టీల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడమే కాకుండా మైనార్టీల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాట నిర్వహిస్తుందని మైనార్టీలలో అక్షరాస్యత వారి సామాజిక అసమానతలు రూపుమాపే విధంగా ఆవాజ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మైనార్టీలపై కక్ష సాధింపు చర్యలతో నిరంతరం వారిపై అణిచివేత కొనసాగిస్తుందని బిజెపి అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాలలో మైనార్టీల ఇండ్లపై బుల్డోజర్లు నడిపిన చరిత్ర బిజెపికి ఉందని మైనార్టీలను భయభ్రాంతులను గురిచేసి ఈ సమాజంలో రెండవ తరగతి పౌరులుగా చూస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాలానికి వ్యతిరేకంగా ఆవాజ్ నిరంతరం పోరాటం నిర్వహిస్తుందని దేశంలో ప్రజల మధ్య సోదర భావం పెరగాలంటే ఈ దేశానికి లౌకికవాద ప్రజాస్వామ్య మార్గమని దీని కోసం ఆవాజ్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. మైనార్టీలపైతప్పుడు ప్రచారాలు చేసే బిజెపి పాలకులు మైనార్టీ స్థితిగతులపై అధ్యయనం చేసిన జస్టిస్ సచార్ కమిషన్ తమ నివేదికను ప్రవేశపడుతూ దేశంలో మైనార్టీల పరిస్థితి దళిత గిరిజనుల పరిస్థితుల కంటే దీనంగా ఉన్నాయని వారి అభివృద్ధి కోసం అనేక సూచనలు చేసినప్పటికీ ఈ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి పాలకులు గత 11 సంవత్సరాలుగా మైనార్టీల బతుకులు మారే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పైగా మైనార్టీలపై మూక దాడులకు పాల్పడే విధంగా కొన్ని వర్గాలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు .దేశం అభివృద్ధి చెందాలంటే దేశంలోని ప్రజల మధ్య ఐక్యత సోదర భావం ఉండి ముందుకు కదిలినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అలా కాకుండా దేశంలో ఉన్న 20 శాతం మంది మైనార్టీల జీవన ప్రమాణాలు అట్టడుగున ద్వీగజారిపోయి దేశం అభివృద్ధి చెందినప్పటికీ అది వికలాంగత్వమే అవుతుందని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని అన్నారు .

గద్వాలలో జరుగుతున్న ఆవాజ్ 3 వ రాష్ట్ర మహాసభలలో దేశంలో పెరిగిపోతున్న విద్వేషాలు మైనార్టీలపై జరుగుతున్న దాడులు లౌకికవాదానికి ఎదురవుతున్న సవాళ్లు ప్రజాస్వామ్య పరిరక్షణ లాంటి అంశాలపై అనేక చర్చలు జరుగుతాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కె లతీఫ్ ,తుర్కకాశిల సంఘం రాష్ట్ర నాయకులు షేక్ ఇమాంపాషా, ఆవాజ్ జిల్లా నాయకులు మీర్ యూసుఫ్ అలీ, ముక్తార్ హుస్సేన్ ,ఎండి జహీర్, ఎండి సాజిద్, ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బలమైన మనస్సు, సురక్షిత నిర్ణయాలు తీసుకోవాలి

★ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి
★ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి డిసిపి సెంట్రల్ జోన్ శ్రీవల్లి
★ జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహణ
★ సమయం చాలా విలువైనది..వృధా చేసుకోవద్దు..
★ సేఫ్టీ క్లబ్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి.
★ డ్రగ్స్ రహిత జిల్లాగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాలి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి










సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 07తెలంగాణ పత్రిక :

రోల్ మోడల్ కావాలంటే లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ దూరంగా ఉండాలని, మంచి మార్గం వైపు నడవాలని విద్యార్థులకు హితబోధన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సఫలత అనే విషయం అందరికీ ఒకేసారి రాదు అని, ప్రయత్నం చేయడమే విజయానికి మార్గం అని చెప్పారు.ఏదైనా ఒక తలుపు మూసుకుపోతే,ఇంకొక తలుపు తప్పకుండా తెరుచుకుంటుందని,ఎలాంటి ఒత్తిడికీ మానసిక ఆరోగ్యం తక్కువ చేయకండి. డ్రగ్స్‌లాంటి చెడు అలవాట్ల వైపు పోకండి,అని హితవు పలికారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏవీ కళాశాల పూర్వ విద్యార్థులే, ఆయన మాదకద్రవ్యాల వాడకంతో సంబంధం లేకుండా,ఆరోగ్యంగా ఉండేందుకు ఫుట్‌బాల్ ఆడతారని ఉదాహరణగా చెప్పారు. విద్యార్థులు పాజిటివ్ రోల్ మోడల్గా మారాలని పిలుపునిచ్చారు.ఏవీ కళాశాల, హైదరాబాద్ సిటీ పోలీస్ సంయుక్తంగా నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలనపై చేపట్టిన కార్యక్రమంలో డిసిపి సెంట్రల్ జోన్ శ్రీవల్లి తో కలిసి కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు. ఏవీ ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాల, హైదరాబాద్ సిటీ పోలీస్ సంయుక్తంగా విద్యార్థుల భద్రత,మానసిక ఆత్మబలాన్ని పెంపొందించే ఉద్దేశంతో బలమైన మనస్సు సురక్షిత నిర్ణయాలుఅనే కార్యక్రమాన్ని కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు.డ్రగ్స్ తాత్కాలిక ఆనందాన్ని కలిగించవచ్చు కానీ దీర్ఘకాలికంగా ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం అని వివరించారు.సముచిత సమాచారం, జ్ఞానంతో విద్యార్థులను శక్తివంతులుగా మార్చేందుకు,వారు పాజిటివ్ మార్పుకు దోహదపడే విధంగా సహాయ పడతుందని చెప్పారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాల గురించి వివరంగా చెప్పారు. డ్రగ్స్‌తో సంబంధం పెట్టుకోవడం భవిష్యత్తుకు పెద్ద ప్రమాదమని హెచ్చరించారు. డీసీపీ సెంట్రల్ జోన్ శిల్పావల్లి మాట్లాడుతూ విలువైన జీవితం,భద్రత, సానుకూల జీవిత దిశగా ప్రయాణం చేసేందుకు మంచి లక్ష్యాన్ని ఎంచుకోవాలని,చెడుకు దూరంగా ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా

ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చు కోవాలని సూచించారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులంతా డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రమాణం చేశారు,వారు నిషేధిత పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా నిలబడతామని,ఆరోగ్యకరమైన జీవనాన్ని స్వీకరిస్తామని ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (హైదరాబాద్ జోనల్ యూనిట్) ఆశిష్ చక్రవర్తి,డి-అడిక్షన్ థెరపిస్టు డాక్టర్ దేవికా, ప్రిన్సిపాల్ డాక్టర్.రాజలింగం,వైస్ ప్రిన్సిపల్ పద్మ,పీజీ డైరెక్టర్ గోపీ కృష్ణ,ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు, కళాశాల,పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పంటకు కరెంట్ షాక్ కొత్తపేటలో కరెంట్ సిబ్బంది నిర్లక్ష్యంతో రైతు ఆశ్రఫ్ నష్టాల్లోకి

★ మొలకలు రాక ఆరు నెలల వరి పంట మట్టికరిపోయింది
★ "కరెంట్ లేక సాగు ఆగింది.. ప్రభుత్వమే చెప్పాలి మేమేమి చేయాలో!" బాధిత రైతు





కేశంపేట, జూలై 7 (తెలంగాణ పత్రిక):రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో కరెంట్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం రైతుకు తీరని నష్టం మిగిలించింది. సోమవారం ఉదయం నుంచి పంట పొలానికి కరెంట్ అందకపోవడంతో, రైతు ఆశ్రఫ్ సాగు చేసిన వరి మొలకలే రాలక పంట మొత్తం నాశనమైంది."మొలక దశలో నీరు లేకపోతే పంట బ్రతకదు. కరెంట్ లేక సాగే ఆగిపోతుంది. చెప్పినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించకపోతే మేం ఎవరిని నమ్మాలి?" అంటూ రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.
లైన్‌మన్‌కు, ఇతర సిబ్బందికి ఫిర్యాదు చేసినా, "సాంకేతిక సమస్య" అంటూ చలానా తీరుగా సమాధానమిచ్చారని చెప్పారు. అధికారుల నిర్లిప్తత వల్లే ఆరు నెలల కష్టానికి కూలిన పంట రూపంలో సమాధి ఏర్పడిందని అన్నారు.ఆగ్రహానికి లోనైన రైతు ఆశ్రఫ్ కేశంపేట కరెంట్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు."రైతు మేలు అంటూ మాటలు చెబుతారు... కానీ కరెంట్ వంటి కనీస సౌకర్యం కూడా సమయానికి ఇవ్వలేకపోతే రైతుకు జీవితం మిగులుతుందా?" అంటూ నిలదీశారు.జవాబుదారీగా వ్యవహరించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

★ యజమానులపై కేసు నమోదు



కోటగిరి తెలంగాణ పత్రిక జులై 7 :కోటగిరి ఉమ్మడి మండలంలోని అక్రమ ఇసుక తరలిస్తున్న ఏడు ఇసుక ట్రాక్టర్లు ఒక ఖాళీ ట్రైలర్ ను పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్ల పై యజమానులపై రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. మండలంలోని అక్రమంగా ఇసుక నడిపిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సునీల్ హెచ్చరించారు.

# సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి శిబిరానికి విశేష స్పందన

★ మూడవ రోజూ శిబిరానికి భారీగా హాజరైన ప్రజలు
★ ఉచిత కంటి పరీక్షలు, అద్దాల పంపిణీ, శస్త్రచికిత్సలకు ఎంపిక








కల్వకుర్తి, జూలై 07(తెలంగాణ పత్రిక): కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ కార్యాలయం ప్రాంగణంలో ఐక్యత సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం మూడవ రోజుకు చేరుకుంది.సోమవారం నిర్వహించిన శిబిరానికి ఏడు వందల మందికిపైగా ప్రజలు హాజరయ్యారు. ఇందులో ఐదు వందల మందికిపైగా కంటి పరీక్షలు, మూడు వందల మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ నిర్వహించారు.అలాగే ముప్పై మందిని కంటి శుక్లాల శస్త్ర చికిత్సకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ"గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలి" అని పిలుపునిచ్చారు.ఎంపికైన వారికి రేపటి నుంచే శస్త్ర చికిత్సలు ప్రారంభం అవుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీరాములు, యూసఫ్ బాబా, మల్లయ్య, గణేష్, శ్రీపతి, శేఖర్, రవి, యాదయ్య, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ దేవాలయంను దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి జూలై 07తెలంగాణ పత్రిక :గొల్లపల్లి మండలం లోని రంగధామునిపల్లె కాలభైరవ దేవాలయంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కాలభైరవ ఆలయాన్ని దర్శించుకున్న భక్తిశ్రద్ధలతో వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు శాలువాతో సన్మానించి స్వామివారి మెమొంటో అందజేశారుఅనంతరం వనమోత్సవం సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమసంతోష్, వైస్ ఛైర్మన్ పుర పాటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఎంపిడిఓ రామ్ రెడ్డి, ఏపీవో అనిల్, పంచాయతీ కార్యదర్శి, కాశ గంగాధర్ రాపల్లి గంగన్న, జెల్లా అనిల్, పెద్దూరు శంకరయ్య ,పస్తాం నారాయణ, పెద్దూరు మహేష్, వెంకటేష్ గౌడ్, హరి కిరణ్, ,నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nag
Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana

# మహిళా శక్తి స్వయం ఉపాధి పథకాలు విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి కలెక్టర్ పి. ప్రావీణ్య

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 07 .సంగారెడ్డి :జిల్లా ఇందిరా మహిళా శక్తి స్వయం ఉపాధి పథకాలు విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి కలెక్టర్ పి. ప్రావీణ్య స్వయం సహాయ సంఘంలో మహిళలు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి త్వరలో మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ పంపండిగత ఏడూ కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించాలివ్యాపార అభివృద్ధికి కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు రావాలిజిల్లా సమైక్య ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లో చేపట్టిన ఉపాధి పథకాలు విజయవంతంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు సోమవారం జిల్లా మహిళ సమైక్య నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు ప్రత్యేక జిల్లా సమైక్య సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇందిరా మహిళ క్యాంటీన్లు ,పెట్రోల్ పంపు , స్వయం ఉపాధి పథకాలు విజయవంతం అయ్యేలా చూడాల్సిన బాధ్యత జిల్లామహిళా సమైక్య పై , గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు ఇందుకు మహిళా సమైక్య సభ్యులు కృషి చేయాలన్నారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన వివిధ పథకాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. కొత్త ఎంటర్ప్రైజెస్ లాంటి వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని మహిళలకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. వ్యాపారాల



విజయవంతంగా నడిచేందుకు వ్యాపార మెలకువలు అందించడం జరుగుతుందన్నారు. మహిళ సంఘాలు మంచి లాభాలు వచ్చే వ్యాపారాలు నిర్వహించి అభివృద్ధి చెందాలన్నారు. కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు వెళ్లాలన్నారు మహిళా సంఘాలకు రుణాలు బ్యాంకు లింకేజీ స్వయం ఉపాధి పథకాల గ్రౌండింగ్ తదితర అంశాలపై మాట్లాడారు.
వచ్చే ఏడాది కాలంలో మహిళలు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సంక్షేమం కోసం స్వయం ఉపాధి పథకాలు ప్రణాళికలు సిద్ధం చేయాలని, గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని, ఈ ఏడాది కన్నా వచ్చే సంవత్సరం ఇంకా మెరుగైన అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందుకు స్వయం ఉపాధి పథకాల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలనిఅన్నారు .జిల్లాస్థాయి మండల స్థాయి గ్రామ స్థాయిలలోప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు.
త్వరలో జరగనున్ననియోజకవర్గ ప్రత్యేక మహిళా సమైక్య సమావేశంలో వడ్డీ రాయితీ చెక్కులు పంపిణీ , బ్యాంకు రుణాలు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘం మహిళా కనీసం పదవ తరగతి చదివేల చూడాల్సిన బాధ్యత జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది పై ఉందన్నారుప్రస్తుతం ఓపెన్ పదవ తరగతి మరియు ఇంటర్ అడ్మిషన్లు జరుగుతున్నందున స్వయం సహాయ సంఘాలు మహిళలు పెద్ద ఎత్తున అడ్మిషన్ పొందేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది ఏపిఎమ్ , డీపీఎంలు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆ డి ఆర్ డి ఓ జ్యోతి జిల్లా సమైక్య ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ , ఏపీఎం లు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పెద్దపల్లిలో బీజేపీలో వర్గ పోరు తీవ్రతరం గుజ్జుల రామకృష్ణారెడ్డిపై తీవ్ర విమర్శలు

■ దుగ్యాల వర్గం తీవ్ర ఖండన

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 7 ( తెలంగాణ పత్రిక ) :పెద్దపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి చెందిన రెండు వర్గాల మధ్య తీవ్ర అంతర్గత పోరు ముదిరింది. బీజేపీ నియమాలను అతిక్రమిస్తూ వ్యక్తిగత రాజకీయ లాభాల కోసం పార్టీని తాకట్టు పెట్టారని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి పై దుగ్యాల ప్రదీప్ వర్గీయులు తీవ్ర విమర్శలు గుప్పించారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుగ్యాల వర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు మాట్లాడారు. గత 30 ఏళ్లుగా గుజ్జుల పార్టీని తన స్వంత సంస్థగా మలుచుకొని, అసమ్మతి రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. కేంద్ర మాజీ మంత్రి విద్యాసాగర్ రావు నుంచి బండి సంజయ్ వరకు అనేక నేతలపై గుజ్జుల బ్లాక్ మెయిల్ పద్ధతులను అవలంబించినట్లు పేర్కొన్నారు."బీజేపీని ప్రయివేట్



సంస్థలా నడుపుతున్న గుజ్జుల"పార్టీ పరిపాలనను గుజ్జుల కబంధ హస్తాల నుంచి విముక్తం చేసి, నిజమైన కార్యకర్తల ఆశయాలకు అనుగుణంగా దుగ్యాల ప్రదీప్ పార్టీని నడుపుతున్నారని పేర్కొన్నారు. అయితే, తమ స్వార్థ మార్గాలు మూసుకుపోతున్నాయనే అసంతృప్తితో గుజ్జుల వర్గం విమర్శలు చేస్తోందని ఆరోపించారు.అవినీతిపై తీవ్ర విమర్శలుఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కరీంనగర్లో నిర్మించిన ఇంటికి ఇటుకలు, కంకర తరలించేందుకు క్రషర్ యజమానులను బెదిరించారని, కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సమకూర్చారో ఆయన వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఎన్నికలో డిపాజిట్ కోల్పోయిన గుజ్జుల, తమ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం కుమ్మక్కై పార్టీకి నష్టపరిచారని ఆరోపించారు. ఆధారాలతో బహిరంగం చేస్తామని హెచ్చరికతాజాగా ప్రెస్ మీట్లో గుజ్జుల వర్గీయులుగా మాట్లాడిన నేతలు, ఆయన పేరిట పెద్దపల్లి పట్టణంలో జరుగుతున్న బ్లాక్ మెయిల్, అక్రమ వసూళ్ల వ్యవహారాలను ఆధారాలతో త్వరలో బయట పెడతామని తెలిపారు. పార్టీకి అంకితభావంతో పని చేస్తున్న దుగ్యాల ప్రదీప్ను విమర్శించడమే హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు.
పార్టీ క్రమశిక్షణకు తూట్లుబీజేపీలో వర్గ పోరుతో పార్టీకి కలిగుతున్న నష్టాన్ని రాష్ట్ర నాయకత్వం గమనించాలని, గుజ్జుల వర్గంపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు శిలారపు పర్వతాలు, రాకేష్,
వేల్పుల రమేష్, కారం గుల శ్రీనివాస్, చిలువెరు సంపత్, మేకల శ్రీనివాస్, తం గెడ రాజేశ్వరరావు, ఈర్ల శంకర్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన తమ్మిశెట్టి సాంబశివరావు

■ అంగవైకల్యాన్ని అధిగమించిన ఒక జీవ శిల్పి కథ

మణుగూరు జూలై 7/ తెలంగాణ పత్రిక న్యూస్ :కాకతీయ యూనివర్సిటీ 2025 కన్వొకేషన్ సభలో అంగవైకల్యం కలిగిన ఒక విద్యార్థి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా డాక్టరేట్ పట్టాను అందుకోవడం ప్రేక్షకులందరినీ ఉద్వేగానికి గురి చేసింది.ఈ విద్యార్థి ఎవరో కాదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బాపనకుంటా గ్రామానికి చెందిన డా. తమ్మిశెట్టి సాంబశివరావు.పుట్టుకతోనే శారీరకంగా అంగవైకల్యం కలిగి ఉన్నప్పటికీ, పట్టుదల, పతిభ, పరాక్రమం కలిగిన వ్యక్తిగా, సాంబశివరావు తమ జీవితాన్ని అర్థవంతంగా మలచుకున్నారు. నిర్దిష్ట మార్గం లేక, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య పరమైన సమస్యలు, సామాజిక అవమానాలు ఎదుర్కొంటూ కూడా, చదువు మీద ప్రేమను కోల్పోకుండా ముందుకు సాగిన వారు.
తమ గ్రామస్థాయిలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన అనంతరం, మణుగూరులోని శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ పూర్తిచేశారు. అయితే కుటుంబ పరిస్థితుల వల్ల చదువు అక్కడితో ఆగిపోతుందనుకున్న పరిస్థితుల్లో దాసరి గోపాలకృష్ణ ఉదారంగా కలిగిన సహాయంతో కాకతీయ యూనివర్సిటీ పీజీ ప్రవేశ పరీక్ష రాసి, సోషియాలజీ లో మాస్టర్స్ డిగ్రీ పొందారు.విద్యార్థతను ఓ సాధనగా మలచిన సాంబశివరావు, పీజీ పూర్తిచేసిన అనంతరం ప్రొఫెసర్ కుంట





ఐలయ్య సమక్షంలో అదే శాఖలో పి హెచ్ డి చేసేందుకు అడుగులు వేశారు. అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు ప్రతినిధిగా కాకతీయ యూనివర్సిటీ లో దివ్యాంగుల సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, అనేక అంశాలపై పోరాటం చేశారు.
అయన కేవలం విద్యారంగంలోనే కాక, సాహితీ రంగంలో కూడా తనదైన ముద్ర వేసినవారు. ఇప్పటివరకు డెబ్బై కి పైగా కవితలు, పాటలు రచించి, వాటిలోని ప్రతి పదంలో జీవితం, సంఘర్షణ, సమాజపు ప్రతిబింబాలు ప్రతిఫలించేవిగా ఉన్నాయి. అభివ్యక్తి కోసం ఆయుధం కల్లా కలం వినియోగించిన వారు.
ఈరోజు కాకతీయ యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకుంటున్న క్షణం, డా. సాంబశివరావు కి ఓ జీవిత గౌరవం మాత్రమే కాదు, ప్రతి అంగవైకల్యంతో ఉన్న విద్యార్థి ఒక ఆశాజ్యోతి.ఆ వేదికపై అతని కళ్లలో ఆనందం నిండినా, హృదయంలో మాత్రం తల్లి కోసం ఒక వెలితి కనిపించింది. తన చిన్ననాటి పోరాటానికి సాక్షి అయిన తల్లి తమ్మిశెట్టి కనకమ్మ కొడుకు విజయాన్ని చూడకముందే కన్నుమూయడం, ఆ ఘట్టంలో అతని కళ్లలో ఆవేదనను మెరిపించింది.అంగవైకల్యం శరీరానికి మాత్రమే కలలకు కాదు, ఆశయాలకు కాదు" అనే సందేశాన్ని జీవితం ద్వారా నిరూపించిన వ్యక్తి డా. తమ్మిశెట్టి సాంబశివరావు.
ఈ సందర్భాన్ని గుర్తించుకుంటూ తమ విద్యా ప్రస్థానం ద్వారా, సామాజిక సేవల ద్వారా, మరియు
సాహిత్యరంగంలోని తమ పాత్ర ద్వారా, సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్న డా. సాం బశివరావు కి మనమంతా మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుదాం..

# పెబ్బేరు పట్టణంలో 1వ వార్డులో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం

■ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచడంలో విఫలమైంది
■ వృద్ధులకు 4000 వేల రూ.లు పెన్షన్. వికలాంగులకు 6000 వేల రూ.లు పెన్షన్ జాడనే లేదు
■ కళ్యాణ లక్ష్మి పథకానికి 1,50000 వేల రూ.లు తులం బంగారం ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 07: పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచార జోరు మొదలైంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి.దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 1వ వార్డులోని కర్రెమ్మ గుడి దగ్గర టెంకాయ కొట్టి బిఆర్ఎస్ నాయకులు ప్రచారం ప్రారంభించారు, ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టణం ప్రతి వార్డులలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుపరచిన నిధులను వార్డులలో సీసీ రోడ్లు వేయుచున్నారని, ఎన్నికల ముందు ఇందిరమ్మ ఇండ్లు బోగస్అనీ అర్హులకు ఇవ్వకుండా అనర్హులకే కేటాయించారని, వృద్ధులకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితులకు దళిత బంధు పథకం, నిరుద్యోగులకు సంవత్సరానికి ?2 లక్షల ఉద్యోగాలు, ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకానికి 1,50000=00, తులం బంగారం ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి మాయమైపోయిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని, ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని అన్నారు. ఈ







కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేకల కర్ర స్వామి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి శేఖర్ గౌడ్ వేణు సోప్పురి బీచ్ పల్లి సంతోష్ వి సాయి రెడ్డి, యాదగిరి గౌడ్, మన్యం, గోనెల సహ దేవుడు, గంధం వెంకటయ్య, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, సంబురాము, వసంత్, గోవర్ధన్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు రాములు శేఖర్, ఆచారి రాములు, ఎర్రం సిద్దు, రమేష్, శేఖ రయ్యా, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

# జి ఓ నెంబర్ 282 ను రద్దు చేయాలి

■ మేకల దాసు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి




నస్పూర్,తెలంగాణ పత్రిక, మంచిర్యాల జిల్లా స్టాఫర్, జులై 7:నస్పూర్ హమాలీ యూనియన్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో మేకల దాసు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 44 కార్మిక చట్టాల రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లు అమలులోకి వచ్చాయి. దాని పర్యవసానం జి ఓ నెంబర్ 282 ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పనివిధానం రద్దు చేసి 10 గంటల పని విధానం అమలు చేయాలని విడుదల చేసిన జిఓ నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు . నరేంద్ర మోడీ కార్మిక వర్గం పై తన మార్క్ రాజకీయాల్ని చూపిస్తున్నారు ఇది దుర్మార్గమైనటువంటిది, కార్మిక వర్గం కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వము ఆవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్ని అర్థం చేసుకొని మోడీ ప్రభుత్వ విధానాల వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని, 8 గంటల పని విధానాన్ని పాతర వేయడం అంటే కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు పోతుంది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, రాజు, సాయి కిరణ్,రాజన్న,రమేష్ లు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు

రాయికల్ జూలై 7(తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణంలో సోమవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, మెప్మా ఆర్పీలు పాల్గొని సంప్రదాయ ఉత్సాహంతో



వేడుకలను జరుపుకున్నారు. అమ్మవారి ప్రతిమను తయారు చేసి, గోరింటాకును దంచి పరస్పరం చేతులకు అలంకరించడం వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ఆధ్యాత్మిక శోభను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి శరణ్య, శ్రీనిధి మేనేజర్ రాణి, మెప్మా ఆర్పీలు జయసుధ, రమ్య, అనిత, సుమలత, రవళి,అనూష, శ్యామల, లావణ్య, పల్లవి, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ అశ్విని, జూనియర్ అసిస్టెంట్ సుష్మ, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం

కొడిమ్యాల జులై 07. తెలంగాణ పత్రిక :కొడిమ్యాల మండల కేంద్రంలో మా పరిసర ప్రాంతంలో జరుగుతున్న కాలుష్యం నివారణకు చర్యలు తీసుకోవాలనే వినతి.కొడిమ్యాల మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శికి,సాదర నమస్కారములు.నేను కోరేపు కరుణాకర్,ఇంటి నెంబర్ 4-60/,కొడిమ్యాల పట్టణ కేంద్రంలో నివాసముంటున్నాను.మా ఇంటి వెనుక భాగంలో ఎం.డి ఇంతియాజ్ ఇబ్రహీం నివసిస్తున్న ఇంటి నెంబర్ 4-60 కలదు. ఆ ఇంటి వెనుక పంచాయతీ మోరీ (డ్రైనేజీ) ఉంది. అలాగే వారి ఇంటి ముందు కూడా డ్రైనేజీ సౌకర్యం ఉన్నదీ.అయితే,వారు ఉన్న ఆ డ్రైనేజీలను వాడకుండా తమ ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలంలోకి మురుగు నీటిని వదులుతున్నారు.దీనివల్ల దోమలు,ఈగలు సంచరిస్తూ,దుర్వాసన ఏర్పడుతోంది.అంతేకాక,వారు గేదలను ఆవులను కోస్తూ మాంసం విక్రయిస్తున్న సందర్భంలో మిగిలిన వ్యర్థాలను,ఎముకలను వారి ఇంట్లోని ఒక గదిలో నిల్వ ఉంచుతున్నారు.ఈ కారణంగా తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది,ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది.ఈ దుస్థితి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతోంది.మేము చిన్న పిల్లలతో నివసిస్తున్నందున ఈ పరిస్థితి పట్ల మీ తక్షణ దృష్టిని కోరుతున్నాము.కావున,మీరు ఈ విషయంపై దయచేసి సానుకూలంగా స్పందించి,తగిన చర్యలు తీసుకుని మా పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి సహాయపడగలరని ప్రార్థించుచున్నాము.మీ విధేయుడు,కోరేపు కరుణాకర్ ఇంటి నం. 4-60/.కొడిమ్యాల గ్రామం.మొబైల్ నంబర్ 9989111404.

# వెంకట్రావు పేట లో ఘనంగా పీర్ల పండుగ



మల్లాపూర్ జులై 7 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండలంలోని వెంకట రావుపేట గ్రామంలో గ్రామ ప్రజలందరూ మొహర్రం ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనుబం ధాలకు, ఆప్యాయతలకు ప్రత్యేకతగా ఈ పండుగను జరుపుకుంటామని కులమత బేధాలు లేకుండా సామరస్యంగా కలిసి ఉండేందుకే గ్రామంలోని ప్రజలందరూ ఒక దగ్గరికి వచ్చి యువకులు హే ఎస్సై దూల అనుకుంటూ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ అన్నదమ్ముల బంధాలకు ప్రత్యేకంగా ఉండే పీరీలను పూజిస్తారు అని,వీటిలో పెద్దపులి వేషా ధారణలు ప్రత్యేకత సంతరించుకున్నాయి. భక్తిశ్రద్ధలతో గుండంలో బెల్లం వేసి మటికీలు తీసుకుంటారు. గ్రామంలో పిల్లలు పాడిపంటలు పశువులు, చల్లగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకున్నారు.

# ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

■ కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చందర్





కామారెడ్డి ,జూలై 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో కామారెడ్డి ఆర్డిఓ వీణ తో కలిసి ప్రజలండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 107 అర్జీలు వచ్చినాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి అర్జిదారులకు న్యాయం చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ గారి 60 సంవత్సరము ముగించుకొని జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




తెలంగాణ పత్రిక జూలై 07 మునిపల్లి :మండలము లోని అంబెడ్కర్ చౌరస్తా దెగ్గర గత ఎమ్మార్పీఎస్ చరిత్ర లో ఎన్నడూ మునిపల్లి మండల కేంద్రము లో జెండా ఎగరలేదు కాని ఈ రోజు జిల్లా అధ్యక్షుడు మైసగాళ్ల బుచ్చేందర్ మాదిగ, మునిపల్లి మండల కన్వీనర్ జంగం విజయ్ ప్రసాద్ మాదిగ గారి ఆధ్వర్యలో మంద కృష్ణ మాదిగ గారి 60 సంవత్సరము ముగించుకొని మరియు ఎమ్మార్పీఎస్ ఏర్పడి 31 వ సంవత్సరము పురస్కరించుకొని, మంద కృష్ణ మాదిగ జాతీయ అధ్యక్షుడు ఆదేశాల మేరకు అంబెడ్కర్ చౌరస్తా లొ ఎమ్మార్పీఎస్ జెండా ఎగురావేయడం జరిగింది

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

■ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జులై 7 :ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## మనసున్న మహారాజు మా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్
## నిరుపేద విద్యార్థిని గాయత్రి



మల్లాపూర్ జులై 7 తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామనికి కుంచెపు పోశెట్టి గారి కూతురు కుంచెపు గాయత్రి హైదరాబాద్ లోని కోటి వుమెన్స్ కలశాల లో సీటు సాధించగా అమ్మాయి పేద కుటుంబనికి చెందడంతో అమ్మాయి హాస్టల్ ఫీజు కు కావాల్సిన 15,000/- రూపాయలు అందించి తన ఊదరత్వాన్ని చాటుకున్నారు..ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి హొదాలో ఉండాలని ఎమ్మెల్యే కోరారు..భవిష్యత్ లో ఏదైనా సహాయం కావాలంటే తనను ఆశ్రయించలని ఎమ్మెల్యే తెలిపారు..ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే సంజయ్ కి గాయత్రి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు..

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి
## జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 7 :సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు,వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 39 పిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిషనల్ అధికారి మధుసూదన్,మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్,వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బ్యాగ్ లు, ప్లేట్స్ అందజేసిన మట్టా దయానంద్





కల్లూరు, జులై 07 (తెలంగాణ పత్రిక) :కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పలబధం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ దశ జరుగుతున్న క్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కలుసుకొని వారితో మాట్లాడి పనులు పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తో ప్రజలు సంతోషం గా వున్నారని, నేరుగా వారి మాటల్లో వింటుంటే ఎంతో సంతోషం గా వుంది అని అన్నారు. అలాగే కప్పలబంధం గ్రామ ప్రభుత్వ పాఠశాల లో పెద్దలు, దాత జిల్లెల్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల కు స్కూల్ బ్యాగ్స్ , ప్లేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లీ తండ్రులు, కల్లూరు పట్టణ, మండలం, కప్పలబంధం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

■ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్



మల్లాపూర్, జూలై 7 (తెలంగాణ పత్రిక): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రామాల్లోని బీఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధం కావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి మండలంలోని వేంపల్లి, వెంకట్రావుపేట గ్రామాల్లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించుకోవాలని కోరారు.అలాగే ఈ నెల 10న మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం ప్రారంభ వేడుకలు, కార్యకర్తల సమావేశంను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున ఈ సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నూతనంగా వేంపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా కల్లెడ గంగాధర్, వెంకట్రావుపేకు అరె పెద్దిరెడ్డిని ఏకగ్రీవంగా నియమించినట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెటీ కమిటీ చైర్మన్ కదుర్క నర్సయ్య, నాయకులు దేవ మల్లయ్య, కొమ్ముల జీవన్ రెడ్డి, ముద్దం శరత్ గౌడ్, మేకల సతీష్, న్యామతేబాద్ రాజు, బిట్ల నరేష్, మచ్చర్ల శ్రీనివాస్ రెడ్డి, దశరెడ్డి, తోట శ్రీనివాస్, మినుగు చంద్రశేఖర్, కొడిమ్యాల రవి, తదితరులు పాల్గొన్నారు

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

■ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్






జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 7 : జిల్లా లో జరుగు రోడ్డు ప్రమాదాల నివారణకు ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ లత ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించినారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరో ని ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంట రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు .రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని అందులో బాగంగా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదే విదంగా హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి,ధాబాలో పనిచేసే వారికి,యూత్ విలేజెస్ కి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగించాలని అధికారులకు సూచించారు.జిల్లా లో ఉన్న 43 బ్లాక్ స్పాట్స్ ను పంచాయతీ రాజ్ మరియు ఆర్బి ప్రబుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివరణ పై దృష్టి సారించాలని అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా,ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్డు కండిషన్ లో లేకపోవడం,సైనేజ్ బోర్డులు,అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.సంబంధిత ఇంజనీరింగ్ శాఖలు అలాంటి ప్రదేశాలను గుర్తించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్టీఓ లు డిఎస్పీలు మరియు,మున్సిపల్ అధికారులు, పంచాయతీ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ వడ్డీ వ్యాపారు లారా

■ ప్రజల కష్టాన్ని దోచుకుంటు అక్రమ వడ్డీ వసూలు

■ వ్యాపారస్తులపై మండిపడ్డ రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు



మణుగూరు జులై7/ తెలంగాణ పత్రిక న్యూస్ :కొంతకాలంగా మణుగూరులో చిట్టీలు, వడ్డీల పేరుతో వీధి వ్యాపారస్తుల, సామాన్య ప్రజల వద్ద ఐదు, పది రూపాయల అక్రమ వడ్డీలు వసూలు చేస్తూ పేద ప్రజల మానసిక ఒత్తి లకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి కార్యాలయం లోని రేణుక అక్షర మహిళ మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఎండి షబానా సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాలీ బాండ్ పేపర్ల మీద దౌర్జన్యంగా సంతకాలు చేయించి, బాధితులను మానసిక వేదనకు గురి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పట్టణంలో కొంతమంది అక్రమార్కులు (గిరిగిరి) రోజువారి పేరిట లైసెన్సు లేకుండా రోజు కూలి చేసుకునే వారి ఆర్థిక అవసరాలను అదునుగా చేసుకొని అధిక వడ్డీకి పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చి తిప్పుతున్నారు. ఇలాంటి అక్రమ వడ్డీ వ్యాపారులపై తక్షణమే పోలీసు యంత్రాంగం మరియు సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రేణుక అక్షర మహిళ మండలి సభ్యులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అక్రమ వడ్డీ, ద్వారా అప్పులు తీసుకున్న బాధితులకు రేణుక అక్షర మండలి సభ్యులు అండగా ఉంటుందని తెలిపారు. అలాగే అధిక వడ్డీలకు డబ్బులు తీసుకున్న బాధితులను వడ్డీ వ్యాపారస్తులు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే నేరుగా రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఎండి షబానాను సంప్రదించవచ్చని కోరారు. కార్యక్రమంలో రేణుక అక్షరం మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండి షబానా కోరి శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## సీతా 'రామ సాక్షిగా' కంకర దందా వంకర పనులకే.. ఆయన అండ 'దండలు

■ మండల కేంద్రంలో రెచ్చిపోతున్న కంకర మాఫియా నోబిల్స్ పర్మిషన్,నాసిరకం కంకరతో నిలువు దోపిడీ

■ ప్రభుత్వ పనులకు ఆ కంకరే,కాంట్రాక్టర్లకు వరం ఆయజమానికి ధనం

■ మొద్దు నిద్రలో అధికారయంత్రాంగం







మణుగూరు జులై 7/ తెలంగాణ పత్రిక న్యూస్ :అశ్వాపురం మండల కేంద్రంగా సాగుతున్న సీతారామ ప్రాజెక్టు నిర్మాణం అక్రమార్కులకు వరంగా మారింది.అనుమతులు లేకుండా మండల పరిధిలో సీతారామ ప్రాజెక్టు భూములనే అడ్డాగా మార్చుకొని ఓ అక్రమార్కుడు తన అక్రమా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారని,తక్షణమేఅధికారులు స్పందించి అనుమతి లేని క్రషర్మిల్లు పై చర్యలు చేపట్టాలని, సామాజిక సేవకులు, కర్నే బాబురావు సోమవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. యథేచ్ఛగా సీతారామ ప్రాజెక్టు కాలువల నుండి వచ్చిన రాళ్లను రాత్రికి రాత్రే క్రషర్ మిల్లులకు తరలించి నాసిరకం కంకరను తయారు చేస్తున్నారని, ఫారెస్ట్, రెవెన్యూ భూములని అడ్డాగా చేసుకొని క్రషర్ మిల్లులను ఏర్పాటు చేసిన ఓ బడా వ్యాపారి అక్రమంగా మైనింగ్ దందాకు తెర లేపారని ఆరోపించారు . ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ,మరోవైపుప్రభుత్వభముల్లోనే పాగా వేసి నాసిరకం కంకర ద్వారా నిలువుదోపిడీచేస్తున్నారన్నార.అనుమతులు లేని క్రషర్ మిల్లు ఏర్పాట్లలో కొందరు అధికారుల హస్తం ఉందనే విమర్శలుజోరుగావినిపిస్తున్నాన్ రు. ప్రాజెక్టు కాలువల నిర్మాణంలో వెలువడిన కంకర రాళ్లను లారీల ద్వారా దొంగచాటుగా తమ క్రషర్ మిల్లులకు తరలించి నాసిరక కంకరను తయారుచేసి, నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ అభివృద్ధి పనులను చేపట్టి కాంట్రాక్టర్లకు తక్కువ ధరకే విక్రయించి ఆ వ్యాపారి అనతికాలం లోని కోట్లకు పడగలెత్తారనిఆయనఆరోపించారు.నాసిరకంకంకర వినియోగంతో పలు ప్రభుత్వ భవనాలు, పలు సిసి రోడ్లు ప్రగుల్లు ఏర్పడుతున్నాయన్నారు. ఇప్పటి కైనా జిల్లా మైనింగ్, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులు స్పందించి అక్రమ క్రషర్ మిల్లు పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి పటిష్ట చర్యలు

■ పీఎం కుసుమ్ పథకం అమలు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 7 ( తెలంగాణ పత్రిక ) :సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం కుసుమ్ పథకం అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిఎం కుసుమ్ పథకం క్రింద రైతులు లేదా రైతు సహకార సంఘాలు వారి భూమిలో 500 కిలో వాట్ల నుంచి 2 మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ సంస్థలకు ఉత్పత్తి చేసిన విద్యుత్తు ను అమ్మడం ద్వారా నెల నెలా ఆదాయం పొందవచ్చని తెలిపారు. మన జిల్లాలో 4 రైతు సహకార సంఘాల ద్వారా పీఎం కుసుమ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఒప్పందాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. 9 నెలల కాలంలో 4 చోట్ల 1 మెగా వాట్ చెప్పిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయాలని, ఇక్కడ ఉత్పత్తి చేసే విద్యుత్తు ఎన్.పి.డి.సి.ఎల్ కు విక్రయించడం జరుగుతుందన్నారు. టీజీ రెడ్కో నోడల్ ఏజెన్సీ సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. మార్కెట్ లో తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. నాణ్యత అంశంలో రాజీ పడకుండా చూడాలని, టాప్ 10 కంపెనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసే కార్యాచరణ తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆసక్తి గల కంపెనీల నుంచి టెండర్లు ఆహ్వానించి, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం, నిర్వహణ కు ఒప్పందం చేసుకోవాలని, ఈ ప్రక్రియ కు పకడ్బందీ మార్గదర్శకాల తయారు చేయాలన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం కోసం భూమి లెవెలింగ్ పనులు ప్యాక్స్ పూర్తి చేయాలని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం కోసం నాబార్డు ద్వారా రుణాలు అందిస్తామన్నారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద ఇంటి పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే కాలనీలో వందల మంది లబ్ధిదారులు ఇంటి పై ప్యానెల్స్ ఏర్పాటు ముందు వస్తే కలెక్టరేట్ నుంచి అదనంగా 10 వేల రూపాయల సబ్సిడీ అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జూలై నెలాఖరు వరకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద ఆసక్తి గల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిజమైన పేదవాడికి పథకాలు అందుతున్నాయి

■ డాక్టర్ మట్టా దయానంద్

■ రైతు మహిళా కూలీలతో కలిసి భోజనం చేసిన డాక్టర్ మట్టా దయానంద్



కల్లూరు, జులై 07 (తెలంగాణ పత్రిక) :కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిజమైన పేదవాడికి పథకాలు అందుతున్నాయి అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం కల్లూరు నుండి కప్పలబంధం మార్గ మధ్యలో వ్యవసాయ మహిళా రైతు కూలీలను కలుసుకొని వారితో కాసేపు ముచ్చడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు, ప్రత్యేకంగా మహిళలకు అందుతున్న పథకాలు గురించి ప్రతి ఒక్క మహిళను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ బండ ఇలా అన్ని పథకాల గురించి మహిళలని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గురించి మహిళల చాలా ఆనందంగా ఉన్నారన్నారు. గత బి ఆర్ ఎస్ పార్టీ పాలన లో పేదవాడికి ఒక్క పథకం కూడా అందలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పది సంవత్సరాల తర్వాత పేద వాడి ఇంటి కల నెరవేర్చారు అని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అర్హులు గల ప్రజలకు గ్రామాల్లో పట్టణాల్లో అందుతున్నాయని, ప్రతి గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని అని మహిళా కూలీలు తెలిపారు. అలా సరదాగా కాసేపు వారితో గడిచిన తర్వాత ఒక అన్నలాగా కూలీ పనికి వచ్చిన మహిళలతో కలిసి వారు తెచ్చుకున్నటువంటి క్యారేజీ లోని అన్నం ను ప్రేమగా తిన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో నిత్యం 24 గంటలు ప్రజల్లో అందుబాటులో ఉంటూ, ప్రజలను ప్రేమతో పలకరిస్తూ, వారి కష్టనష్టాల సుఖాల్లో తోడుగా ఉంటున్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ నియోజకవర్గం లో మాతో కలిసి ఉండటం మా అదృష్టం అని వ్యవసాయ మహిళా కూలీలు ఆనందం వ్యక్తం చేశారు. కడుపునిండా ప్రేమతో భోజనం పెట్టిన అక్కాచెల్లెళ్లకు ధన్యవాదాలు తెలిపారు.

# వీధిలైట్లు లేక విష సర్పాలతో సావాసం

- సర్పంచుల కాలం ముగియడంతో పడకేసిన అభివృద్ధి
- కార్యదర్శులు ఉన్న నిధులు ఖాళీ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 7 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం గ్రామ పంచాయతీ నిధులు లేకపోవడంతో వీధిలైట్లు వేసే పరిస్థితి లేక గత కొన్ని రోజులుగా గౌడ బజార్ మెయిన్ రోడ్డు అంధకారంలోనే ఉంటూ అరణ్య రోదన వినిపించిన పట్టించుకున్న నాథుడు లేదని తెలుస్తుంది వీధిలైట్లు లేక విష్ణు సర్పాలు సైతం జన ఆవాస ప్రదేశాలకు రావడంతో గ్రామంలో ప్రజలు బెంబేలు పెడుతున్నారు. గత కొంతకాలంగా సర్పంచుల కాలం ముగియడంతో అభివృద్ధి పనులు పడకేసేయని పంచాయతీలకు కార్యదర్శులు ఉన్నప్పటికీ నిధులు లేక గ్రామాలు అంధకారంలో తలపిస్తున్నాయని పెంట్లం గ్రామంలో అరకోరి పనుల సైతం నత్తనడగా కొనసాగుతున్నాయని భారీ స్థాయిలో విమర్శలు లేకపోలేదు. పంచాయతీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయవలసిన నిధులు అందక పంచాయతీలో పారిశుద్ధం పనులు సైతం పడకేసినట్లు ఆయా గ్రామస్తులు మండిపడుతున్నారు.పంచాయతీ కార్యదర్శులు ఉన్న పనులంతా నత్త నడకే !పెంట్లం గ్రామంలో గౌడ బజార్ లో చీకటి పడితే చాలు వీధిలైట్లు లేక వెలగక అంధకారంలో ఉంటున్నామని విససర్పాలు సైతం గ్రామాలలోకి చుచ్చుకొని వస్తున్నాయని ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో గ్రామ ప్రజలు ఉన్నట్లు వాపోతున్నారు.సర్పంచుల కాలం ముగియడంతో అభివృద్ధి నీల్ ?తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలం సర్పంచ్ల కాలం ముగియడంతో పంచాయతీలోని పనులు సైతం నడిపించే పరిస్థితి లేకుండా పోయిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులు నియమించినప్పటికీ నిధులు లేకపోవడంతో అధికార యంత్రాంగం సైతం అంటి అంటున్నట్లుగా ముట్టుముట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని ఇటువంటి పరిస్థితులలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకునే పరిస్థితి లేకుండా పోతుందని కార్యాలయాలు చుట్టూ తిరగలేక అలసి తులసి విష సర్పాలతోనే కాలం గడిపేస్తున్నామని గ్రామస్తులు సైతం వాపోతున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి పెంట్లం గ్రామంలో ఉన్న సమస్యలపై దృష్టి సారించాలని తక్షణమే వీధిలైట్లు వెలిగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సప్లై చేయాలి

- కనగాల వెంకట్రామయ్య



**కోదాడ : జూలై 07 (తెలంగాణ పత్రిక) :** రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సప్లై చేయాలని బిజెపి మాజీ రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలెవోలు చిట్టిబాబు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వంపై ఎరువుల విషయంలో అసంబద్ధమైనటువంటి ఒక ప్రకటనలు చేయడం వల్ల రైతులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగ మొత్తం గందరగోళంగా తయారైంది. యూరియాను బ్లాక్ మార్కెట్ కి అదేవిధంగా కృత్రిమ యూరియా కొరతకి పరోక్షంగా కారణమైన విషయం మనందరికీ కూడా తెలిసిన విషయం అన్నారు. ముఖ్యంగా చూసినట్లయితే గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశం మొత్తంలో కూడా వ్యవసాయ రంగాన్ని అనేక రకాలుగా ప్రోత్సహిస్తూ అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటున్న విషయం మనందరికీ కూడా తెలుసు అన్నారు. గతంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగానికి ఎరువుల విషయంలో ఎన్ని రకాలుగా ఇబ్బందులు అయినాయి ఎరువుల కోసం దుకాణాల వద్ద గోదాముల వద్ద పోలీసులతో లాటి చార్జీలు జరగడం కాకుండా రైతులకి గాయాలైనటువంటి పరిస్థితి ఒక కట్ట యూరియా తీసుకోవాలంటే చెప్పులు లైనులో నిలబడిన పరిస్థితులు ఉన్నాయన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకి ముఖ్యంగా ఎరువుల విషయంలో ఏనాడు కూడా కొరత రాకుండా సఫీషియెంట్ గా ఉండే విధంగా ముందుగానే ప్లాన్ చేసుకొని ఖరీఫ్ గాని రబి గాని కావాల్సిన ఎరువులు పథకం ప్రకారంగా దశలవారీగా పంపించేటటువంటి ఒక ఆనవాయితీ నరేంద్ర మోడీ చేశారు అని తెలిపారు. యూరియాను అధిక మొత్తంలో ప్రాథమిక సహకార సంఘాలకు సప్లై చేసిట్లయితే ఈ పరిస్థితి రాకుండా ఉండేది అన్నారు. అదేవిధంగా హైదరాబాద్లో ఉన్నటువంటి కంపెనీ డీలర్లు ఎవరైతే ఉన్నారో వాళ్లు రిటైల్ డీలర్లకి వాళ్ళు దగ్గరకు సప్లై చేయాల్సినటువంటి అవసరం చేయాలి. ఏది ఏమైనా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా రైతులకు ఇబ్బంది లేకుండా సప్లై చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తా ఉంది. దీనికి పూర్తిగా కూడా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి రైతులని వెంటనే ఆదుకోవాలి అని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కనగల నారాయణ, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య సిహెచ్ శ్రీనివాస్ మునగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ బేతంపూడి పంచాయతీలో ఇందిరమ్మ కమిటీల అవినీతి





**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 06 జూలై( తెలంగాణ పత్రిక) :** సుజాతనగర్ మండల పరిధిలోని స్టేషన్ బేతంపూడి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లుల కేటాయింపు లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వారి అవకతవకలు చేయడం జరిగిందని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు బేతంపూడి పంచాయతీలో 34 ఇందిరమ్మ ఇల్లులు మంజూరై తరువాత వాటిని 28 ఇల్లులకు కుదించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించే క్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంతమంది వద్ద 50వేల రూపాయలు డిమాండ్ చేసినట్లుగా ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు వారు అడిగిన డబ్బులు ఇవ్వకపోవడం వలన నిజమైన అర్హులు ఇందిరమ్మ ఇల్లులను పొందలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు గుర్తించి తమకు ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలని గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు కళ్ళు చెవులు మూసుకుని తమ నీరసనను వ్యక్తం చేశారు

ఈ సమావేశ సందర్భంగా పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమెల్ల శంకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల నియామకాలను వెంటనే రద్దు చేయాలని నిజమైన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలని అలా జరగకపోతే ఈ సమస్యను పరిష్కారం అయ్యేవరకు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని జిల్లా కలెక్టర్ ని కలుస్తామని అట్టి పేదలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని, బాధాకరమైన విషయం ఏమిటంటే ఆ గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబం అంగవైకల్యం కలిగినటువంటి వారి వద్ద నుండి 50 వేల రూపాయలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీసుకోవడం తీవ్రంగా ఖండించారు వెంటనే కమిటీ సభ్యుని పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మీడియా ముఖంగా తెలియజేశారు

# మేడిపల్లి,భీమారం మండలాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.. బండి సంజయ్ కుమార్

- పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయండి
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





**భీమారం-మేడిపల్లి (తెలంగాణ పత్రిక) జూలై 7 :** జగిత్యాల జిల్లా మేడిపల్లి, భీమారం , మండలాల్లో పలు అభివృద్ధి పనులను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. పలు అభివృధి నిర్మాణాల సీసీ రోడ్స్ డబుల్ రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరియు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.సోమవారం రోజున జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి భీమారం మండలం లో ,ఈజీఎస్, ఎంపీ ల్యాడ్స్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కల్వకోట గ్రామంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం లో భాగంగా దమ్మన్నపేట నుండి కాచారం వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. వెంకట్రావు పేట గ్రామంలోని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మొక్కలు నాటారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి పట్టుకొమ్మలని దానిలో భాగంగా ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా ఎంపీ నిధుల ద్వారా సీసీ రోడ్స్ లకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో, కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జీ వాకర్ రెడ్డి, ఈ పి ఆర్ ఇంజనీరింగ్ అధికారి లక్ష్మణరావు, తహసిల్దారులు ఎంపిడిఓలు సంబంధిత,అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు

- పనులు వదులుకొని బస్తాల కోసమే సహకార సంఘాల సెంటర్ల వద్ద పడిగాపులు





**నర్సంపేట జులై 07 తెలంగాణ పత్రిక :** యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు మృగశిర కార్తీకి ముందే పెద్ద వర్షాలు కురవడంతో రైతులు మొక్కజొన్న పత్తి సోయా విత్తనాలు వేశారు విత్తనాలు మొలకెత్తడంతో పంటలకు వేసేందుకు యూరియా కోసం రైతులు ప్రాథమిక సహకార సంఘాల వద్ద పడి కాపులు కాస్తున్నారు మరోవైపు ఫెర్టిలైజర్స్ షాపుల్లో యూరియా ఉన్న కావాలంటే నానో యూరియా కొంటేనే యూరియా ఇస్తామని షాపు యజమానులు షరతులు పెడుతున్నారని . ఈ విధంగా యూరియా కోసం అవసరం లేని మందులను షాపు యజమానులు కోనిపిస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో సొసైటీల వద్ద రైతులు యూరియా కోసం రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు నిత్యం పిఏసిఎస్ల వద్ద బారులు తీరుతున్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరక్షించిన యూరియా దొరక్క అవస్థలు పడుతు పడిగాపులు కాస్తున్నారు. పంట ప్రారంభ దశలోనే ఇలా కొరత ఏర్పడితే చివరి వరకు పరిస్థితి ఏంటని రైతులు అధికారులను దుగ్గొండి మండలంలో పంట సాగయ్యే భూమి 24912 ఎకరాల విస్తీర్ణంలో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. పిఏసిఎస్ సహకార సంఘాలు సబ్ సెంటర్లతో కలిపి 8 ఉన్నాయి 3552 యూరియా బస్తాలు వచ్చాయి అగ్రికల్చర్ శాస్త్రవేత్తలు చెప్పిన ప్రకారం మండలానికి 49824 బస్తాల యూరియా వస్తనే కానీ ఈ క్రాపుకు సరిపోతుంది. వీటిని సహకార సంఘాల ద్వారా రైతులకు అందిస్తేనే గాని రైతుకు లాభం జరుగుతుంది కానీ ప్రైవేటు డీలర్లకు అప్పగిస్తే యూరియా బస్తాలు నిల్వ ఉంచుకొని లింకుల పేరుతో రైతులకు అవసరం లేని మందులను కొంటేనే యూరియా బస్తా ఇవ్వడం జరుగుతుందని రైతులు తెలంగాణ పత్రిక విలేఖరికి గోడును వెల్లబుచుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు సరిపోయేంత యూరియాని దిగుమతి చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## చాముండేశ్వరి బోనాల పండుగ లో పాల్గొనాలని షబ్బీర్ అలీ కి ఆహ్వానం పత్రిక అందజేత



**కామారెడ్డి, జూలై 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లో ఈనెల 13న జరిగే మహంకాళి బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని సోమవారం హైదరాబాద్లోని నివాసంలో కలిసి ఆలయ కమిటీ సభ్యులతోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. 13న పెద్ద ఎత్తున బోనాల పండుగ కార్యక్రమం చేపడుతున్నందున ఉదయం 11 గంటలకు రావాలని కోరినట్లు తెలిపారు. షబ్బీర్ అలీ ని కలిసిన వారిలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి. మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి. పట్టణ అధ్యక్షుడు సీతారామ మధు. కాంగ్రెస్ నాయకులు శంకర్ రెడ్డి. నల్లపు శ్రీనివాస్. సంతోష్ రెడ్డి. ఈవో ప్రభు. ఆలయ కమిటీ ధర్మకర్తలు ఎల్లం యాదవ్. రమేష్ బాలరాజ్. తో పాటు పలువురు ఉన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ 31 వ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పండ్లు మిఠాయిలు పంపిణీ



**చర్ల, జూలై 7 (తెలంగాణ పత్రిక) :** ఎం ఆర్ పి ఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు సంఘం మండల అధ్యక్షుడు మచ్చా రాజా నేతృత్వంలో పండ్లు, మిఠాయిలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి మంద కృష్ణ చేసిన పోరాటం మరువలేనివని అన్నారు. బడుగు బలహీన వర్గాల కొరకు కృషి చేసిన సంస్థ ఆవిర్భావం సందర్భంగా విద్యార్థులకు వితరణ అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జిపి పల్లిలో ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రామారావు, చెన్నం రామ్మూర్తి, పూసం ముత్యాలరావు, కొప్పుల రాం బాబు, బోయిల ప్రవీణ్, గుద్దేటి నాగరాజు, అలవాల చంద్రయ్య, పూసం సోమరాజు, మచ్చా వెంకటేశ్వర్లు, కూరపాటి వీర్రాజు, వరికిల్ల రమణయ్య, మచ్చా బాబు, ఇల్లందుల రమేష్ పాల్గొన్నారు.

## మహకాళి ఆలయం వద్ద మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 07తెలంగాణ పత్రిక :** శ్రీ ఉజ్జయిని మహకాళి ఆలయం వద్ద తార్నాక కు చెందిన మతిస్థిమితం లేని ఎర్రవెల్లి రవీందర్ రావు(50) అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులతో సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి దర్శనం కోసం వచ్చిన రవీందర్,దర్శనం అనంతరం బయటకు వచ్చాక కనిపించలేదు. డ్రైవర్ సత్యనారాయణ తో కలిసిఎంత వెతికినా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యుడు విజయ్యేందర్ రావు మహంకాళి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.దీంతో మహంకాళి ఇన్స్పెక్టర్ పి.పరశురామ్ ఆదేశాలతో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జి.డేనియల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు



**సంగారెడ్డి జూలై 7 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ. మాణిక్యం :** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రతివారం వస్తున్నటువంటి పరిష్కారాలు ఫిర్యాదులను ఎక్కడ పెట్టిన గాని వాటిని కూడా తొందరగా పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. పెండింగ్లో ఏ ఒక్క ప్రజావాణి ఫిర్యాదులు ఉండరాదని ఇలాంటి ఫిర్యాదులు ఉన్నట్లయితే వారిపై తగిన చర్య తీసుకోవాల్సి వస్తుందని ఆమె తెలపడం జరిగినది. కావున ఎవరి సమస్యలు ఉన్నా వారి వారి అధికారులకు సంబంధించినటువంటి రికార్డులను పెండింగ్లో ఉంచకుండా పరిష్కరించాలని ఆమె తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి 11 ఫిర్యాదులను స్వీకరించిను

- జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు



**వెల్దుర్తిమండలం, జూన్, 07 (తెలంగాణ పత్రిక):** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు




చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. డి. వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

- ఎమ్మార్పీఎస్.జిల్లా నాయకులు గంటా శ్రీనివాస్ ఆధ్వర్యంలో



కొత్తగూడెం ఆర్ సి జులై 7 (తెలంగాణ పత్రిక ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ములకలపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా నాయకులు గంటా శ్రీనివా సరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు మండల నాయకులు గొడ్ల రాజు డాక్టర్ గంటా వెంకటేశ్వర్లు జై భీమ్ నరసింహా ఖమ్మం పార్టీ మురళి కొట్టే శేషు.సిద్దిల వేణు. పింగిలి నాగేశ్వరావు. గొడ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి సామాజిక ఉద్యమాలు ద్వారా సకల జనులకు మేలు చేశారని ఆరోగ్యశ్రీ పథకం వికలాంగులు వితంతువులు గుండె జబ్బు పిల్లల కోసం ఇలా సమాజానికి సేవ చేయడం సమాజం అండగా ఉండడం ద్వారా వర్గీకరణ సాధించామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దండోరా ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సన్మానం చేయడం జరిగింది అదేవిధంగా ఆయా గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు జెండా ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గంటా రాము కొట్టే శేషు కాళ్ళనాగరాజు ఖమ్మంపాటి మురళి గొడ్ల పెంటయ్య ఖమ్మంపాటి వసంత్ ఖమ్మం పార్టీ ప్రసాద్ గొడ్ల రాఘవేంద్ర గొల మందల నారాయణ రాయి పుల్లారావు మండల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 13 కోట్లతో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి



కామారెడ్డి, జులై 7 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద నుండి డోంగ్లి వరకు 13.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, సబ్ కలెక్టర్ కిరణ్మయి,
జాయింట్ కలెక్టర్ విక్టర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ఈ రోజు నాన్ టీచింగ్ అభ్యర్థులకు (కె.జి.బి.వి/ఆదర్శ పాఠశాలల) ఇంటర్వ్యూల పూర్తి

- ఎన్. శ్రావణ్ కుమార్ మండల విద్యాధికారి బోయినిపల్లి



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 07) :రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్ టీచింగ్ పోస్టు హెడ్ కుక్ -1 మరియు ఆదర్శ పాఠశాల లో నాన్ టీచింగ్ అసిస్టెంట్ కుక్ -2 గల వాటికి మండలంలోని మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు తేది 25.06.2025 నుండి 27.06.2025 వరకు (03) దరఖాస్తులు స్వీకరించగా గడువు తేది లోపల 10 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తేది 07.07.2025 సోమవారం రోజున మండల విద్యాధికారి కార్యాలయం బోయినిపల్లి లో త్రిమెన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించనైనది. ఇట్టి ఇంటర్వ్యూ కి 10 మంది దరఖాస్తు చేసుకోగా (08) మంది మాత్రమే హాజరు కావడం జరిగి ంది. ఇట్టి ఇంటర్వ్యూ లో తహసీల్దార్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల విద్యాధికారి, ఆధ్వర్యం లో జరిగినవి. దరఖాస్తు దారులను విడి విడిగా పలు ప్రశ్నలు వేయడం జరి గింది. త్రిమెన్ కమిటీ వారు వారి అభిప్రాయం మేరకు మార్కులు వేసి ఎంపిక ప్రక్రియ నిమి త్తం జిల్లాకు పంపించడం జరుగుతుందని మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్, తెలిపారు.

## శ్రీ ఉజ్జయిని మహకాళి అమ్మవారి దర్శించుకున్న జంపన ప్రతాప్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 07తెలంగాణ పత్రిక : ఆషాడ మాసం పురస్కరించుకుని సికింద్రాబాద్ లో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఉజ్జయిని మహకాళి అమ్మవారి ఆలయం లో కాంగ్రెస్ సీనియర్ నేత, బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు శాలువా తో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అన్నంలో పురుగులు వస్తున్నాయని రాస్తారోకో చేసిన గురుకుల విద్యార్థులు





కామారెడ్డి, జులై 7 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు సోమ వారం ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ గిరిజన పాఠశాలలో చదువుతున్న తాము అన్నం తినేటప్పుడు తరచుగా పురుగులు వస్తున్నాయని ఈ విషయంపై పలుమార్లు ప్రిన్సిపల్ మరియు అధ్యాపకుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పని పరిస్థితిలో వచ్చి రోడ్డుపై బైఠాయించిన నిరసన వ్యక్తం చేస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డుపై బఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి తహసిల్దార్ ప్రేమ్ కుమార్ రోడ్డుపై బైఠాయించిన విద్యార్థినులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు తమ ఆందోళనను విరమించారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నేరేడుచర్ల:బిజులై 7 (తెలంగాణ పత్రిక) :నేరేడుచర్ల మండలం మేదారం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కార్యక్రమాన్ని లబ్ధిదారుడైనటువంటి కన్నెగుండ్ల వెంకటేశ్వర్లు కి కాంగ్రెస్ పార్టీ నేరేడుచర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు అందజేశారు.ఈ సందర్భంగా కట్ట రామారావు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ పండ్ పేదలకు వరమని అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆసుపత్రి వైద్యం కొరకు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి నిరుపేదం కోసమే సీఎం రిలీఫ్ ఫండ్ కొంత మేరకు ఊరట ఇస్తుంది అన్నారు.హుజుర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామం,ప్రతి పల్లె నీటిపారుదల,పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పదంలో ముందుకు వెళ్ళుతుంది అని మన నేరేడుచర్ల మండల వ్యాప్తంగా నేరేడుచర్ల మండ అధ్యక్షులు చిన్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో నేరేడుచర్ల మండలం మేదారం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కార్యక్రమాన్ని లబ్ధిదారుడైనటువంటి వెంకటేశ్వర్లు కి నేరేడుచర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు అందజేశారు.ఈ సందర్భంగా కట్ట రామారావు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ పండ్ పేదలకు వరమని అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆసుపత్రి వైద్యం కొరకు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి నిరుపేదం కోసమే సీఎం రిలీఫ్ ఫండ్ కొంత మేరకు ఊరట ఇస్తుంది అన్నారు.హుజుర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామం,ప్రతి పల్లె నీటిపారుదల,పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పదంలో ముందుకు వెళ్ళుతుంది అని మన నేరేడుచర్ల మండల వ్యాప్తంగా నేరేడుచర్ల మండ అధ్యక్షులు చిన్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ సింగల్ విండో డైరెక్టర్ నల్లమల రాకేష్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు సంకబుడ్డి సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనగంచి నాగేశ్వరావు,సోము వెంకటేశ్వర్లు,పొట్ల బాలకృష్ణ,పగిడి శీను,మనం కృష్ణయ్య,మండల సైదులు,గొట్టే ముక్కల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

- ఇల్లు లేని ప్రతి లబ్ధిదారునికి ఇల్లు ఇస్తాం



నార్సింగి జులై 07 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ప్రజల పక్షపాతి అని తెలియజేశారు.గత ప్రభుత్వ పాలనాల కాకుండా మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లుని ఇస్తుందని తెలియజేశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు,ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. మండలాలలో గ్రామాలలో ఎలాంటి మోసం లేకుండా ప్రత్యేక అధికారులతో సర్వేచేయిస్తూ అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబడుతుందని తెలియజేశారు.సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు.ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. అనంతరం మండలనికి చెందిన పలువురు 6 గురు లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి అండగా నిలుస్తారని కొనియాడారు.పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఒక వరం లాంటిదని అన్నారు.ఈ కార్యక్రమం లో మత్స్యశాఖ మండల అధ్యక్షుడు గుర్రాల సుధాకర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి,బీసీ సెల్ ఉపాధ్యక్షులు కేశవులు,సీనియర్ నాయకులు బక్కన్నగారి సంపత్ రెడ్డి, అంచనూరి రాజేష్,మాజీ యూత్ అధ్యక్షుడు బాచి స్వామి,మాజీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,శంకర్ నాయక్, చిగులపల్లి ప్రభాకర్,జహీర్,పెంటయ్య కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల అవస్థలు

- పూర్తిగా కాలం కాకముందే కరువైన యూరియా
- కృత్రిమ కొరతను సృష్టిస్తున్న డీలర్లు



నల్లబెల్లి జులై 07 తెలంగాణ పత్రిక :నల్లబెల్లి, మండల కేంద్రంలో సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతుల పడిగాకులు పూర్తిగా కాలం కాకముందే యూరియా బస్తాలు కరువైనాయని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా బస్తాల కోసం రైతులు భారీ ఎత్తున బారులు తీరారు. ఆదివారం రోజున సహకార సంఘానికి 850 బస్తాల యూరియా దిగుమతి కాగా విషయము తెలుసుకున్న మండల రైతులు సోమవారం ఉదయాన్నే కార్యాలయం వద్దకు చేరుకొని యూరియా బస్తాల కోసం క్యూ లైన్ లో నిలబడ్డారు. బస్తాలు పంపిణీ చేసే సందర్భంగా ఒక్కసారిగా రైతులందరూ తోచుకుంటూ రావడంతో తొక్కిసలాట జరగగా దీంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొనగా కార్యాలయ సిబ్బంది పంపిణీ కార్యక్రమం నిలిపివేశారు దీంతో రైతులు ఆగ్రహంతో సిబ్బందితో వాగ్వాదానికి దిగగా. సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తక్షణమే పోలీస్ సిబ్బంది సెంటర్ వద్దకు చేరుకొని రైతులను సముదాయించి యూరియా బస్తాల పంపిణీ సక్రమంగా జరిగే విధంగా చూశారు. ఇదిలా ఉంటే ఒకపక్క వ్యవసాయ అధికారులు మండల రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని చెబుతున్న కూడా అది ఆచరణలో ఎక్కడ లేకుండా పోయిందని పలువురు రైతులు బాహాటంగానే అంటున్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు సరిపడా యూరియా బస్తాలు ఉండేవని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత
యూరియా బస్తాల కరువు మొదలైందని చిన్న తండకు చెందిన మహిళ రైతు అజ్మీర విజయ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రైవేటు డీలర్లు సైతం యూరియా బస్తాలు నిలువ ఉంచుకొని లింకుల పేరుతో రైతుకు అవసరం లేని మందులను కొంటేనే యూరియా బస్తా ఇవ్వడం జరుగుతుందని కరాకండిగా డీలర్లు చెబుతున్నారని మండల రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించి మండల రైతులకు ఖరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా బస్తాలను సహకార సంఘాల , రైతు ఆగ్రోస్ ల ద్వారా పంపిణీ చేస్తేనే రైతుకు మేలు జరుగుతుందని రైతులు అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు

- పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి, ఎంపి ఆర్ఆర్ఆర్, ఎమ్మెల్యే కూనంనేని
- పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు





కొత్తగూడెం ఆర్ సి జూలై 7 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం. నియోజవర్గ పరిధిలోని. కొత్తగూడెం క్లబ్బులో. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు. పట్టాలు పంచి పెడుతూ మాట్లాడిన. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పట్టాలను ఎంపి రామ సహాయం రఘు రాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జీవి పాటిల్, టీపీసీసీ
ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లతో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గంలోని 4,500 మంది అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక జరుగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం ఉండబో దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తన భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని మహిళ రైతు ఆత్మహత్య యత్నం

- పెట్రోల్ పోసుకుంటున్న క్రమంలో పోలీసులు లాక్కొన్నారు
- కోర్టు పరిధిలో ఉన్న భూమి రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారు
- కాంగ్రెస్ నాయకులతో కుమ్మక్కైనా అధికారులు





ఊరుకొండ జూలై 7 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా :ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామ శివారులో సర్వే నంబర్ 220లో ఏ.3.39 గుంటలు భూమి మా తాతల కాలం నుండి మా స్వాధీనంలో ఉందని శశికళ, శేఖర్ రెడ్డి లు తెలిపారు. వాటిలో కోళ్ల ఫారం పెట్టుకొని జీవనోపాధి పొందుతున్నామనీ. మా అవసరాల కోసం బ్యాంకు లోన్ తీసుకొని వన్ టైం సెటిల్ మెంట్ చేసుకొని పూర్తిగా చెల్లించామని అన్నారు.
బ్యాంకు వారు మా భూమి విడుదల చేసినట్లుగా మా వద్ద అన్ని రకాల రశీదులు ఉన్నాయన్నారు.
బ్యాంకు మరియు మా మధ్య కోర్టులో కేసులు 3 సంవత్సరాలుగా నడుస్తుండగా మధ్యలో ఓ కాంగ్రెస్ ఎంపీ పిఏ బంధువులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మా భూమిని పట్టా చేసుకున్నారు. నేడు తిరిగి వేరేవాళ్ళకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని తెలిసి తహసీల్దార్ కార్యాలయం చేరుకోగా మా స్వాధీనంలో ఉన్న భూమి ఇలా చేతులు మారు కుంటు పోతే మా జీవనోపాధి ఎలా అని మనస్తాపం చెంది వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను మీద వేసుకుంటున్న క్రమంలో పోలీసులు జోక్యం చేసుకొని పెట్రోల్ డబ్బాను లాక్కొన్నారు.

# గుంతల రోడ్డు పై వరినాట్లు వేసి నిరసన తెలిపిన కాలనీవాసులు

**కామారెడ్డి, జులై 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఓవైపు కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లో సోమవారం పర్యటిస్తున్నారు. మరోవైపు జిల్లా కేంద్రంలో రహదారులు బాగాలేవని, గుంతల రోడ్డులో వరినాట్లు వేసి ప్రజలు నిరసన తెలి పారు పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వెళ్లే రహదారిపై భారీగా గుంతలు ఏర్పడ్డాయి. వర్షాకాలం కావడంతో గుంతల్లో నీళ్లు నిండి కనిపించడం లేదు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో గమనించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో వినూత్న నిరసనకు దిగారు. సోమవారం



అశోక్ నగర్ కాల నీ వాసులు రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతల

వద్ద వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు.ఎన్నిసార్లు సమస్యను విన్నవించినా అధికారులు శ్రద్ధ చూపడం లేదని వారు ఆరోపించారుఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. భారీ గుంతలతో ప్రమాదాల బారిన పడితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టి, మురికి కాల్వలు నిర్మించి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు అర్కల ప్రభాకర్ యాదవ్, కౌన్సిలర్, జగదీష్ యాదవ్, లోలపు శ్రీనివాస్, గంగారం యాదవ్, దినేష్ రెడ్డి, నరేందర్, రాజేష్, శ్రీనివాస్, దేవదాస్, ఎల్లేశ్, కాలనీ మహిళలు పాల్గొన్నారు.”

# సమగ్ర వ్యవసాయ ప్రణాళికను ప్రకటించాలి

- ఎం సి పి ఐ (యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య

**నల్లబెల్లి జులై 07 తెలంగాణ పత్రిక :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వర్షాకాల సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటినప్పటికీ రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయ ప్రణాళికను ప్రకటించకపోవడం బాధాకరమని ఎం సి పి ఐ (యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అనుబంధ రైతు సంఘం ఏ ఐ కె ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల తహసిల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మెమోరండాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య మాట్లాడుతూ... దేశానికి వెన్నెముక రైతు అనే విషయాన్ని ప్రభుత్వాలు ఎన్నికల



సమయంలో మాట్లాడి,గద్దెనెక్కిన తర్వాత ఆ రైతును పట్టించుకున్న వారే లేరని, దీన స్థితిలో రైతు వ్యవసాయ కూలీలు తమ జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తులను పెంచడం కోసం అనేక రసాయనిక ఎరువులను పురుగుమందులను వాడుతున్న తరుణంలో వాటి రేట్లను పెంచుతూ కార్పోరేట్ వ్యవస్థలకు తోడ్పడుతున్నారని, తద్వారా చిన్న సన్న కారు రైతులు వ్యవసాయం చేయలేని స్థితిలోకి నెట్టివేయపడుతున్నారని, అందుకోసం సమగ్ర వ్యవ సాయ ప్రణాళికను ప్రకటించి, ఎరువులకు పురుగుమందులకు అధిక మొత్తంలో సబ్సిడీలను అమలు చేస్తూ రైతు పండించిన పంటలకు సరైన ధరను నిర్ణయించి, అమలు పరిచే విధంగా ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలని అంతే కాకుండా రైతు భరోసా, రైతు బీమా, పంటల భీమా వంటి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పరిగి ద్రావిడ్, సారయ్య, బూర రాజు,సమ్మయ్య, రైతు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్పూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

- వి.వి. లక్ష్మీనారాయణ

**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 7 :**కోటగిరి శ్రీ రామకృష్ణ సేవా సమితి ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ సందర్శించి వివేకానంద విగ్రహానికి పూలమాలలు అర్పించారు. అనంతరం వివేకానంద పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.తదునంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వివేకానంద మార్గంలో ప్రతి ఒక్క నడవాలని, వివేకానంద స్ఫూర్తి ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని పేర్కొన్నారు, రవీంద్రనాథ్ ఠాగూర్ వివేకానంద



సాహిత్యం చదివితే భారతదేశాన్ని చూసినట్లుఅని, అమెరికా మహాసభలో సోదర సోదరీమణులారా అని సంబోధించి ప్రపంచానికి అందరిని ఒక కుటుంబం గా భావిస్తుందని చెప్పిన మహా వ్యక్తిని పేర్కొన్నారు, గాంధీజీ వివేకానంద సాహిత్యాన్ని ప్రతి ఒక్కరు చదవాలని ఆయన బాటలు నడవాలని పేర్కొన్నారు, విద్యార్థులు అంతర్జాలానికి దూరంగా ఉండాలని ప్రతి రోజు ఒక వివేకానంద సూక్తి చదవాలని, ఆయన బాటలో నడవడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని పేర్కొన్నారు, మండల కేంద్రంలో శ్రీరామకృష్ణ సేవా సమితి వారు చేస్తున్న కృషి మరువలేనిదని, వివేకానంద విగ్రహం నెలకొల్పడం అభినందనీయమని, కోటగిరి గ్రామానికి వివేకానంద రావటం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు రామకృష్ణ సేవా సమితి సభ్యులు గోగినేని శివ శ్రీనివాస్, హనుమంతరావు, రజిని, నాగశ్రీ , రవిచంద్ర, నితిన్ చంద్ర, గ్రామస్తులకు, గ్రామ పెద్దలకు అభినందనలు తెలిపారు

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**నేరేడుచర్ల :బిజులై 7 (తెలంగాణ పత్రిక) :**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేన హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంజమూరి రాజేష్ ఆధ్వర్యం లో మొక్కను నాటడం జరిగింది....
హరితసేన హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంజమూరి రాజేష్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల. ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఇంజమూరి శ్రీకాంత్,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా మొక్కను నాటడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు ప్రతీ ఒక్కరూ



మూడు మొక్కలు నాటిని ఈ ప్రకృతి ని కాపాడాలి అన్నారు.మొక్కలు పెంచడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు.ఇంతటి గొప్ప కార్యక్రమం లో అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితరులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య,రాపోలు నవీన్, ఉపేందర్, వృన్నయ్య, నాగార్జున్, కనుక జోసెఫ్,వెంకన్న,కళావతి,మోక్షిత్,స్మరణి,పర్ష,కరుణాకర్,తదితరు లు పాల్గొన్నారు

# మల్లారెడ్డిపల్లిలో పంట పొలాలను తలపిస్తున్న రోడ్లు

- చినుకు పడితే చిత్తడే..బురదమయంగా మారిన ప్రధాన రోడ్డు..
- తెలుగుదేశం హయాంలో వేసిన రోడ్డు.. ఇసుక లారీల తో పూర్తిగా ధ్వంసం
- అధికారుల జర రండి.. మా ఊరి రోడ్లను పరిశీలించండి...
- మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి ఆవేదన

**వీణవంక ప్రతినిధి, జులై 7( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ రోడ్ల పరిస్థితి చినుకు పడితే గ్రామ రోడ్లు చిత్తడిగా మారాల్సిందే బురదమయంగా మారి, పంట పొలాలను తలపిస్తున్నాయి. అధికారులారా మా గ్రామానికి వచ్చి రోడ్ల పరిస్థితులు చూడండి అని, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. రండి మా ఊరికి మా రోడ్లు చూడండి . మా రోడ్ల మీద నడిస్తే మట్టి అంటవలసిందే, బురదపడవలసిందే,



ఇదే మా పరిస్థితి.వాహనదారులు, ప్రయా ణికులు ఇబ్బందులు పడుతున్నారు. వానొస్తే నడిచే పరిస్థితి లేకుండా పోయింది. అసలే మా ఊరికి , పొద్దున ఒక్కసారి పొద్దు ఉకినక్క ఒకసారి వచ్చేది , ఒకటే బస్సు . మరి మా ఊరి బస్టాండ్ లో గుంతలు పడి ఆ ఒక్క బస్సు కూడా బంధు అయితది కావచ్చు అని మా భయం. ఆ బస్సుకు,రాకపోకలకు అంతరాయం కలుగుతుంది .రోడ్డుపై అప్పటికే గుంతలు పడి ఉండ డంతో వర్షపు నీరు, నిలవడంతో గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియక, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా రు. మా ఊరి రోడ్లపై మహిళలు నాటు వేసుకునే విధంగా రోడ్లన్నీ బురదమయమై , పోలాలను తలపిస్తున్నాయి . రండి మా ఊరికి మనమందరం కలిసి రోడ్ల పైననే నారు వేస్తాము. ఈసారి పంట రోడ్లపైనే తీయాలి. మమ్ములను, మా గ్రామాన్ని , పట్టించుకునే నాధుడే లేకపోయె.ఈ రోడ్డు ను అప్పటి తెలుగుదేశం వేసిన తారు రోడ్డు.ఇప్పటి వరకు కాపాడుకుంటూ వస్తున్నాము. ఎందరో మా మండలానికి , మా గ్రామా నికి, ఎంపీలు,మంత్రులు ఎమ్మెల్యేలు, అధికారులు , వచ్చి వెళ్తూ ఉంటారు. ఈ వర్షాలకు మరింత అధ్వానంగా మారింది. కొత్తగా నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు కావాల్సి ఉంది . ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందిస్తారా, లేక ప్రమాదాలు కావాలని చూస్తున్నారా, ప్రమాదాలు పాపుతారా అన్నదే ప్రశ్నార్థకంగా మారింది. వచ్చే ఆ ఒక్క బస్సు కూడా , రాకుండా ఆపేస్తారేమోనన్న భయం మా మల్లారెడ్డి గ్రామ ప్రజలకు అర్థం కాని అయోమయ స్థితిలో ఉన్నారు. గ్రామ ప్రజలందరం ప్రభుత్వాన్ని విన్నపించుకుంటూ, మా గ్రామ రోడ్లను బాగు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ కోహీర్ మండల అధ్యక్షులు రవికుమార్ మాదిగ

- వెంకటపూర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణ

**తెలంగాణ పత్రిక జూలై07 కోహీర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో సోమవారం రోజు:**(ఎమ్మార్పీఎస్ ) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆత్మగౌరవ జెండా ఎగర చేయడం జరిగింది, ఎమ్మార్పీఎస్ కోహీర్ మండల అధ్యక్షులు రవికుమార్ మాదిగ అధ్యక్షతన జెండా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజా మాజీ సర్పంచ్ రాజశేఖర్ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ లు మల్లికార్జున్, అంజయ్య అంజయ్య, బీజేపీ సీనియర్ నాయకురాలు జ్యోతి పండా ల్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక



అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా స్వీట్లు పంచుకొని ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాధికారం దిశగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,అగ్రకుల పేదలందరూ మందకృష్ణ మాదిగ గారి అడుగుజాడల్లో నడవాలని అందరికీ సమన్యాయం చేసే విధంగా మందకృష్ణ మాదిగ అన్నగారి ఆలోచన విధానం ముందుకు నడిపించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ రెడ్డి కోహీర్ మండల్ ఎస్సి సెల్ అధ్యక్షులు అనిల్ కుమార్,మాజీ ఎంపీటీసీ సంపత్ కుమార్ (కోహీర్ )బిలాల్ పూర్ సర్పంచ్ నర్సిములు కవేలి కృష ధనరాజ్ గ్రామ అధ్యక్షులు రత్నం, పద్మ రావు, చిన్న, రాజేందర్, దేవిడ్, రత్నం, ప్రభాకర్ రమేష్ నవీన్, సీనియర్ జర్నలిస్ట్ రాయకోటి నరసింహులు, అశోక్,సుదీష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు

# పూర్వ విద్యార్థుల గొప్ప మనసు: సహచర విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సాయం

**రాయికల్ జూలై 7(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండల :**ఇటిక్యాల గ్రామానికి చెందిన 2007-2008 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ సహచర విద్యార్థిని పడాల సాగరిక కుటుంబానికి అండగా నిలిచారు. సాగరిక తల్లి క్యాన్సర్ బారిన పడటంతో, ఆమె చికిత్సకు పెద్ద మొత్తంలో డబ్బు అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు చలించిపోయి, తక్షణమే స్పందించారు.వారంతా కలిసి రూ. 31,000 ఆర్థిక సహాయాన్ని సాగరిక కుటుంబానికి అందజేశారు.

# మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జులై 7 :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని, పలు గ్రామాలు టేకుల సోమవారం , పహిల్వాన్ పురం రెడ్లరేపాక, సుంకిశాల,పులిగిల్ల, కంచనపల్లి, గ్రామాలలో పర్యటిస్తూ పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన నిర్వహిస్తూ కొన్ని పనులు పూర్తయినవి దాదాపు తొమ్మిది కోట్ల యాభై లక్షలు రూపాయలు నిధులు కేటాయించి, ప్రారంభించినారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు చేగురు మల్లేశం రేకల ప్రభాకర్ ఎక్స్ ఎంపీటీసీ రమేష్ జాంగిర్ పల్లపు శ్రీకాంత్ గుర్రం లక్ష్మారెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ మల్లేశం,చెరుకు శివయ్య గౌడు ఈతప రాములు పాశం స్వామి బుగ్గ వెంకటేశం కంచి రాములు దయ్యాల శ్రీశైలం రేసు బుచ్చిరెడ్డి జక్కజంగారెడ్డి మరియు మండల నాయకులు పాల్గొన్నారు

# జిల్లా నూతన ఎస్పీ నీ సన్మానించిన తుడుందేబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్

**తెలంగాణ పత్రికఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇటీవల నుతన ఎస్పీగా బాధ్యతలు అందుకున్న కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ కి ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందేబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్, నాయకులు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరం చేశారు .



అనంతరం వారు మాట్లాడుతూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా ఇక్కడ ఆదివాసులు నివసించే ఆదివాసుల జిల్లా కాబట్టీ ఇక్కడి ప్రాంత సమస్యలను చాల వరకూ పోలీసుల ఆధ్వర్యంలోనే పరిష్కార మార్గాలు వస్తున్నాయని పోలీస్ అధికారులపై అపారమైన నమ్మకం ఆదివాసులకు ఉన్నదని, కావున ఆదివాసులకు సహకరించాలని ఆదివాసి చట్టాలను గౌరవించాలని, సాంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలు పరిగణలో తీసుకొని పోలీసు అధికారులు ఆదివాసులతో మెలగాలనిఅన్నారు. ఆదివాసులు రాజ్యాంగబద్ధం మైన చట్టాలు అమలు చేయాలని, ఉద్యమాలు చేస్తామని పోలీసు అధికారులు కూడా ఎప్పటిలాగే సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు సెడ్మాకీ తుకారాం, రాజ్ సెంటర్ జిల్లా నాయకుడు కొట్నక కిషన్, ఆదివాసీ నాయకులు కుడ్మేత శంకర్, మడవి యాదోరావు, తదితరులు పాల్గొన్నారులి

# పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి అప్పగించిన పోత్కపల్లి ఎస్ ఐ దీ కొండ రమేష్



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 7 ( తెలంగాణ పత్రిక) :**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోనిపోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నని పిట్టల మహేష్ అనే బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేశాడు. సోమవారం ఎస్ఐ దీ కొండ రమేష్ ఆధ్వర్యంలో సీఈఐఅర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోను గుర్తించి సదరు వ్యక్తికి అప్పగించారు. వెంటనే స్పందించి ఫోన్ తిరిగి వచ్చేలా చేసిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.అనంతరం పోత్కపల్లి ఎస్ ఐ మాట్లాడుతూ.ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సీ ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టినెంబర్ ను %www.ceir.gov.in% వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సీ ఈ ఐ ఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**కామారెడ్డి జులై7, తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**ఎమ్మార్పీఎస్ 31 సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలో మండలాల్లో గ్రామాల్లో ఈ యొక్క జెండా ఎగురవేయడం జరిగింది మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు బి ఎన్ రమేష్ కుమార్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఆఫీస్ ముందు కారు బాగయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు జండా ఎగిరేయడం జరిగింది మందకృష్ణ మాదిగ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నాం మాదిగ దండోరా అను ఈ ఆర్గనేషన్ 1994 లో జూలై ఏడవ తారీకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఈదుముడి అను నుంచి కు గ్రామాల్లో మందకృష్ణ మాదిగ గారు నాయకత్వంలో దండోరాను ప్రారంభించారు ఆనాటిను నీ నాటి వరకు 31 సంవత్సరాలు సుదీర్ఘమైన పోరాటాలు మాదిగ జాతికే పరిమితం ఆగకుండా సమాజంలో సంబాండవర్గాల అన్ని కులాలను అన్ని



జాతులకు అండగా నిలుస్తూ వారి తరపున ఎన్నో పోరాటాలు చేస్తూ మాదిగల ఆకాంక్ష అయినటువంటి ఏబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్న తరుణంలో ఇంతమంది మాదిగ యువకులు ఆడబిడ్డలు ప్రాణాలర్పించారు అంతేకాకుండా అన్ని జాతులకు అన్ని కులాలకు ఆరోగ్యశ్రీ రావడానికి ముఖ్య కారణం మందకృష్ణ మాదిగని అని తెలుపుతూ ఎక్కడ అన్యాయం జరిగిన ఏ జాతులకు ప్రమాదం వాటిలిన అక్కడ ఉండి నిలబడి ఉద్యమం చూసి అంటే కేవలం దండోరా గౌరవంగా తెలుపుకుంటూ సంతోషిస్తున్నాం ఈ యొక్క కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు భాగయ్య మాదిగ మాట్లాడుతూ ప్రతి ఒక్కళ్ళు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్ళు మర్చిపోవద్దు ఈ యొక్క కార్యక్రమంలో చిట్యాల సాయన్న మాదిగ కొత్తూరు గంగయ్య ఆర్ రవి నీలకంఠం మధు కె అశోక్ ఈశ్వర్ వెంకటి మైసయ్య పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బేకరీలలో తయారు తేదీలు లేని పదార్థాలు అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి

■ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము





హుజురాబాద్ జూలై 07 (తెలంగాణ పత్రిక) :జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్ లో గల రాయల్ బేక్స్ లో తిను బండారాల పై ఎలాంటి తయారీ, ఎక్స్పైర్ తేదీలు లేని తినుబండారలను విక్రయిస్తూన్న బేకరీ పై చర్యలు తీసుకోవాలి.సోమవారం రోజున తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ జమ్మికుంట పట్టణానికి రోజు వేలాదిమంది విద్యార్థులు, వివిధ రకాల ప్రజలు పనుల నిమిత్తం వస్తూ ఉంటారు. స్నాక్స్ రూపకంగా ఆకలి తీర్చుకునేందుకు బేకరీ కి వెళ్తే తినుబండారాలపై ఎలాంటి తయారు చేసిన తేదీ ఎక్స్పైర్ అయ్యే తేదీలు లేకుండా అమ్ముతున్నారని అన్నారు.ఇ లాంటి అమ్మకాల వల్ల పేద ప్రజలు, విద్యార్థుల ఆరోగ్యాలు, రోగల బారినపడు తున్నరు అలాగే ఆసుపత్రిలో పాలవుతారని అన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ స్థానిక ఎమ్మార్వో మరియు ఫుడ్ ఇన్స్పెక్టర్ స్పందించి, తనిఖీలు నిర్వహించి నాణ్యతలేని తినుబండారాలు అమ్మే, బేకరీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జాతీయ,అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణకు అవకాశం ఇవ్వండి

■ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 07 (తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్రంలో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించడానికి అవకాశం ఇవ్వాలని కేంద్ర కార్మిక ఉపాధి యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి మానసిక్ మాంధవ్య ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భువనగిరి ఎంపీ.లు చామల కిరణ్ కుమార్ రెడ్డి.డాక్టర్ మల్లు రవి ఆదివారం నాడు ఢిల్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు .ఖేలో ఇండియా గేమ్సులో భాగంగా 40వ జాతీయ క్రీడలను తెలంగాణలో నిర్వహించడానికి అవకాశం ఇస్తే అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.ఖేలో ఇండియా పథకం కింద క్రీడాకారులకు శిక్షణ వసతి ఆట స్థలాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించాలని కోరినట్లు చెప్పారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో గత కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడాకారులకు ఉచితంగా రైల్వే ప్రయాణం చార్జీల్లో రాయితీ ఇచ్చినట్లుగానే ప్రస్తుతం కూడా ఇవ్వాలని హై స్కూల్ స్థాయి నుండి విద్యార్థులు ఆటలో మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఉన్నారు.

# నేల వెళ్లి జానయ్య అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి జూలై 07 తెలంగాణ పత్రిక :నల్లబెల్లి మండలం అసరవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నేల వెళ్లి రాజు తండ్రి గారైన నేల వెళ్లి జానయ్య అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం రోజు వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబం సభ్యులను పరామర్శించి వారి అంతిమయాత్రలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చేట్టుపల్లి మురళీధర్ మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్ పాక్స్ వైస్ చైర్మన్ తక్కల్లపల్లి మోహన్ రావు ,గ్రామ పార్టీ అధ్యక్షుడు అజ్మీరా బాసు, మాజీ సర్పంచులు చింత పట్ల సురేష్ , నూనావత్ రాజు ల తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పార్టీ నాయకులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు..

## రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తుంది

■ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య




వరంగల్ జిల్లా జూలై 07 తెలంగాణ పత్రిక :అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు.ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా వరంగల్ డిఆర్డీఓ జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యుల సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంతో స్వయం సహాయక సంఘాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తుందన్నారు. త్వరలో మహిళా శక్తి కింద పెట్రోల్ బంకులు ఇస్తామన్నారు.బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొంటూ వినూత్నంగా ఆలోచించి చిన్నచిన్న వ్యాపారాలు చేసి ఆర్థిక సమృద్ధి సాధించాలని అన్నారు.మంగళవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో, బుధవారం గ్రామ స్థాయిలో సంబరాలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ దివ్య దేవరాయన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని సభ్యులకు సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, అదనపు డిఆర్డీఓ రేనుకదేవి, డిపిఎంలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

# నోట్ బుక్స్ స్టడీ మెటీరియల్ పంపిణి




యాచారం జూలై 07 (తెలంగాణ పత్రిక):-యాచారం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడలో ప్రభుత్వ పాఠశాలలో యునైటెడ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్,స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థి ని విద్యార్థులు,యునైటెడ్ ఫ్రెండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న పనులు త్వరగా పూర్తిచేయండి కార్పొరేటర్

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూలై 7 :డివిజన్ లో నెలకొన్న సమస్యలపై శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ భోర్కడే తో కలిసి పాదయాత్ర చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్లో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే , డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గోపినగర్, నెహ్రూనగర్, లింగంపల్లి, పాపిరెడ్డి నగర్ లో పర్యటించారు. బస్తీల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్ల ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్. కార్పొరేటర్ మాట్లాడుతూ. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా గోపినగర్ లో నూతన కమిటీ హాల్, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న లింగంపల్లి కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ లింక్ రోడ్డు, పలు





కాలనీల్లో నూతనంగా ఓపెన్ జిమ్స్, పాపిరెడ్డి నగర్ కల్వర్ట్ పనులు, అలిండ్ మెయిన్ గేట్ ఎదురుగ నుండి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. చెరువుల సుందరీకరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఈఈ శిరీష, ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, యు బి డి మేనేజర్ విక్రమ్ చంద్ర, యు బి డి డిప్యూటీ డైరెక్టర్ అమృతమ్మ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, యు బి బి ఏంటమలజీ ఏఈ తనూజ, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుభాష్, సురేష్, కృష్ణ, యు బి డి సూపెర్వైసర్ గోపాల్, ప్రభాకర్, రేణు, సాయి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవ వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 7 :రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బార్కుటం తిరుపతి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సమితిని స్థాపించి 31వ సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, గాంధీ చౌక్ ప్రాంతంలో మండల అధ్యక్షులు బార్కుటం తిరుపతి జెండాను ఆవిష్కరించారు అనంతరం మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఈదుముడి అనే చిన్న గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జులై 7న 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించారని గుర్తు చేశారు సామాజిక ఉద్యమాల చరిత్రలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం చరిత్రాత్మకమైనదని సామాజిక విప్లవాల సూర్యుడిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ యుగపురుషుడిగా చరిత్రలో నిలిచిపోయారని







కొనియాడారు సామాజిక న్యాయం పునాదిగా 30 ఏళ్లపాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని కొనియాడారు వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు సాధించాం సాధించాం ఎస్సీ వర్గీకరణ సాధించాం హంసబ్ ఏక్ హై మందకృష్ణ కే సాత్ హై అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మండల ఇన్చార్జి మంగలి చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరిగి భాను, ఎర్రోళ్ల శంకర్, నరేష్ వర్మ, ఇరిగి సందీప్, భూమయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, బీసీ అధికార ప్రతినిధి పర్స హన్మాండ్లు నాయకులు పెద్దవేని వెంకట్ యాదవ్, గోగు లింగం యాదవ్, రాజలింగం తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు మండలంలోని పార్టీల నాయకులు కార్యకర్తలు, మండలంలోని వివిధ సంఘాల అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల ఉచిత చేప పిల్లలకు నగదు జమ చేయాలని జూలై 21న చలో కలెక్టరేట్

■ లెల్లెల బాలకృష్ణ టిఎంకెఎంకెఏస్ రాష్ట్ర కార్యదర్శి పిలుపు

మంచిర్యాల, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి, జూలై 7:సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వక హాస్పిటల్లో మత్స్యకారుల జిల్లా సదస్సు తుమ్మ రేణుక అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఉచిత చేప రొయ్య పిల్లల విషయంలో నిర్దిష్టమైన ప్రకటన చేయకపోవడం రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని,తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎలాంటి టెండర్లు లేకుండా మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో



కేంద్ర ప్రభుత్వం ఎన్ సి డీ సీ, ఎన్ ఎఫ్ డి బి నిధులను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ మత్స్యకారులంతా జూలై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో 5 ఎకరాల స్థలం 20 కోట్ల రూపాయలతో ఆధునాతన మైన సౌకర్యాలతో హెూల్ సేల్ చేపల మార్కెట్ నిర్మించి వేలాది మంది మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని, జిల్లా కేంద్రంలో మత్స్యకారులకు ఎకరం స్థలం, రెండు కోట్లు కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, చెరువులు కుంటలు కబ్జాల నుంచి కాపాడి మత్స్యకారుల వృత్తి లక్షణ,ఉపాధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి జూలై 21న జరిగే మత్స్యకారుల చలో కలెక్టరేట్లో వేలాదిమంది మత్స్యకారులు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సంకె రవి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, ఎర్రోళ్ల రాజేష్, జనవరి నారాయణ, బోడంకి మహేష్, కంపల చంద్రయ్య, పిట్టల దశరథం, మంచర్ల రాజేందర్, గగ్గూరి రాజన్న, జిల్లాల శ్రీనివాస్, బోగుట వెంకటేష్, నాగుల మహేష్, పానెం రాజన్న, దోకే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి జులై 7 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కి సోమవారంజుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు..బిచ్కుంద అంబేద్కర్ చౌక్ నుండి అయ్యప్ప స్వామి గుడి వరకు భారీ ర్యాలీ చేపట్టారు.. మద్దెల చెరువు - పిట్లం రోడ్, తిమ్మ నగర్ వద్ద 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను మంత్రి ,ఎమ్మెల్యే ప్రారంభించారుబిచ్కుంద నుండి డోంగ్లీ వరకు అంచనా వ్యయం 13.20 కోట్ల రూపాయలతో రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు..అనంతరం బందాయప్ప ఫంక్షన్ హాల్ లో జరిగిన పబ్లిక్ మీటింగ్ కు హాజరయ్యారు..ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ సి ఐ యూత్ కాంగ్రెస్ నాయకులుగా పని చేశారని,కష్ట కాలంలో అండగా ఉండి ముందుకు నడిపించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన నిఖార్సైన కాంగ్రెస్ నాయకుడని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేయడమే గాక, ఆమరణ నిరాహార దీక్ష చేసిన ఉద్యమకారుడని,రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం చేసి ప్రజలతో పిలిపించుకున్న గొప్ప నాయకుడని



కొనియాడారు..కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులను చదివిస్తూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న మంచి మనసు, మానవత్వం కలిగిన నాయకుడని తెలిపారు. మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నా రాజకీయ ప్రస్థానంలో తొలి అడుగులు వేస్తున్న సమయంలో నాకు అండగా నిలిచి రాజకీయ సలహాలు, సూచనలు చేస్తూ మార్గదర్శిగా నిలిచారని. వారి కి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని విశ్వాసం వ్యక్తం చేశారుజుక్కల్ లో బీటీ రోడ్లు, బ్రిడ్జిలు మరియు ఇతర పనులకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి జుక్కల్ నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారుఅదేవిధంగా ఈరోజు బాన్సువాడ నుండి పిట్లం మీదగా నారాయణ్ ఖేడ్ వరకు అప్పటికప్పుడు రోడ్డు మంజూరు చేశారని సంతోషం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉండడంతో కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని..ఇదేవిధంగా సహకారం అందిస్తూజుక్కల్ నియోజకవర్గంలో రోడ్ల ప్రగతికి బాటలు వేయాలని, అదేవిధంగా అధికారులు బస చేసేందుకు బిచ్కుందలో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహాన్ని మంజూరు చేయాలని, నియోజకవర్గ రైతాంగం కోసం 5 సబ్ స్టేషన్లు ఇప్పించాలని మంత్రి కి విజ్ఞప్తి చేశారు.ఇతర శాఖల పనులకు సంబంధించి కూడా ప్రత్యేక చొరవ తీసుకొని వెనకబడిన జుక్కల్ నియోజకవర్గానికి సహకారం అందిస్తూ తోడుగా నిలబడాలని మంత్రి ని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కోరారు..ఈ కార్యక్రమాల్లో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ , నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి ,డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ ,పార్టీ మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హైదరాబాద్ లో విదేశీ డ్రగ్స్ ముఠా అరెస్ట్

■ టాస్క్ ఫోర్స్ డిసిపి వై.వి.ఎస్ సుదేంద్ర బాబు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 07తెలంగాణ పత్రిక : వీసా గడువు అయిపోయినా అక్రమంగా హైదరాబాద్ లో ఉంటున్న నరుగురు విదేశీయుల ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని,వారిని వాళ్ళ స్వదేశాలకు పంపినట్లు ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ డీసీపీ వై.వి.ఎస్ సుదేంద్ర బాబు తెలిపారు. సికింద్రాబాద్ ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ డీసీపీ వై.వి.ఎస్ సుదేంద్ర బాబు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశీ డ్రగ్స్ ముఠా వివరాలు వెల్లడించారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ విదేశాలకు చెందిన మాక్స్వెల్ ఆంథోనీ ఇజుచుక్వు (29) నైజీరియా మహిళ కాగా, చైనాజా న్నాన్న వివియన్ ఏ ఇబ్రహీం నియాషా (38)నైజీరియా చెందిన వాడే కాగా, మ్వాజుమా అల్మాసి మసిసిలా(30) మహిళ, టాంజానియా కు చెందినది కాగా, అహ్మద్ హమీద్ అబుజాబర్ హమీద్ (27), సూడాన్ దేశానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించినట్లు డీసీపీ సుదేంద్ర పేర్కొన్నారు.ఇందులో ఇద్దరు మహిళలు,ఇద్దరు పురుషులు ఉన్నట్లు తెలిపారు..వీరు డ్రగ్స్ ముఠాలు ఉన్నవారితో తిరుగుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో



నిఘా పెట్టి పట్టుకున్నామని,ఆ సమయం లో వీరివద్ద ఏలాంటి డ్రగ్స్ లేకపోవడంతో కేసు పెట్టకుండా వారిని వారి స్వదేశాలకు పంపిస్తున్నామని డిసిపి తెలిపారు..ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీరికి షెల్టర్ ఇచ్చేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని,లేదంటే వారి నివాసం ఇచ్చిన వారి పై కూడా కేసులు నమోదు అవుతాయని డీసీపీ హెచ్చరించారు.ఈ సమావేశంలోఇన్స్పెక్టర్ జి.ఎస్. దేని యల్ ఇన్స్పెక్టర్ సి.వెంకట రాములు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించకపోవడం సిగ్గుచేటు

- స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు పంట రుణాలు ఇవ్వాలి
- ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన హామీలను బేశరత్తుగా అమలు చేయాలి
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




**నర్సంపేట జులై 07 తెలంగాణ పత్రిక :** రైతులు వేసిన పంటలకు సరిపడా యూరియాను అందించకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా రైతుల ఆందోళనలను గుర్తించి తక్షణమే ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని అలాగే ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతాంగానికి కావాల్సిన పంట రుణాలు ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎక్కడ ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. లేకపోతే రైతాంగ పోరాటాలు ఉదృతం అవుతాయని హెచ్చరించారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు వర్ధన్నపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏఐకేఎఫ్ రైతు సంఘాల కార్యకర్తలు ఆందోళన నిర్వహించి స్థానిక తహసిల్దార్ విజయ్ చందర్ కి సమస్యలతో కూడిన మెమోరాండం ఇచ్చారు.

ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించి రైతులకు కావాల్సిన విత్తనాలు ఎరువులు పురుగుమందులు వ్యవసాయ పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రాకపోవడం ఆందోళనకరమన్నారు. గతంలో వలె రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి విత్తనాలు నాటి వర్షాలకు మొలుకెత్తిన యూరియా లేకపోవడంతో పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఎన్నో ఆశాజనకమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక కుంటి సాకులతో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని చెప్పిన హామీలన్నీ నీటి మూటలు అయ్యాయన్నారు. రెండు లక్షల పంట రుణాల మాఫీ పూర్తి కాకపోగా ప్రస్తుత వ్యవసాయ సీజన్ పంట రుణాలు సైతం బ్యాంకర్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే పంట వేసిన ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా పంట రుణాలు అందించి రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని భేశరత్తుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే రైతాంగ పోరాటాలు ఉధృతం అవుతాయని అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే రైతుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో అన్ని విస్మరించిందని రైతుల భూ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని మార్కెట్ దోపిడీ పెరిగిందని, నకిలీ విత్తనాల దందా, ఎరువుల లోటు పెరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వివరించి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) డివిజన్ కార్యదర్శి మంద రవి ఏఐకేఎఫ్ రైతు సంఘాల జిల్లా నాయకులు ఓదెల రాజన్న కత్తి సుధాకర్ సోమిడి సాంబయ్య గణేష్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి రోడ్ పక్కల పడ అబ్దుల్ ఖాదర్ అక్కడికక్కడే మృతి

- ఖాదర్ మృతికి అతివేగమే కారణమా





**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 07:** పెబ్బేర్ పట్టణానికి చెందిన అబ్దుల్ ఖాదీర్ తండ్రి అక్బర్ హుస్సేన్, వయస్సు 31 సం.రాలు, కులం: ముస్లిం, వృతి ఎబిడి కంపెనీలో ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. మొహరం పండుగ సందర్భంగా 06. 07. 2025 నాడు రాత్రి 10:00 గంటల సమయంలో అబ్దుల్ ఖాదర్, మెకానిక్ వెంకటేష్ ఇద్దరు కలిసి మొహరం పండుగ కోసం( పీర్ల దగ్గరరికి) చెలిమిల్ల గ్రామానికి వెళ్తున్నామని భార్య బేగంకు చెప్పి తన మోటార్ సైకిల్ నంబర్ %ూ31ణ%0374 పై ఇంటి నుంచి వెళ్ళినాడు. తర్వాత 07.07.2025న తెల్లవారుజామున 03:30 గంటలకు తన భర్త శ్రీరంగపూర్ నుండి పెబ్బేర్ గ్రామానికి వస్తుండగా కాంచీరావుపల్లి గ్రామ మలుపు వద్ద బైక్ పై నుంచి పడి తలకు, ముఖనికి రక్త గాయాలు అయి చనిపోయారు అన్ని బేగంకు సమాచారం ఇచ్చారు. అబ్దుల్ ఖాదర్'కు భార్య బేగం, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు, బేగం సంఘటన స్థలానికి వెళ్లి చూడగా తన భర్త చనిపోయినాడని పెబ్బేర్ పోలీస్ స్టేషన్'లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు ఒక్కడే తన బైక్ మీద శ్రీరంగాపూర్ నుండి కంచిరావుపల్లి వైపు అతి వేగంగా రావడంతో కంచరావుపల్లి గ్రామ సమీపంలో ఉన్న రోడ్డు మలుపు గమనించకుండా అతివేగంతో రావడంతో రోడ్ సైడ్ పడిపోవడం జరిగింది. సంఘటన స్థలానికి సమీపంలో ఇంటి బయట ఉన్న వెంకటయ్య గౌడ్ అనే వ్యక్తి పెద్ద శబ్దం విని ఎరుకలి ప్రశాంత్, శీను అనే వ్యక్తులకు ఫోన్ చేసి చెప్పగా అందరూ కలిసి నేర స్థలానికి వెళ్లి చూడగా అబ్దుల్ ఖదీర్ అక్కడ ఉన్న రాళ్లకు తగలడంతో తలకు గాయాలయి చనిపోయినట్లు తెలిసింది. మృతుని భార్య బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపారు.

# అదిలాబాద్ జిల్లాకు ఎస్.టి. స్టడీ సర్కిల్ ఏర్పాటు కోసం జిల్లా కమిటీ విజ్ఞప్తి కలెక్టర్ స్పందన



**తేదీ://2025 తెలంగాణ దినపత్రిక స్థలం: అదిలాబాద్ జిల్లా:** అదిలాబాద్ జిల్లాలో గిరిజన విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం ఎస్.టి. స్టడీ సర్కిల్‌ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ, జిల్లా మానవ హక్కుల కమిటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ గారిని కలిసి అధికారికంగా వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా చైర్మన్ బద్దం పురుషోత్తం రెడ్డి వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వారు కలెక్టర్ గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా ఇబ్బందులను వివరించారు. రాథోడ్ సందీప్ ఈ సమస్యపై గతంలోనూ అనేకమార్లు విన్నపాలు సమర్పించారు:లి12-01-2023న ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ 20-03-2023 మరియు 06-02-2024న జిల్లా కలెక్టర్ ,లిటీపీసీసీ నాయకులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గౌరవ మంత్రివర్యులు శ్రీమతి సీతక్క కూడావినతులు చేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు అదిలాబాద్ జిల్లాలో ఎస్.టి. స్టడీ సర్కిల్ ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో జిల్లా కమిటీ తిరిగి కలెక్టర్ గారిని కలిసి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా గౌరవ కలెక్టర్ స్పందిస్తూ "అదిలాబాద్ జిల్లాలో ఎస్.టి. స్టడీ సర్కిల్ ఏర్పాటు అవసరం వాస్తవమే. దీనిపై తగిన చర్యలు త్వరితగతిన తీసుకుంటాము" అని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు సమావేశంలో తెలియజేసిన విషయం ఏమిటంటే "హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లలేని ఆర్థికంగా వెనుకబడిన గిరిజన విద్యార్థులకు, స్థానికంగా స్టడీ సర్కిల్ అందుబాటులో ఉంటే, వారు చదువులో మెరుగైన అవకాశాలు పొందగలరు. సరైన మార్గదర్శకత్వం, వనరులు లేకపోవడం వల్ల ఇప్పటి వరకు అనేకమంది పోటీ పరీక్షల్లో వెనుకబడుతూ ఉన్నత ఉద్యోగాలు పొందలేకపోతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అదిలాబాద్ భవనం వినియోగం లేకుండా ఖాళీగా ఉంది. కమిటీ తరఫున, ఆ భవనాన్ని సద్వినియోగం చేసుకుని స్టడీ సర్కిల్‌ను అక్కడే ఏర్పాటు చేయవచ్చని సూచించారు. ఇది స్థానిక గిరిజన యువతకు ఆర్థికంగా, విద్యా పరంగా ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ వినేష్ రాథోడ్ గులాబీ సింగ్ గారు, మరియు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గిరిజనుల విద్యా సమానత్వం, విద్యా ప్రగతికి ఇది ఒక కీలక అడుగు అవుతుందని కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక బోనాల పండుగ

- అల్ఫోర్స్ విద్యాసంస్థలో ఘనంగా బోనాల సందడి
- బోనమెత్తిన ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**హుస్నాబాద్, జూలై 07 (తెలంగాణ పత్రిక) :** తెలంగాణ ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగను జరుపుకుంటామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు హుస్నాబాద్ లో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలో సోమవారం బోనాల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో చాలా వైభోగమేతంగా జరుపుకునేటువంటి ఈ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆకాశమే హద్దుగా అన్నట్టుగా కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల మధ్య రెట్టింపు ఉత్సాహంతో జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ పండుగ తెలంగాణ రాష్ట్రానికి శోభను పెంచుతుందని అని ఈ పండుగ ద్వారా కుటుంబాలలో సుఖ సంతోషాలు మరియు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అభిప్రాయపడ్డారు. మన రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నెల రోజులు మన సంస్కృతి సాంప్రదాయాలను కళ్లకు కట్టే విధంగా విధంగా చాలా వైభోగంగా జరుపుకుంటారని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం ఈ ఆచారాన్ని క్రమం తప్పకుండా ఆ అమ్మవారి యొక్క ఆశీస్సులు విద్యాసంస్థల మీదనే కాకుండా విద్యార్థుల శ్రేయస్సు కై పుష్కలంగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుండడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల చేసినటువంటి పలు అమ్మవారి నృత్యాలు పోతురాజు వేషాలు చాలా ఆకర్షణంగా నిలిచాయి ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గ్రామ దేవతల విశిష్టత నృత్య ప్రదర్శన ఆలోచింపజేసింది

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో సత్ఫలితాలు కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ జిల్లా జులై 07 తెలంగాణ పత్రిక :** వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్రఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా సంగె మండలం గవిచర్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా ప్లస్ మరియు నానో డి ఏ పి పై జరిగిన అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా నానో యూరియా ద్వారా పొలాల్లో వేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొట్టమొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శన నిర్వహించి నానో యురియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మండల వ్యవసాయ అధికారులు, ఇఫ్కో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు పోదామా

# మృతిచెందిన కుటుంబాలకు భీమా నగదు అందజేత



**నర్సంపేట జులై 07 తెలంగాణ పత్రిక :** దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో గల శ్రీరాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘంలో సభ్యులుగా ఉండి పలు కారణాలతో మరణించిన ఉత్తరేణి నరేష్, అంకేశ్వరపు చంద్రమౌళి ల కుటుంబ సభ్యులకు సోమవారం సంఘ అధ్యక్షులు కండికొండ రవీందర్ అధ్యక్షతన సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ చేతుల మీదుగా సామూహిక,అభయనిధి పథకాల విపత్సాయము నగదును అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి రెండు పథకాలకు సంబంధించిన రూ. 80 వేల చొప్పున మొత్తం రూ.ఒక లక్షా 60 వేల నగదును అదజేసినట్లు సమితి అధ్యక్షులు,సంఘం అధ్యక్షులు ఉస్మాన్,రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు తుత్తురు రవీందర్, పాలకవర్గ సభ్యులు బుట్టి రాజు, భూతం లింగమూర్తి, పిండి రఘు, లాసాని రాజు,సోలంకి శ్రీనివాస్, ఇమ్మడి పవన్ కళ్యాణ్,బూస రమేష్, కాటబత్తిని ప్రకాష్,తొగరు సాంబయ్య ,సంఘ గనుకులు నల్లబెల్లి సుమన్ మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యువజన సమితి జిల్లా అధ్యక్షునిగా అరికిల్ల భానుచందర్ నియామకం



**హుజురాబాద్ జూలై 07 (తెలంగాణ పత్రిక) :** తెలంగాణ జనసమితి యూత్ విభాగం జిల్లా అధ్యక్షులుగా జమ్మికుంట పట్టణానికి చెందిన అరికిల్ల భానుచందర్ ని నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు తెలిపారు. మొలంగూర్ గ్రామంలో జరిగిన జన సమితి జిల్లా ప్లీనరిలో జిల్లా కమిటీతో పాటు జిల్లా యువజన విభాగాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రో. కోదండరాం సారథ్యం లో రాష్ట్రంలో,జిల్లాలో నిరుద్యోగ,యువత సమస్య లపై కొట్లాడటానికి ముందుంటా నని, జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు,మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,జిల్లా అధ్యక్షులు మోరే గణేష్, ,జిల్లా ఉపాధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్ లకి కృతజ్ఞతలు తెలిపారు.

### బాల వికాస ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన

# నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి




**నర్సంపేట జులై 07 తెలంగాణ పత్రిక :** నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామంలో బాల వికాస వారి సహకారంతో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నర్సంపేట కోర్ట్ ఏజీపి అడ్వకేట్ బండి శివకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు చల్ల శ్రీపాల్ రెడ్డి కెవి సుబ్బారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ఆవుల శ్రీనివాస్ పార్టీ నాయకులు వంగాల బాబు రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్ అనిల్ సత్యం సుంకరి వాసు హట్య సురేష్ కొండపల్లి వెంకన్న మల్లం భాస్కర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# ఇండ్ల స్థలాల మంజూరు కోసం కలెక్టర్ కు వినతి పత్రం

- అందజేసిన మాజీద్ పూర్ గ్రామస్తులు



**అబ్దుల్లాపూర్ మెట్ 07 ( తెలంగాణ పత్రిక):-** ఇండ్ల స్థలాలు లేని తమకు స్థలాలు కేటాయించాలని అబ్దుల్లాపూర్ మెట్ మండలం మాజీద్ పూర్ గ్రామస్తులు సోమవారం రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ కి గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాజీద్ పూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 90,91,92,100,101,102 లలో 25 ఎకరాల సీలింగ్ భూమి కనుమూరి సుబ్బరాజు పేరు మీద గలదు అన్నారు. ఈ యొక్క భూమికి పాస్ బుక్కులు తెచ్చుకొని వేరే వ్యక్తులకు అమ్మటం,కొన్నవారు వారి పేరు పైన భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు అబ్దుల్లాపూర్ మెట్ తహసిల్దార్ వద్ద స్లాట్ బుక్కు చేసుకొనగా అట్టి సీలింగ్ భూమి విషయమై ఆపివేయడం జరిగింది అన్నారు. కానీ వారు పెద్ద పెద్ద ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కావున అట్టి ప్రయత్నాన్ని ఆపి పేదలైన తమకు ఇండ్ల స్థలాలు పంచాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా వెళ్ళేది ఎలా



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 7:** జగిత్యాల పట్టణం పార్క్ పక్క నుండి ఎల్ జి రామ్ లాడ్జ్ వైపు వెళ్లే దారి నీటితో నిండిపోయి వాహనాల రాకపోకలకు కూడా వెళ్ళలేని విధంగా అత్యంత దారు ణంగా తయారైంది. సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆ వీధిలో ఉన్న దుకాణదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు నిలువకుండ తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గిరిజన బిడ్డకు గౌరవ డాక్టరేట్

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్న గిరిజన విద్యార్థిని అరుణ
- గిరిజన నాయకులు హర్షం






**హుస్నాబాద్, జులై 07 (తెలంగాణ పత్రిక)** :హుస్నాబాద్ మండలంలోని బల్లు నాయక్ తండ గ్రామ పంచాయతీకి చెందిన భూక్య అరుణకు కాకతీయ యూనివర్సిటీ వరంగల్ అగ్రికల్చర్ బొటని విభాగంలో గౌరవ డాక్టరేట్ లభించింది ఈ డాక్టరేట్ పట్టాను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా కాకతీయ యూనివర్సిటీలో డాక్టర్ పట్టాల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఈ గౌరవ డాక్టర్ ను ఆమె అందుకున్నారు. మారుమూల గిరిజన తండాకు చెందిన భూక్య అరుణ భర్త రమేష్ ప్రభుత్వ ఉద్యోగి. ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆమె అన్నారు. ఈ గౌరవ డాక్టరేట్ రావడం పట్ల గిరిజన సంఘ నాయకులు అక్కన్నపేట మాజీ జెడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్ మరియు వంగరామయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగ విజయలక్ష్మి వెంకటరామిరెడ్డి,బల్లు నాయక్ తండా మాజీ సర్పంచ్ రజిత రాజేందర్, ఉప సర్పంచ్ బోడ శ్రీనివాస్ తదితరులు ఆమెను సన్మానించి అభినందనలు తెలిపారు.

# పేదల వైద్య సేవలకు కొరకు సహకారం ఎమ్మెల్యేపద్మారావు గౌడ్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 07తెలంగాణ పత్రిక** : సికింద్రాబాద్ ఎమ్మెల్యే,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ సోమవారం 31 మంది లబ్దిదారులకు సుమారు.రూ.10 లక్షల విలువ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను,ఇద్దరు రోగుల వైద్య ఖర్చులకై రూ.3.5 లక్షల విలువజేసే లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) పత్రాలను సీతాఫలమండీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యం నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని,తమ కార్యాలయాన్ని ప్రజలకు కొరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ,లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్,కంది శైలజ,రాసురి సునీత, సమన్వయకర్త రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**నంగునూరు, జులై 07 (తెలంగాణ పత్రిక)**:మాదిగల హక్కుల సాధనకోసం ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లు పూర్తి చేసుకుందని ఎమ్మార్పీఎస్ మగ్దుంపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్యాల సురేష్ అన్నారు. మాదిగలను ఏకతాటిపై నడిపిన ఎమ్మార్పీఎస్ వ్యస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాకాల మల్లయ్య, పాకాల శ్రీనివాస్, పాకాల బాబు, పాకాల మహేశ్, పాకాల రాజు, పాకాల రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**తెలంగాణ పత్రిక జూలై 07 పుల్కల్ మండలం** :లోని ఓ ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో ఏర్పాటుచేసిన సభలో శివనోల్ల గణపతి మాట్లాడుతూ ఉద్యమ చరిత్రను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను, భవిష్యత్ కార్యాచరణను వివరిస్తూ ప్రసంగించారు. ఈ 30 ఏళ్ల కాలంగా సహకరించిన గ్రామ పుర ప్రముఖులు, వివిధ కులాల పెద్దలు, రాజకీయ ప్రముఖులు, తదితర పెద్దల్ని వారు చేసిన సహకారాన్ని గుర్తుచేస్తూ కృతజ్ఞతలు తెలిపి భవిష్యత్ పోరాటానికి కూడా అండదండలు అందించాలని అణగారిన వర్గాల ఐక్యతకు బాటలు వేయాలని కోరడం జరిగింది. అనంతరం సహకరించిన శ్రేయోభిలాషులందరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈకార్యక్రమంలో .డప్పు మాణిక్యం. లక్ష్మణ్. శివనొల లక్ష్మయ్య. చంద్రయ్య .నారాయణ .కొనింటి మల్లేశం .తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ షీ టీమ్ అవగాహన కార్యక్రమంలి





**తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆసిఫాబాద్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు ఆసిఫాబాద్ షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థినులకు ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు , గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల వంటి వాటిపై షీ టీం సభ్యులు స్వప్న,రజని, దినేష్ లు వివరించారు. మహిళలు,విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సప్,ఇంస్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు విద్యార్థులు పిల్లలు వేధింపులకు గురి అయినట్లయితే, లేదా ఇతర ఎవరైనా వేధింపులకు గురి అయినట్లు తెలిస్తే, గమనిస్తే పోలీసులకు నేరుగా సంప్రదించాలని, ఆసిఫాబాద్ షీ టీమ్ నెంబర్ 8712670564, లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామదాస్,సిబ్బంది పాల్గొన్నారు.

# యువత, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలి

- క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిధులు

హుస్నాబాద్ లో పర్యటించిన మంత్రులు వాకటి

- శ్రీహరి పొన్నం ప్రభాకర్






**హుస్నాబాద్, జూలై 7 (తెలంగాణ పత్రిక)** :యువత విద్యార్థులు అన్ని క్రీడలలో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మరియు క్రీడా శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆయన స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పర్యటించారు అనంతరం పట్టణంలో ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించారు క్రీడా స్ఫూర్తి నింపేందుకు క్రీడాకారులతో కలిసి మంత్రులు కబడ్డీ ఆట ఆడి ఉత్సాహాన్ని నింపారు అనంతరం మంత్రి వాకటి శ్రీహరి మాట్లాడుతూ హుస్నాబాద్ విద్యార్థులకు ఎప్పటి నుండో ఉన్న కల వారి ఆకాంక్ష స్విమ్మింగ్ పూల్ మంజూరు చేస్తున్నామనిదానికి సంబంధించిన టెక్నికల్ సమస్య పూర్తి చేస్తామని తెలిపారు క్రీడల పట్ల మీ లోపల ఆతృత కనిపించింది మీ ఆతృత మీరే మీ అందరూ ప్రేమా అభిమానాలతో వాన దేవుడు కూడా వచ్చాడనిఒలంపిక్స్ లో ఈ దేశానికి ఒక్క మెడల్ రాలేదు 2036 లో ఒలంపిక్స్ లో మన సత్తా చాటాలని ముఖ్యమంత్రి ఆలోచన విధానం పట్ల ఆకర్షితులై క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు

అన్ని గ్రామాలు మండలాల్లో క్రీడల పట్ల మంచి అవకాశాలు కల్పిస్తున్నామని మీ స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గానికి, మంచిపేరు తేవాలని చూస్తున్నారని అన్నారు.ఎవరైతే ఆటలను ప్రేమిస్తారో మీకు ఇష్టమైన ఆటలను టార్గెట్ పెట్టుకొని క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తే రేపు ప్రపంచం మీకు జై కొడుతుందని, మిమ్మల్ని పొగుడుతుందని,హుస్నాబాద్ ను ఆట ల్లో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు

ముఖ్యమంత్రి ఆలోచన విధంగా స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చామని ఇప్పటికే క్రీడలకు దాదాపు 800 కోట్లు కేటాయించుకున్నామని క్రీడాకారుల్లో నైపుణ్యం మెరుగుపర్చుకోవాలని క్రీడాకారులను ప్రోత్సహించారుతెలంగాణ స్పోర్ట్స్ విశ్వవ్యాప్తం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి మరియు వివిధ శాఖల అధికారులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటాం

- రాష్ట్ర రోడ్లు భవనాలు ,సినిమాటోగ్రఫీశాఖ

మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**కామారెడ్డి, జూలై 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** : కామారెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీశాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంత్రివర్యులు కోమ టిరెడ్డి వెంకటరెడ్డి కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజ కవర్గంలో పర్యటించి స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ళ సంజీవ్ రెడ్డి లతో కలిసి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా పూల మొక్క అందజేసి జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ ఘన స్వాగతం పలికారు. జుక్కల్ నియోజకవర్గం మద్దెలచెరువు - పిట్లం రోడ్,తిమ్మ నగర్ వద్ద 4 కోట్ల 86 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను మంత్రి ప్రారంభించారు. బిచ్కుంద నుంచి డోంగ్లీ వరకు 13 కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టిన రొడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల పై కలెక్టర్, పలు ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. విద్యుత్ లైన్ సమస్యలు, సాగు నీటి ప్రాజెక్టులు, వైద్య ఆరోగ్య సేవలు, వ్యవసాయం, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా, అటవీ భూముల ఆక్రమణల, మహిళా సంఘాలకు రుణాలు వంటి పలు అంశాలను మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అనుగుణంగా అదనపు సబ్ స్టేషన్ లు నిర్మించాలని, వీటి నిర్మాణానికి అనువైన భూములను ఎంపిక చేసి ప్రతిపాదనలు సమర్పించాలని, డిప్యూటీ ముఖ్యమంత్రితో చర్చించి వెంటనే సబ్ స్టేషన్ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. నీటి పారుదల ప్రాజెక్టు సంబంధించి పెండింగ్ కాల్వ నిర్మాణ పనులు, అవసరమైన భూ సేకరణ పనుల పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల పై నివేదిక అందించాలని అన్నారు. పెండింగ్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అవసరమైన ప్రతిపాదనలు జూలై 9 నాటికి అందిస్తే తదుపరి క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందుతుందని ఆయన తెలిపారు.కామారెడ్డి జిల్లా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్ర ల బోర్డర్ రిమోట్ ఏరియా ఉందని, కావున ఇక్కడ 100 బెడ్ ల ఆసుపత్రికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జాతీయ రహదారి దగ్గర డ్రామా సెంటర్ అవసరం ఉందని , హైవే సమీపంలోని ఆసుపత్రిలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సన్న రకం ధాన్యం,కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. సేంద్రియ వ్యవసాయం పెరిగే విధంగా చూడాలని ఎరువుల వాడకం తగ్గించాలని అప్పుడే భూసారం కాపాడుకోగలుగుతామని అన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ పకడ్బందీగా చేయాలని, వాస్తవ పరిస్థితులకు రికార్డులకు చాలా తేడా ఉంటుందని, భవిష్యత్తులో ఇలా జరగడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ యూనిట్ల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి పేర్కొన్నారు. డి.ఎం.ఎఫ్.టీ నిధులను ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలకు కొనుగోలు, పాఠశాలలో మౌలిక వస్తువులు కల్పనకు వినియోగించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.త్రాగునీటి సమస్య లేకుండా అవసరమైన అదనపు పైప్ లైన్, బోర్ వెల్స్ పనులకు సర్వే నిర్వహించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు దశల వారిగా అర్హులందరికీ అందుతాయని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ చేసి నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు. 5 లక్షల రూపాయల 4 దశలలో లబ్ధిదారుల ఖాతాలలో గ్రీన్ ఛానల్ ద్వారా జమ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు లక్షల మేరకు అందించాలని మంత్రి తెలిపారు. జిల్లాలో తదుపరి అటవీ భూముల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఇబ్బందులు కలిగించ వద్దని అన్నారు. అటవీ ప్రాంతంలో పాత రోడ్డు మరమ్మత్తు, పునః నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదన సమర్పిస్తామని అన్నారు. ప్రభుత్వ ఆలోచన ప్రకారం మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ పెట్రోల్ బంక్ రైస్ మిల్ వంటి ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్, జిల్లా అధికారులు , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 126 ఫిర్యాదులు ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ
# త్వరితగతిన పరిష్కరించాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 7**:నిజామాబాద్, జూలై 07 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 126 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం



**తెలంగాణ పత్రిక వలిగొండ జూలై7** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని, పలు గ్రామాలు టేకుల సోమవారం , పహిల్వాన్ పురం రెడ్లరేపాక, సుంకిశాల,పులిగిల్ల, కంచనపల్లి, కేర్చుపల్లి వెల్వర్తి మొగిలి పాక తుర్కపల్లి గ్రామాలలో పర్యటిస్తూ పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన నిర్వహిస్తూ కొన్ని పనులు పూర్తయినవి దాదాపు తొమ్మిది కోట్ల యాభై లక్షలు రూపాయలు నిధులు కేటాయించి, ప్రారంభించినారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు చేగురు మల్లేశం రేకల ప్రభాకర్ ఎక్స్ ఎంపీటీసీ రమేష్ జాంగిర్ పల్లపు శ్రీకాంత్ గుర్రం లక్ష్మారెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ మల్లేశం,చెరుకు శివయ్య గౌడు ఈతప రాములు పాశం స్వామి బుగ్గ వెంకటేశం కంచి రాములు దయ్యాల శ్రీశైలం రేసు బుచ్చిరెడ్డి జక్కజంగారెడ్డి ఎమ్మె వెంకటేశం ఉక్కుర్తి స్వామి రమణారెడ్డి మల్లం శ్రీను మామిడి సత్తిరెడ్డి పబ్బు ఎల్లయ్య యుగేందర్ రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ సతీష్ గౌడ్ ఎలిమినేట్ సత్యనారాయణ మరియు మండల నాయకులు పాల్గొన్నారు

# ఏఐవైఎఫ్ గ్రామశాఖ నూతన కమిటీ

- నిరుద్యోగలను విస్మరిస్తున్న పాలకులు,రాజీవ్
- యువ వికాసం పథకం జాప్యానికి కారణాలేంటి..
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్..




**చిగురుమామిడి,జూలై 7 (తెలంగాణ పత్రిక)**:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను విస్మరిస్తూ వారికి ఉద్యగ అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు అందించడానికి జాప్యం ఎందుకు చేస్తున్నారో కారణం చెప్పాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం చిగురుమామిడి మండలంలోని ఓగులాపూర్ గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ గ్రామ శాఖ సమావేశం ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు బూడిద కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఏఐవైఎఫ్ గ్రామ శాఖ నూతన కమిటీ వేయడం జరిగిందని యుగేందర్ తెలిపారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా కవ్వంపల్లి నవీన్,ఉపాధ్యక్షులుగా ఎంద్ర అనిల్,కవ్వంపల్లి హరీష్,ప్రధాన కార్యదర్శిగా గట్టు మనోజ్ కుమార్,సహాయ కార్యదర్శిగా నాయిని సురేష్ లను ఎన్నుకున్నట్లు కమిటీని యుగేందర్ ప్రకటించారు.ఈ సందర్భంగా యుగేందర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని,అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతం అంటూ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నది ఏఐవైఎఫ్ అని,దశాబ్దాలుగా దేశంలో పాలకులు మారుతున్నారు కానీ నిరుద్యోగాన్ని రూపుమాపలేకపోయారని,దేశానికి వెన్నెముక లాంటి యువతను నిర్లక్ష్యం చేస్తే పాలకుల పతనం తప్పదన్నారు.రాష్ట్రంలో గత

ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం మూలంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఈ ప్రభుత్వం కూడా కొన్ని ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ ఇంకా రాష్ట్రంలో అనేక శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు రావాలని, రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టినప్పటికీ రెండు నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు ఇవ్వకపోవడానికి గల కారణాలు అంటూ ప్రభుత్వం బహిర్గతం చేయాలని యుగేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి జెల్ల హరీష్,ఏఐవైఎఫ్ నాయకులు బూడిద కుమార్,నాయిని సురేష్,గట్టు మనోజ్ కుమార్,కవ్వంపల్లి నవీన్,రాము, హరీష్,ఎంద్ర అనిల్,రాజ్ కుమార్, రంజిత్,కార్తీక్,లక్ష్మణ్ ప్రకాష్,శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు కెటిఆర్...ముఖ్యమంత్రి పై అవక్కులు చెవక్కులు చేస్తే ఊరుకునేది లేదు

- రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 7:** ఈ రోజు వేల్పూర్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న గోదావరి ఇల్లు పనులను రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, ఎన్నికల కంటే ముందు రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు ఇల్లు లేని పేదల బాధలు విన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగానే వేల్పూర్ మండలంలో గోదావరి గారు తమకు సొంత ఇల్లు ఉండాలని కలను నెరవేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. పేదలకు సొంత ఇల్లు



ఉండాలనే కల నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందించడమే కాకుండా ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతమయ్యే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తమ తమ ప్రాంతాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం అయ్యేవిధంగా వారికి సహాయం అందించాలని ఆయన తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించే ప్రక్రియలో ఎక్కడ కూడా పార్టీ బేధాలు,తమ మన బేధాలు చూడటం లేదు అని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇస్తామని వారిని మోసం చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుంది అని ,10 సంవత్సరాల కంటే ముందు ఇందిరమ్మ ఇండ్లు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఇప్పుడు కూడా మల్లి కాంగ్రెస్ పార్టీనే ప్రతి గ్రామంలో పేద వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తుంది అని ఆయన అన్నారు కేటీఆర్ మాట్లాడుతూ 18 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని మాట్లాడుతున్నాడని, హైదరాబాద్లో ఉంటూ డ్రగ్స్ వ్యవహారంలో ఉంటే గ్రామాలలో జరిగే అభివృద్ధి ఏమి తెలియదని కావున కేటీఆర్ గ్రామాలలో తిరగాలని అంతేకానీ ముఖ్యమంత్రి పై అవక్కులు చెవక్కులు చేస్తే ఊరుకునేది లేదు అని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి
మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్ ఇంద్రమ్మ కమిటీ సభ్యులు రమణ రాజేందర్ రాజేశ్వర్ లావణ్య లహరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రైతాజిల్లా కోసం పోలీస్ శాఖకు సహకరించాలి

- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**నిర్మూల :** మాదకద్రవ్య రహిత జిల్లా కోసం యువత, ప్రజలు జిల్లా పోలీస్ శాఖ కి సహకరించాలనీ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటి అన్నారుమాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ నిర్మూలనకై కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బురద గూడా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకై ప్రజలు, యువత, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఎస్పీ గారు అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని, గంజాయి, డ్రగ్స్ బారినపడి యువత జీవితాలు కోల్పోతున్నారని అన్నారు. యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేయలే కానీ డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదన్నారు. యువత అభ్యున్నతికి అవరోధంగా నిలుస్తున్నా గంజాయి, డ్రగ్ వంటి మాదకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా




నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. తల్లిదండ్రులు వారి వారి పిల్లల్ని తగిన పరిస్థితుల్లో పరిశీలిస్తూ ఉండాలని, చిన్నప్పటి నుంచి వారికి మంచి చెడుల గురించి అవగాహన కలిగేలా, క్రమశిక్షణ నేర్పించాలని అన్నారు. పిల్లల్ని సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దగలిగేది తల్లిదండ్రులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం,కాగజ్ నగర్ రూరల్ సీఐ శ్రీనివాస రావు , ఎస్.ఐ సందీప్ , గ్రామ ప్రజలు, యువత, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఆసిఫాబాద్ డివిజన్ లో ఈ రోజు నిర్వహించిన కార్యక్రమాలు.. 1.ఆసిఫాబాద్ – ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ స్కూల్ 2. వాంకిడి – కేజీబీవీ పాఠశాల 3. కేరామెరి – జెడ్ పి హెచ్ ఎస్ గోయగం 4. జైనూర్ – ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, ధబోలి5. సిర్పూర్ యు– ఎంపీపీఎస్ పుల్లారా
6. లింగాపూర్– ఎంపీపీఎస్ జముల్దాడ 7. రెబ్బెన – జెడ్ పి హెచ్ ఎస్ నంబాల 8. తిర్యాని – గురుకుల గర్ల్స్ హై స్కూల్ / కళాశాల కాగజ్నగర్ డివిజన్లో ఈరోజు అవగాహన కార్యక్రమాలు 1. కాగజ్ నగర్ టౌన్ – సాయి తేజ డిగ్రీ కాలేజ్2. కాగజ్నగర్ రూరల్ – విశ్వశాంతి హై స్కూల్3. ఇస్ గాం – ప్రభుత్వ పాఠశాల రాస్పల్లి 4. దహేగాం – కేజీబీవీ పాఠశాల / కళాశాల 5. పెంచికల్పేట్ – జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల6. కౌటాల – ఎంపీపీఎస్, జడ్పీపిఎస్ స్కూల్ కౌటాల 7. సిర్పూర్ టి– ఎస్టి బాయ్స్ హై స్కూల్ 8. చింతల మానేపల్లి– ప్రభుత్వ పాఠశాల బాలాజీ అనకొడ 9. బెజ్జూర్ – ఎస్టి గర్ల్స్ ఆశ్రమ హై స్కూల్, కుంతల మానేపల్లి . ఎవరైనా చెడు వ్యసనాలకు లేదా డ్రగ్స్ కి అలవాటు పడితే వెంటనే 1908 లేదా 8712670551 నెంబర్ కి సంప్రదించాలని ఎస్పీ తెలిపారు.

## సాగు చేసుకుంటున్న భూములకు పోడు పట్టాలు పెంచాలని దళితుల వినతి

**కామారెడ్డి, జూలై 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన దళిత రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని ప్రజావాణిలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన దళిత రైతులు సాగు చేసుకుంటూ బతుకుతున్న భూములకు పోడు పట్టాలు ఇప్పించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు జరిగింది. ఈ సందర్భంగా దళిత రైతులు నాగరపు కిష్టవ్వ, గడ్డం మధు, సంగు బాలయ్య మాట్లాడారు గత 60 ,70 సంవత్సరాల క్రితం నుండి భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, గత కొన్ని రోజులుగా ఫారెస్ట్



అధికారులు పోలీసు బలగాలతో అక్కాపూర్ గ్రామంలో మేము సాగు చేసుకుంటూ బతుకుతున్న భూములను ఫారెస్ట్ అధికారులు మాపై కేసులు పెట్టి మమ్మలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా బోరు, మోటర్, వేసుకొని పంటలు పండించుకోని జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. అట్టి 50 ఎకరాల భూములకు పోడు పట్టాలు ఇవ్వాలని పంట పండించుకోని బ్రతకడానికి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోని మాకు న్యాయం చేయాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి తెలియజేయడం జరిగిందని తెలిపారు. దయచేసి జిల్లా కలెక్టర్ 100 కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ గారిని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, రాజేందర్ శ్రీనివాస్, రాజవ్వ, సంతోష్, లక్ష్మి, ఎల్లయ్య, దేవయ్య, రేణుక, రాజబాబు, సంతోష్, నితిన్, సంతోష్, రాజయ్య, పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**సిరిసిల్ల టౌన్ జూలై 7 (తెలంగాణ పత్రిక) :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన, ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం సిరిసిల్ల టౌన్ ప్రెసిడెంట్ బడుగు లింగం మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడానికి సమాజాన్ని ఒప్పించి మెప్పించి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న ఘనత మాదిగ జాతి యావత్తుది అని పేర్కొన్నారు. సమాజాన్ని ఒప్పించడం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్ని రాజకీయ పార్టీలను, కుల సంఘాలను, ప్రజా సంఘాలను, కవులు, కళాకారులు,
రచయితలు సభ్య సమాజాన్ని ఒప్పించి తొమ్మిది శాతం వాటా దక్కేలా కృషి చేశారన్నారు. ఎస్సీలలో ఉన్న మిగతా 508 కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించిపెట్టిన ఘనత కూడా మందకృష్ణ ది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కత్తెర దేవదాస్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బిజెపి



పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,
జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, మంగళ్ చంద్రమౌళి, శోభారాణి, ఆకునూరి దేవయ్య, వంతడుపుల గణేష్, శ్రీరాముల రామచంద్రం పొత్తూరి రాజు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న పోలీసులు

- ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన ఎస్ఐ సాయి కృష్ణ




**చిగురుమామిడి,జూలై 7 (తెలంగాణ పత్రిక):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి




మండలం ఇందుర్తి గ్రామా సమీపంలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ను చిగురుమామిడి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రేణికుంట సాయికృష్ణ జరిపిన తనిఖీల్లో ట్రాక్టర్ను నిలిపివేసి, అవసరమైన పత్రాలు లేనందున ఘటనపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అనంతరం ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## తూప్రాన్ లో గంజాయి అమ్ముతున్న 8మంది అరెస్ట్
## 3వేల నగదు 5సెల్ ఫోన్ లు,260 గ్రాముల గంజాయి పట్టివేత





**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,07 (తెలంగాణ పత్రిక):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం పోతరాజపల్లి గ్రామ శివారులోని హనుమాన్ వెంచర్ లో ఎనిమిది మంది వ్యక్తులు గంజాయి తాగుతూ అమ్ముతున్నారని సమాచారం మేరకు తూప్రాన్ పోలీస్ ఎస్ ఐ శివానందం తన సిబ్బంది తోపాటు క్లూస్ టీం తో నమ్మదగిన సమాచారం మేరకు నిందితులను పట్టుకొనే ప్రయత్నంలో ఇద్దరు వ్యక్తులు అక్కడినుండి తప్పించుకొని పారిపోగా మిగిలిన ఆరుగురు వ్యక్తులని పట్టుకొని పంచుల సమక్షంలో విచారణ చేయగా తుమ్మల ప్రశాంత్, బోసు కనకరాజు, బీహార్ రాష్ట్రానికి చెందినా సంతోష్ పాశ్వాన్, సంతు కుమార్, హరి రామ్ హీరా, హిరకుమార్, ఇద్దరు బాలురు తప్పించుకొని పారిపోయిన వ్యక్తుల పేర్లు పిట్ల నవీన్ మరియు మోర లక్ష్మణ్ గ్రామం కిస్టాపూర్ గా తెలిసిందనీ తెలిపారు. నిందితుల నుంచి వారి నుండి 260 గ్రాముల గంజాయి, 5 సెల్ ఫోన్ లు, రెండు టూ వీలర్ వాహనాలని మరియు 3,000 రూపాయల నగదు స్వాదినపర్చుకొని నిందితులని రిమాండ్ కి తరలించినట్లు డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. ఇట్టి కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్.ఐ జి. శివానందం, తూప్రాన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ, తూప్రాన్ పోలీస్ సిబ్బందిని డీఎస్పీ నరేందర్ గౌడ్ అభినందించారు.

## మహాసభ తీర్మానాల అమలు కై ఉద్యామాలు చేపడతాం

- రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి. నిరుద్యోగ
- యువతకు నిరుద్యోగ భృతి నెలకు 5000/- అమలు చేయాలి
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె ఫయూమ్ దాదా




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 7 (తెలంగాణ పత్రిక) :** కొత్తగూడెం : జూలూరుపాడు లో ఇటీవల జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్)2 వ మహాసభలో ఎన్నికైన నూతన ఆఫీస్ బేరర్స్, కౌన్సిల్ సభ్యులతో సంఘం అధ్యక్షులు యు.హరీష్ అధ్యక్షతన సోమవారం శేషగిరిభవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె ఫహీమ్ దాదా,మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా యు.హరీష్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్,సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జె. ఉపేందర్,జిల్లా సహాయ కార్యదర్శులుగా, ఎస్ కే, ఖయ్యూం, అనుముల సాయి, చాంద్ పాషా, కర్లపూడి సుందర్ పాల్, ఎస్ డి జాకీర్, అశోక్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులుగా మోతే కృష్ణ, చంద్రగిరి ప్రసాద్, జహూర్, బరిగెల భూపేష్, ఉప్పులూరి నాగరాజు, అనిల్ యాదవ్, మరో 12 మంది జిల్లా కార్యవర్గం
తో పాటు 42 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారని ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యచరణ మహాసభలో తీర్మానం చేసుకు న్నామని రాబోయే రోజుల్లో విద్య,వైద్యం, ఉపాధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై యువతను విస్మరిస్తున్న తీరుపై పోరాటాలు నిర్వహిస్తామని,ఫహీమ్ దాదా తెలిపారు.

## మట్టా దయానంద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కల్లూరు, జులై 07 (తెలంగాణ పత్రిక) :** సత్తుపల్లి పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 03 వార్డులోని అంబేద్కర్ నగర్ కు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చాల్లగుళ్ళ నరసింహారావు, సొసైటీ అధ్యక్షులు చాల్లగుళ్ల కృష్ణయ్య, మూడో వార్డు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి లబ్ధిదారునికి ఇల్లు అందిస్తాం



**ఎలిగేడు, జూలై07, (తెలంగాణ పత్రిక) :-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు పెద్దపెల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పక్షపాతి అని తెలియజేశారు. గత ప్రభుత్వ పాలనల కాకుండా మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లును ఇస్తుందని తెలియజేశారు. సకాలంలో ఇల్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం పొందాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యూత్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, ఎంపీడీవో, పరుశు రాములగౌడ్, దేవరాజ్, కోటలాలయ్య, ముత్యం శంకరయ్య, స్పందన వేణి తిరుపతి, గంప మల్లేశం, తదితల నాయకులు పాల్గొన్నారు.

## స్కూల్ విద్యార్థులకు మోటివేషన్





**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూలై 7 :** శేర్లింగంపల్లి బీహెచ్ఈఎల్ లోని విద్యా భారతి హై స్కూల్ లో ఈరోజు విద్యార్థులకు మోటివేషన్ ఇవ్వడానికి అజర్ అహ్మద్ వచ్చారు, అజర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా వ్రాయడం, కష్టపడి చదవాలి, ధైర్యముగా ఉండాలి, పెద్దలను టీచర్లను గౌరవించాలి, దేవుడిని శ్రద్ధతో కొలవాలి అని విద్యార్థులకు మోటివేషన్ చేస్తూనే, టీచర్లకి విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని వారిని తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది కావున టీచర్లు సిరి విద్యార్థులను అన్ని విధాల వారికి సూచనలు సలహాలు ఇవ్వాలని మోటివేషన్ ఇచ్చారు, అజర్ ఇచ్చిన మోటివేషన్ కి విద్యార్థులు టీచర్లు ఎంతో సంతోషించారు, అజర్ అహ్మద్ కి దామోదర్ రెడ్డి శాలువాయితీ సత్కరించారు, స్కూల్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి సీనియర్ సెక్రటరీ గాల్ రెడ్డి ట్రెజరర్ శ్రీనివాసులు ప్రిన్సిపల్ అనిత స్కూల్ టీచర్లు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు,

## 9వ వార్డు ప్రజల దాహం తీర్చేందుకే బోర్ డ్రిల్లింగ్ పనులు

- తాజా మాజీ కౌన్సిలర్ నల్ల శివ లక్ష్మీ సత్యనారాయణ గౌడ్

**సదాశివపేట,జూలై 7, ( తెలంగాణ పత్రిక ) :** సదాశివపేట పట్టణంలోని తొమ్మిదో వార్డు ప్రజల దాహం తీర్చేందుకే బోర్ డ్రిల్లింగ్ వేయడం జరుగుతుందని తాజా మాజీ కౌన్సిలర్ నల్ల శివ లక్ష్మీ సత్యనారాయణ గౌడ్ అన్నారు సోమవారం నాడు పి ఎస్ ఎం ఎల్ కాలనీలో ఒక లక్ష 60 వేల జనరల్ ఫండ్ నిధులతో బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతానని ఎల్లవేళలా వార్డు ప్రజలకు అండగా ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహాయ సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. వాడు అభివృద్ధికి తోడ్పడుతున్న ఎమ్మెల్యే. మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ కు వార్డ్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మొగులయ్య, శేఖర్, విజయ్ కుమార్, గౌరీ శంకర్, కృష్ణ, బక్కప్ప, కుమార్ ,జగన్, రమేష్ గౌడ్, మహేష్ తదితర కాలనీవాసులు.

